
www.jagritiweekly.com
సంపుటి : 76 సంచిక : 46 పుటలు : 52

# జాగృతి

కలి 5126-శ్రీ క్రోధి భాద్రపద బహుళ షష్ఠి
23-29 సెప్టెంబర్ 2024
వెల : ₹20/-



## ‘పప్పు’ కాదు దేశానికి ‘ముప్పు’



## సేవా దృక్పథంతోనే ఇదంతా సాధ్యం!

సీవీ సుబ్రహ్మణ్యంతో ముఖాముఖి

## ‘బెంగాల్‌కు స్వాతంత్ర్యం ప్రకటించండి!’



జాగృతి చందాను చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి. లేదా http://payit.cc/S18970 అని బ్రౌజర్‌లో టైప్ చేయండి.

76 ఏళ్లుగా వెలువడుతున్న జాతీయ తెలుగు వారపత్రిక



అయోధ్య

# ప్రపంచ పర్యాటక పటంలో..



వారణాసి



ప్రయాగరాజ్



మధుర



ఆగ్రా

రామ జన్మభూమికీ, యావత్ భారతదేశానికీ ఉన్న అనుబంధం ఏమిటో మరొకసారి రుజువైంది. ఉత్తరప్రదేశ్ పర్యాటక విభాగం మరొకసారి సాధించిన ఘనతతో ఇది వెల్లడయింది. ఆ రాష్ట్రానికి ఈ సంవత్సరం 33 కోట్ల మంది పర్యాటకులు వస్తే, అందులో అత్యధికంగా అయోధ్యను సందర్శించినవారే ఉన్నారు. ఈ సంవత్సరం జనవరి 22న అయోధ్యలో జరిగిన ప్రాణప్రతిష్ట కార్యక్రమం తరువాత నుంచి ఈ ఆరు మాసాలలో రామ జన్మభూమిని దర్శించుకున్నవారి సంఖ్య పదకొండు కోట్లు. ఇది వారణాసికి వచ్చే పర్యాటకుల సంఖ్యను మించింది.

ఉత్తరప్రదేశ్ పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి వెల్లడించిన వివరాలే ఇవన్నీ. ఇప్పుడు ఉత్తరప్రదేశ్ ప్రపంచ పర్యాటక స్థలాలలో ఒకటిగా నిలిచింది. అయోధ్యలో రాములవారి విగ్రహ ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం తరువాత ఈ నగరానికి పర్యాటకుల, భక్తుల తాకిడి విశేషంగా పెరిగింది. ఈ ఆరుమాసాలలో భారతీయులు, విదేశీయులు మొత్తం 11 కోట్ల మంది ఇక్కడకు వచ్చారు. ఆధ్యాత్మిక, సాంస్కృతిక విలాసంగా సాకేత నగరానికి ఉన్న ఖ్యాతి ఏమిటో మరొకసారి రుజువైంది. నిజానికి రాష్ట్రానికి వచ్చే పర్యాటకుల సంఖ్య కూడా అపారంగా పెరిగింది. 2024 సంవత్సరం మొదటి ఆరు మాసాలలో 32 కోట్ల, 98 లక్షల 18 వేల, 122 మంది పర్యాటకులు వచ్చారు. 2022 సంవత్సరంతో పోలిస్తే ఒక మంది పర్యాటకులు పెరిగారు. 2024 సంవత్సరం మొదటి ఆరు మాసాలలో రాష్ట్రానికి వచ్చిన పర్యాటకులలో ఎక్కువ మంది అంటే 10.99 కోట్లు అయోధ్య కోసం వచ్చారు. వీరిలో 2,851 మంది విదేశీయులు. వారణాసికి 4.61 కోట్ల మంది వెళ్లారు. అయితే వీరిలో 1,33,999 మంది విదేశీయులు కావడం విశేషం. ప్రయాగరాజ్, మధుర, ఆగ్రా కూడా పర్యాటకులను విశేషంగా ఆకర్షించే స్థలాలుగా కొనసాగుతున్నాయి. ఈ ప్రదేశాలకు వెళ్లే పర్యాటకులు కూడా కొన్ని లక్షలలో ఉంటున్నారు. ప్రయాగరాజ్‌కు 4.6 కోట్లకు (విదేశీయులు 3,668), మధురకు మూడు కోట్లకు పైగా (విదేశీయులు 49,619), లక్నోకు 35 లక్షలు, ఆగ్రాకు దాదాపు 70 లక్షలు పర్యాటకులు వచ్చారు. ఆగ్రాకు ఏడు లక్షలకు పైగా విదేశీ పర్యాటకులు వచ్చారు.

ఆధ్యాత్మిక, సాంస్కృతిక, చారిత్రక స్థలాల అభివృద్ధి, పెట్టుబడుల సమీకరణ ద్వారా ఉత్తర ప్రదేశ్ లక్ష్యాన్ని సాధించే దిశగా నడుస్తున్నదని పర్యాటక శాఖ మంత్రి జైవీర్ సింగ్ అన్నారు. పర్యాటక రంగ అభివృద్ధి మీద నిరంతర దృష్టి ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఈ దశకు చేరుకుందని ఆయన తెలియచేశారు. ఇప్పుడు ఉత్తరప్రదేశ్ ప్రపంచ పర్యాటక చిత్రపటం మీద జాజ్జ్వల్యమానంగా వెలుగొందుతున్నది. అది రాముని రాకతో సాధ్యమైందని ఆ రాష్ట్ర ప్రభుత్వం భావిస్తే తప్పులేదు.

**సెప్టెంబర్ 28 ప్రపంచ పర్యాటక దినోత్సవం**

శ్రీ సత్యమేవ జయతే ఫౌండేషన్

# ధర్మ రక్షణకు పూనుకున్న యువతీ యువకులకు పిలుపు



## నేడు దేశంలో జరుగుతున్న
## విపత్కర పరిస్థితులకు చింతించడం కాదు...
## పరిస్థితుల్లో మార్పు తీసుకురావడానికి
## ఉత్సాహం ఉన్న యువతీ యువకులందరికీ స్వాగతం.

మీరేం చేయాలి! దేవాలయం కేంద్రంగా వారంలో ఒక్క గంట చుట్టూ ఉన్న హిందూ బంధువులను భక్తమండలి పేరుతో పిలిచి సత్సంగం నిర్వహించడం. దేశభక్తి, దైవభక్తిలకు సంబంధించిన మహాపురుషుల జీవిత సంఘటనలను ప్రచారం చేయడం, ఆదర్శ కుటుంబ వ్యవస్థను ప్రోత్సహించడం. సేవాబస్తీలను కేంద్రంగా చేసుకొని వారికి ఉపాధి, ఆరోగ్య వ్యవస్థలకు సహకరిస్తూ సమరస జీవనం నిర్మించడం. ఈ మహత్తర ఉద్యమం కోసం పూర్తి సమయం అందించే సేవావ్రతులకు వారి కుటుంబ అవసరాలకు ఆర్థిక సహకారం నెలవారి అందిస్తాం.అర్హతలు ఏమిటంటే-సమాజానికి అవసరమైన విషయాలు తెలియజేయడానికి వీలుగా కనీసం తెలుగు చదవడం వ్రాయడం రావాలి. దానితో పాటు పాటలు, మాటలు, భజనలు కవితలు చెప్పే సృజన ఉంటే మంచిది. ఏదైనా ఒక వాహనం నడిపే అలవాటు. ఆసక్తి గల యువతీ యువకులు ఈ క్రింది చిరునామాకు వివరాలు తెలియజేయండి. బయోడేటాను 8712606990, 8712606991 ఫోన్ నంబర్లకు వాట్సప్ చేయగలరు. మీ బయోడేటాలో ధార్మిక సామాజిక సంస్థలతో మీకున్న అనుబంధం, అనుభవం కూడా తెలుపగలరు.


| అశ్విని సుబ్బారావు | జి. శ్రీధర్ రావు | నందనం కృపాకర్ |
|---|---|---|
| ఫౌండర్ ప్రెసిడెంట్ | వర్కింగ్ ప్రెసిడెంట్ | ప్రధాన కార్యదర్శి |

శ్రీ సత్యమేవ జయతే ఫౌండేషన్, Regd. No .97 bk lv/ 2022, ప్రధాన కార్యాలయం, విశాల్ వైభవ్ కాంప్లెక్స్, రోడ్డు. నం. 12, శ్రీరామ్‌నగర్ కాలనీ, బంజారాహిల్స్, హైదరాబాద్.. 500034

Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Pvt. Ltd, CFC 1&2, Raviryala, Maheswaram, Rangareddy - 501 359. and published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad - 500 027.

**Editor : Dr. Goparaju Narayana Rao.**

**సర్క్యులేషన్ వివరాలు, ఫిర్యాదులు, వ్యాపార ప్రకటనల వివరాల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య) సంప్రదించండి.**

**జి.తుకారాం : సర్క్యులేషన్ మేనేజర్**

**040-27561453 / 9959997013**

**సంపాదక మండలితో సంప్రదింపుల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య)**

| | | |
|---|---|---|
| **కె. దుర్గారెడ్డి :** | **అసోసియేట్ ఎడిటర్** | **-** |
| **సబ్ ఎడిటర్ :** | **-** | **9959991304** |

**డిజైనర్ : చిగుళ్ల కుమార్, ఎడ్ల కృష్ణ**


## చందాదారులకి గమనిక

చందాలను ఎవ్వరికి వ్యక్తిగతంగా చెల్లించవద్దు. మీ దగ్గరకు వచ్చే బల్క్ మెంబర్లకు (కార్యకర్తలకు) మాత్రమే చెల్లించి రసీదు తీసుకోగలరు. లేదా కింద ఇచ్చిన అంకౌట్ ద్వారా చెల్లించగలరు.

ఫోన్ పే, గూగుల్ పే నుండి చెల్లించడానికి జాగృతి అకౌంట్ **"To Bank / UPID"** ఆప్షన్ వాడండి.

**Link / QR Code** ద్వారా మీ చందా చెల్లించినప్పుడు **Remarks** దగ్గర కట్టించిన కార్యకర్త పేరు ఫోన్ నెం. తప్పకుండా రాయించండి.

**విడి ప్రతి రూ.20**

**5 సం॥ల చందా రూ.4000** **సంవత్సర చందా రూ.850**

**బ్యాంకు ఖాతా వివరాలు**

**A/c Name & No. Jagriti Prakashan Trust, 920010061405325, Axis Bank, Kothapet Branch. IFSC : UTIB0002157, PAN : AAATJ3829L**

**- సర్క్యులేషన్ మేనేజర్, జాగృతి**


**రా**జ్యాంగం చేత్తో పట్టుకుని గంభీరంగా ఉపన్యాసాలు దంచడం రాజ్యాంగ రక్షణ కాలేదు. అదేదో చేతల్లో చూపించాలి, నిరూపించుకోవాలి. కానీ కాంగ్రెస్ పార్టీ ఇంటా బయటా చేస్తున్నది అది కాదు. ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ అధ్యక్షుడు శామ్ పిత్రోడా సమక్షంలో ఇండియా టుడే జర్నలిస్ట్ రోహిత్ శర్మ మీద అమెరికాలో జరిగిన దాడిని ఏమనాలి? సిక్కులకు భారతదేశంలో గురుద్వారాలకు వెళ్లే స్వేచ్ఛ, తలపాగా ధరించి తిరిగే స్వేచ్ఛ, కడ (కడియం) ధరించే హక్కు ఏవీ?అంటూ కాంగ్రెస్ నాయకుడు, లోక్‌సభలో విపక్షనేత రాహుల్ గాంధీ ప్రశ్నించారు. ఆ ప్రశ్నలు ఎంత అసంబద్ధమో మొత్తం ప్రపంచం వెంటనే గుర్తించింది. అది వేరే సంగతి. భారత్‌లో సిక్కుల స్వేచ్ఛ గురించి ప్రస్తావించడానికి రాహుల్‌కు స్వేచ్ఛ ఉంటే, బాంగ్లాదేశ్‌లో హిందువుల దుస్థితి గురించి విపక్షనేత ఏం చెబుతారు అని అడిగే స్వేచ్ఛ ఒక జర్నలిస్టుకు ఎందుకు ఉండదు? సిక్కులు భారతదేశంలో మైనారిటీలు. బాంగ్లాదేశ్‌లో హిందువులు మైనారిటీలు. ద్వితీయ శ్రేణి పౌరులకంటే అధ్వాన జీవితం గడుపుతున్న వారు బాంగ్లాదేశ్ హిందువులే. ఇక్కడ సిక్కులు గౌరవప్రదంగా జీవిస్తున్నారు.

హిందువులంటే కాంగ్రెస్‌కు మొదటి నుంచి ద్వేషమే. చిన్నచూపే. రాహుల్ నాయకత్వంలోని కాంగ్రెస్ ఈ విధానానికి ఇంకాస్త సొబగులు అద్దుకుంది. అయితే, సిక్కుల మీద రాహుల్‌కీ, కాంగ్రెస్‌కీ ఎందుకీ అకాల ప్రేమ? ఇటీవలి పర్యటన వేళ అమెరికాలో తెరిచిన ప్రేమ దుకాణం ద్వారా రాహుల్ గాంధీ ఉచితంగా అందించిన సిక్కు ప్రేమ వెనుక ఉన్నది అధికార లాలస. భారత ప్రధాని పీఠానికి గాంధీ-నెహ్రూ వారసులు తప్ప అన్యులు అనర్హులు అన్న అహంభావం.

రాహుల్ లోక్‌సభలో విపక్షనేత అయిన తరువాత మొదటిసారి జరిపిన తాజా అమెరికా యాత్ర గత యాత్రల కంటే ఎక్కువ వివాదమే రేపింది. విపక్షనేత దేశ వ్యతిరేకి అన్న విమర్శను కట్టబెట్టింది. ఇందుకు కారణం ఇండియా టుడే జర్నలిస్టు మీద జరిగిన దాడి మాత్రమే కాదు. సిక్కులు కూడా మైనారిటీలే అన్న విషయం హఠాత్తుగా ఆయనకు గుర్తుకు రావడం కూడా. భారత్‌లో మైనారిటీలకు హక్కులు ఉండవు అంటూ అమెరికా సహా, ఇతర విదేశీ పర్యటనలలో ఇంతకాలం ప్రచారం

**శాలివాహన 1946 శ్రీ క్రోధి భాద్రపద బహుళ షష్ఠి**


## లోపలి పేజీలలో...




ముఖపత్ర కథనం

**'పప్పు' కాదు దేశానికి 'ముప్పు'**

కథ

**మానవత్వాన్ని బ్రతికించుకుందాం**

- టి. విజయలక్ష్మీదత్




జాతీయం

**పట్టాలెక్కిన జిహాద్**



# జాగృతి

## సంపాదకీయం

చేసిన రాహుల్ ఇప్పుడు తన వాచాలతని సిక్కుల కోసం కేటాయించారు. ఆ మాటలేవీ సాధారణ సిక్కుల జీవితం గురించి చెప్పినవి కావు. వేర్పాటువాదాన్ని అంటకాగుతున్న ఖలిస్తాన్ ప్రేమికులకు అనుకూలించేవి. అందుకే రాహుల్ పర్యటన ఇంత వివాదాస్పదంగా మారింది. ఆయన నిప్పుతో చెలగాటమాడుతున్న సంగతి స్పష్టమైంది. వాషింగ్టన్ డీసీలో రాహుల్ అన్న మాటలు భారతదేశాన్ని దిగ్భ్రాంతికి గురి చేశాయి. ఇప్పుడు పోరాటమంతా సిక్కులకు తలపాగా ధరించే హక్కు గురించి, కడియం ధరించే హక్కు గురించి అంటూ ఆయన వదరడం ముమ్మాటికీ బాధ్యతారాహిత్యం. ఇది తన ఒక్కడి పోరాటం మాత్రమే కాదట, అన్ని మతాలదీనట. రిజర్వేషన్లు ఎత్తివేస్తామని మొదట నోరు జారి, ఆపై అసలు

## నిప్పుతో చెలగాటం

50 శాతం పరిమితి ఎత్తివేయాలన్నదే తన అంతరంగమని నాలుక మడత వేసిన రాహుల్, సిక్కుల స్వేచ్ఛ గురించి అవాకులూ చెవాకులూ పేలి దేశ వ్యతిరేక శక్తులకు బలం చేకూర్చారు. రైతు ఉద్యమాల పేరుతో మళ్లీ దేశంలో చొరబడిన ఖలిస్తానీ శక్తులకు కాంగ్రెస్ ప్రేమ దుకాణంలో ఉచితంగా లభించిన ఊతమే ఈ వాగుడు. భారత్‌లో సిక్కుల ఉనికికే ప్రమాదం ఏర్పడిందన్న రీతిలో రాహుల్ చేసిన వ్యాఖ్యలు అమెరికా–కెనడాలలో ఉండి పన్నాగాల మీద పన్నాగాలు పన్నే గురు పత్వంత్ సింగ్ పన్నున్ వంటి వాళ్లకి కొత్త ఉత్సాహాన్ని ఇచ్చాయి. సిక్కుల రాజ్యంగా పంజాబ్‌కు స్వాతంత్ర్యం కావాలన్న సిక్స్ ఫర్ జస్టిస్ (పన్నున్ నాయకత్వంలోని సంస్థ) డిమాండ్‌కు రాహుల్ మద్దతు ఇచ్చారంటూ పన్నున్ ప్రకటించడం ఇందుకు నిదర్శనం. ఇతడికి నచ్చే వాదనలు, ఈ వేర్పాటువాదికి అనుకూలించే సూత్రీకరణలు విపక్షనేత చేయడం ఎంత దౌర్భాగ్యం!

తన మూర్ఖత్వంతోనే కావచ్చు. లేదా తైనాతీలు కల్పిస్తున్న భ్రమలతో కావచ్చు. లేదా గాంధీ–నెహ్రూ కుటుంబంలోని సహజ పదవీదాహంతో కావచ్చు. రాహుల్, ఆయన తైనాతీలు చరిత్ర పునరావృతం కావడానికి శతథా దోహదపడుతున్నారు. ఏ కోణం నుంచి చూసినా ఖలిస్తానీవాదుల చేతిలో అక్టోబర్ 31, 1984న జరిగిన ఇందిర హత్య నేపథ్యాన్ని పదే పదే గుర్తుకు తెస్తున్నారు. నాటి పర్యవసానాల స్మరణకు అవకాశం కల్పిస్తున్నారు. 1978లో పంజాబ్‌లో ఏర్పడిన అకాలీదళ్–జనతా సంకీర్ణ ప్రభుత్వాన్ని అస్థిరం చేయడానికి అకాలీలను ఇరకాటంలో పెట్టే ఒక ఉన్మత్త మత బోధకుడు అవసరమని కాంగ్రెస్ భావించిన సమయంలోనే భింద్రన్‌వాలే పుట్టుకొచ్చాడు. ఈ పథకం ఎలా పురుడుపోసుకున్నదో ఇప్పటికే పలు గ్రంథాలలో నమోదై ఉంది కూడా. మిగతాదంతా చరిత్ర. కానీ ఇందిరకు అధికారం కట్టబెట్టినది ఈ కుట్ర కానే కాదు. జనతా పార్టీలో లుకలుకలు ఆ పని చేశాయి. కానీ భింద్రన్‌వాలే పావుగా కాంగ్రెస్ పన్నిన పథకం ఆమె ప్రాణంమాత్రం తీసుకుంది.

స్వర్ణ దేవాలయం మీదకు సైన్యాన్ని పంపక తప్పని పరిస్థితిని కల్పించినదీ, పంపినదీ కాంగ్రెస్ పార్టీయే. ఇందిర హత్య తరువాత లక్షల కొద్దీ సిక్కులు పంచ కకారాలను పక్కన పెట్టవలసి వచ్చిందీ అప్పుడే. కాంగ్రెస్ పార్టీ రక్తదాహానికి దాదాపు మూడు వేల మంది సాధారణ సిక్కులు బలైనదీ అప్పుడే. ఇవి దాచేస్తే దాగని సత్యాలు. వీటిని చారిత్రక సత్యాలుగా, గుణపాఠాలుగా మొదట గ్రహించవలసిన వారు ఎవరైనా ఉన్నారు అంటే, వారు రాహుల్, కాంగ్రెస్ పార్టీయే. అయితే వాస్తవాలు గుర్తించాలన్న దృష్టి కాంగ్రెస్‌కు లేదు. దానికి రాదు. ఉంటే... స్వర్ణాలయం మీద దాడికీ, అమాయక సిక్కుల ఊచకోతకీ ఈపాటికే సరైన రీతిలో క్షమాపణ చెప్పి ఉండేదే! ★

23 సెప్టెంబర్ 2024, సోమవారం | అసతో మా సద్గమయ తమసో మా జ్యోతిర్గమయ మృత్యోర్మా అమృతంగమయ – బృహదారణ్యకోపనిషత్




36లో

కథ

**కొత్త రెక్కలు**


– దేశరాజు

వ్యంగ్యం





| | | |
|---|---|---|
| ఆ ఎమ్మెల్యేల తీరుతో తలవంపులు (తెలంగాణ) | - | 14 |
| విపత్తులతో రాష్ట్రం విలవిల (ఆంధ్రప్రదేశ్) | - | 16 |
| అభ్యర్థుల భవితవ్యాన్ని తేల్చే ఏడు రాష్ట్రాలు! (అంతర్జాతీయం) | - | 23 |
| 'రాజకీయాన్నాధ్యాత్మీకరించాలి' (సంస్మరణ) | - | 26 |
| నిపుణ ధురీణ (మహిళ) | - | 28 |
| దేశంలోనే అతి పెద్ద భూస్వామి వక్ఫ్‌బోర్డు (వివాదం) | - | 30 |
| 'బెంగాల్‌కు స్వాతంత్ర్యం ప్రకటించండి!' (అంతర్జాతీయం) | - | 32 |
| సేవా దృక్పథంతోనే ఇదంతా సాధ్యం! (ముఖాముఖీ) | - | 34 |
| భారత హాకీ 'బాహుబలి'! (క్రీడ) | - | 43 |
| నాన్ సాఫ్ట్ ఫన్ రైడ్ 'మత్తు వదలరా–2' (సినిమా) | - | 50 |



అది 1984, అక్టోబర్ 31... ఆపరేషన్ బ్లూస్టార్‌కు ప్రతీకారంగా నాటి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీని అంగరక్షకులైన ఇద్దరు సిక్కులు ఆమె నివాసంలో కాల్చి చంపారు. ఈ వార్త బయటకు వచ్చిన మర్నాటి నుంచి నాలుగు రోజులపాటు దేశ రాజధాని సహా దేశవ్యాప్తంగా సిక్కుల హననం ప్రారంభమైంది. డైరెక్ట్ యాక్షన్ డే తరహాలో జరిగిన ఆ బీభత్సకాండకు నాయకత్వం వహించింది కాంగ్రెస్ నాయకులన్నది జగమెరిగిన సత్యం. కొన్ని వేలమంది సిక్కులను అత్యంత క్రూరంగా కాంగ్రెస్ కార్యకర్తలు హతం చేయగా, వేలమంది నిర్వాసితులయ్యారు. కట్ చేస్తే, దాదాపు నాలుగు దశాబ్దాల తర్వాత ఇందిరాగాంధీ మనుమడు రాహుల్ ఈ మచ్చను చెరిపివేసేందుకు విదేశీ గడ్డ మీద సిక్కులపై అపరిమిత ప్రేమ కురిపించాడు. తొలిసారి మైనార్టీ కమిషన్ చైర్మన్‌గా ఒక్క సిక్కుని నియమించిన, ఇద్దరు సిక్కు కేబినెట్ మంత్రులను కలిగిన బీజేపీ ప్రభుత్వ పాలనలో సిక్కులకు దేశంలో తలపాగా ధరించి, ధైర్యంగా తమ గురుద్వారాకు వెళ్లే హక్కు కూడా లేకుండా పోతోందంటూ నిర్భయంగా, నిర్భావంగా అసత్యాలను ప్రవచించాడు. దేశ విభజనకు కారణమైన జిన్నా, 'విభజిత భారతమైనా ఉండాలి లేదా విధ్వంసమైన భారతదేశమైనా ఉండాల'న్న మాటలకు అనుగుణంగా విదేశాలకు వెళ్లిన ప్రతిసారీ రాహుల్ ఈ రీతిలో మాట్లాడడం, ప్రవర్తించడం ప్రమాదకరం, విషాదకరం.

మొన్న మొన్నటివరకూ, ప్రమాదకరం కాని 'పప్పు'గా అందరూ ముద్దుగా పిలుచుకున్న రాహుల్ గాంధీ నూతన జిన్నాగా అవతరించడం దేశ హితం కోరేవారందరికీ ఆందోళన కలిగించే విషయం. పది సంవత్సరాలపాటు అధికారానికి దూరంగా ఉన్న కాంగ్రెస్‌పార్టీ విద్రోహం చేసైనా అధికారం చేజిక్కించుకోవాలనుకుంటోందన్నది ఈ మాటలతో, యత్నాలతో తేటతెల్లం అవుతోంది.

**ఇంతకీ ఏమన్నాడు రాహుల్ ?**

ప్రధాని మోదీ ఈ నెలలో అమెరికాలో జరుగనున్న ఐరాస సమావేశానికి హాజరవుతారని వార్తలు వచ్చిన వెంటనే రాహుల్ అమెరికా పర్యటన నిర్ణయమైంది. ప్రధాని కన్నా ముందే ప్రస్తుతం అమెరికాలో పర్యటిస్తూ వర్జీనియాలోని హెర్న్‌డాన్‌లో ఒక కార్యక్రమంలో మాట్లాడిన రాహుల్, భారత దేశంలో మత స్వేచ్ఛ గురించి, ముఖ్యంగా సిక్కుల స్వేచ్ఛ గురించి మాట్లాడి రాజకీయ వివాదం సృష్టించాడు. సభలో ఉన్న సిక్కు యువకుడిని లేపి, "ముందు అసలు విషయాన్ని అర్థం చేసుకోవాలి.

# 'పప్పు'

ఇది ఉపరితలంలో రాజకీయాంశంలా అనిపించవచ్చు. నీ పేరేంటన్నావ్? అతడు ఒక సిక్కుగా, భారతదేశంలో తలపాగా ధరించేందుకు అనుమతిస్తారా లేదా, కడా (చేతి కడియం) ధరించేందుకు, లేదా గురుద్వారాకు హాజరయ్యేందుకు అనుమతిస్తారా అన్నదే ఈ పోరాటం. ఇందుకోసమే ఈ పోరాటం, ఇది అతడి ఆవలకు, అన్ని మతాలకు వ్యాపిస్తుంది," అంటూ వ్యాఖ్యానించాడు.

ఇక్కడ చెప్పుకోవలసిన విషయమేమిటంటే, ఆ యువకుడు మరురోజే తాను ఇటీవలే భారతదేశం నుంచి తిరిగి వచ్చానని, తనకు అటువంటి సమస్యలేమీ ఎదురుకాలేదని, తనను పిలిచి, నిలబెట్టి బలిపశువును చేశారని వ్యాఖ్యానిస్తూ ఒక వీడియో చేసి, సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేయడం కొసమెరుపు.

కాగా, తీవ్రవాది, ఖలిస్తానీ వేర్పాటువాద నేతగా చెప్పుకునే గురుపత్వంత్ సింగ్ పన్నూ మాత్రం రాహుల్ వ్యాఖ్యలను ఆహ్వానించడమే కాదు, తాము ఇంతకాలం చెప్తున్న విషయం ఇదేనంటూ వ్యాఖ్యానించి, రాహుల్ తమవాడేనన్న విషయాన్ని స్పష్టం చేశాడు.

**అసలు వాస్తవమేమిటి?**

భారతదేశంలో సిక్కుమతం గురించి రాహుల్

డి. అరుణ

అవగాహనా లేమిని ఈ వ్యాఖ్యలు బయటపెట్టడమే కాదు అత్యంత ప్రమాదకరమైనవి కూడా. ఎందుకంటే, హిందూ మత గర్భం నుంచి ఎటువంటి వైషమ్యాలూ లేకుండా ఉద్భవించిందే సిక్కుమతం. వాయవ్య ప్రాంతంలోని హిందూ కుటుంబాలు తమ ఒక కుమారుడిని 'సిక్కు పంథా'లో చేరేందుకు అనుమతించి, తాము మాత్రం హిందువులుగా కొనసాగారు. అలా సిక్కులుగా మారిన వారందరూ ధర్మాన్ని కాపాడేందుకు పోరాడినవారే. హిందూ–సిక్కుల మధ్య సంబంధాలు భాగస్వామ్యంతో కూడినవి, సహపంక్తి భోజనాలు, ఇరువర్గాల మధ్య వివాహాలను ప్రోత్సహించినవే. కనుక, వారు హిందువులను తమలో ఒకరిగా చూస్తారే తప్ప పరాయివారిగా కాదు.

**లక్ష్యం దేశ ప్రతిష్ఠను మసకబార్చడమే**

చిత్రమేమిటంటే, మైనార్టీలు భూములను కబ్జాలు చేసుకుని, హిందువుల, జైన ఆలయాలను కూలదోసి ఎక్కడబడితే అక్కడ మసీదులు నిర్మించుకునే భారతదేశంలో మత స్వేచ్ఛ గురించి అమెరికాలో

నాయకత్వం వహించిన జగదీష్ టైట్లర్ వంటి పలువురు కాంగ్రెస్ నాయకులను పార్టీ తర్వాత ఎంపీలను, మంత్రులను కూడా చేసింది. దాదాపు మూడువేలమందికి పైగా సిక్కులు ఈ అమానవీయ దాడులలో మరణించారని ప్రభుత్వ గణాంకాలు. ఈ లెక్కల్లోకి రానివారు ఎంతమందో చెప్పలేం. ఢిల్లీలో ఉన్న 'విధవా కాలనీ' ఈ అమానవీయతకు చిహ్నమే. అక్కడ నివసిస్తున్న మహిళలను అడిగితే చెప్తారు ఎవరు ఏమిటనే సత్యాన్ని.

**1984లో తలపాగా ధరించడం మానిన సిక్కులు?**

ఈ సమయంలో దేశవ్యాప్తంగా ఉన్న సిక్కులు, ముఖ్యంగా ఉత్తర భారతంలో ఉన్నవారు అనేకులు అజ్ఞాతంలోకి వెళ్లగా, అనేకమంది పురుషులు సిక్కుమతంలో నిషేధితమైనప్పటికీ గుండు చేయించుకున్నారు. రక్తదాహంతో విచ్చలవిడిగా ప్రవర్తిస్తున్న అల్లరి మూకల నుంచి తమను తాము కాపాడుకునేందుకు, సిక్కులుగా గుర్తింపబడకుండా ఉండేందుకు అనేకమంది సిక్కులు తమ విశ్వాసాన్ని

వదిలి, తలపాగాలను తొలగించి, జుత్తును కత్తిరించుకోవడమో, గుండు చేయించుకోవడమో జరిగింది. ఈ విషయాలేవీ రాహుల్ గాంధీ తెలుసుకోలేదా, లేక కావాలనే విస్మరిస్తున్నారా అన్నదే ప్రశ్న.

**నేటికీ నిర్లజ్జగా తిరుగుతున్న నిందితులు**

సిక్కులకు వ్యతిరేకంగా 1984లో జరిగిన సామూహిక హననంలో జోక్యం గల అనేకమంది కాంగ్రెస్ నాయకుల్లో సజ్జన్ కుమార్ కూడా ఒకరు. అతడిపై తీవ్ర ఆరోపణలు వచ్చినప్పటికీ, బహుమానంగా కాంగ్రెస్ పార్టీ 1991 ఎన్నికలలో పోటీ చేసేందుకు టిక్కెట్టు ఇవ్వడం, అతడు గెలవడం జరిగిపోయాయి. అతడు 2004లో ఔటర్ ఢిల్లీ సీటు నుంచి అత్యధిక మెజారిటీతో గెలిచాడు. సంజయ్ గాంధీ అనుచరుడైన అతడు 2005లో పట్టణాభివృద్ధి కమిటీలో, ఎంపీలాడ్స్ పథకంపై కమిటీలో సభ్యుడిగా ఉన్నాడు.

ఢిల్లీలోని సరస్వతీ విహార్‌కు చెందిన తండ్రి, కొడుకులను సజీవ దహనం చేసిన ఘటనలో ఆ మాజీ ఎంపీపై ప్రధాన నిందితుడిగా హత్య కేసు

# కాదు దేశానికి 'ముప్పు'

ప్రస్తావించడం ద్వారా మోదీ ప్రభుత్వాన్ని, దేశ ప్రతిష్ఠను మసకబార్చాలన్నదే లక్ష్యంగా రాహుల్ పెట్టుకున్నట్టు కనిపిస్తోంది. పైగా, ఈ మైనార్టీలను 'ఆర్థిక సంస్కర్తలు'గా కీర్తిస్తూ, వర్తమానంలో దేశం ఇంతటి గొప్ప బహుళత్వాన్ని వ్యతిరేకించడమంటే, వైదిక విశ్వాసాల సారమైన తరతరాలుగా వస్తున్న బహుళత్వాన్ని, పరమత సహనాన్ని అవమానించడమే నంటూ ప్రకటించడం దేశ సంస్కృతి గూర్చిన అతడి అజ్ఞానాన్ని ప్రతిబింబిస్తుంది.

**సిక్కులను పరికరంగా చేసుకుని దుష్ప్రచారం**

బీజేపీకి వ్యతిరేకంగా తన దుష్ప్రచారానికి సిక్కులను ఒక పరికరంగా చేసుకోవడం అత్యంత విషాదకరం. ఇందిర హత్యానంతరం ప్రధాని అయిన రాజీవ్ గాంధీ దృష్టికి జరుగుతున్న ఈ దాడుల అంశాన్ని తీసుకువచ్చినప్పుడు, 'ఒక పెద్ద వృక్షం కూలినప్పుడు భూమి కంపించడం సహజమే' అంటూ తన మనసులో విషాన్ని వెళ్లగక్కిన విషయాన్ని ఎవరూ మరువలేదు. అందుకే, తమపై దాడులు పునరావృతమవుతాయేమోనన్న భయంతో ఆ సమయంలో మాత్రమే అనుక్షణం సిక్కులు వణికిపోయారు. అంతగా మొగలులకు కూడా సిక్కులు భయపడలేదని చరిత్ర చెప్తుంది. అంతటి పోరాటయోధులైన సిక్కులపై అమానవీయ దాడులు, హననానికి





భారత వ్యతిరేక శాసన సభ్యులు అయిన ఇల్హాన్ ఒమర్, రో ఖన్నా, బార్బరా లీ(వృత్తాలలో)తో రాహుల్

ఉన్నది. సజ్జన్ కుమార్ రెచ్చగొట్టడంతో అల్లరి మూకలు ఆ కుటుంబంలో పురుషులను హత్య చేయడం, ఇతర సభ్యులను, వారి బంధువులను గాయపరచారు. కోర్టులు కూడా అతడు ఈ అల్లరి మూకలకు నాయకత్వం వహించాడన టానికి తగిన సాక్ష్యాలు ఉన్నాయని అభిప్రాయ పడ్డాయి. ఎట్టకేలకు, 2018లో అతడు అరెస్టు అయ్యాడు. 2023లో ఒక కేసులో కోర్టు అతడిని న్యాయస్థానం నిర్దోషిగా ప్రకటించినా, మరొక కేసులో నిందితుడు కావడంతో జైలులోనే కొనసాగుతున్నాడు.




**ఎన్డీయే నియమించిన నానావతి కమిషన్**

ఇంత జరిగినప్పటికీ, కాంగ్రెస్ పార్టీ కానీ, తర్వాత వచ్చిన ప్రభుత్వాలు కానీ ఈ దుర్ఘటనపై విచారణ జరిపేందుకు ఒక్క కమిషన్‌ను కూడా నియమించలేక పోయాయి. మే 2000వ సంవత్సరంలో నాటి ఎన్డీయే ప్రభుత్వం దీనిపై సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జి.టి.నానావతితో ఏకసభ్య కమిషన్‌ను నియమించింది. ఈ అల్లర్లను నిలవరించే పరిస్థితి నాడు ఉందా అని నిర్ధారించేందుకు, అధికారుల అలసత్వం పై విచారణకు, బాధితులకు న్యాయం చేసేందుకు సూచనలను చేయడం దీని విధులు. ఐదేళ్ల తర్వాత కమిషన్ ఫిబ్రవరి 2005లో తన నివేదికను సమర్పించింది. 1984 అక్టోబర్ 31, నవంబర్ 5 మధ్య ఒక్క ఢిల్లీలోనే 2,733 సిక్కులు మరణించారన్నది అధికారిక అంచనా అని, అత్యధిక హత్యలు నవంబర్ 1-2వ తేదీలలో జరిగాయని పేర్కొంది. అనేక ప్రాంతాలలో బయటివారు కూడా ఈ అల్లర్లలో పాల్గొన్నారని, ఆ సమయంలో కేంద్ర కేబినెట్‌లో సభ్యుడిగా ఉన్న జగదీష్ టైట్లర్ సిక్కులపై దాడులు జరిపించారనేది కమిషన్ విశ్వసనీయ సాక్ష్యాలను కనుగొంది. తదుపరి చర్యలు తీసుకోవలసిందిగా నాటి కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వాన్ని కమిషన్ కోరింది. ఈ నివేదిక ప్రచురితమైన వెంటనే టైట్లర్ రాజీనామా చేయడమే అతడికి కాంగ్రెస్ విధించిన శిక్షగా మనం భావించాలి. ఎందుకంటే, అంతకు మించిన పెద్ద శిక్షలు అతడికి పడలేదు.



**సిక్కులపై ప్రేమ అబద్ధమే**

2009 నాటికి రాహుల్ గాంధీ ఎంపీగా సీనియారిటీని సంపాదించాడు. అతడు కనీసం నానావతి కమిషన్ నివేదికను చదివి ఉన్నా నేడు అతడు ఈ మాటలను పలికేవాడు కాదు. ఎందుకంటే, నివేదిక వచ్చిన నాలుగేళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీ 2009లో జగదీష్ టైట్లర్‌కు టిక్కెట్టు ఇచ్చి, పౌర విమానయానశాఖ మంత్రిని తర్వాత కార్మిక విభాగానికి మంత్రిని చేసింది. అప్పుడు సిక్కుల బాధ రాహుల్‌కు ఎందుకు గుర్తురాలేదో అతడికి, అతడి పార్టీకే తెలియాలి. ఆఖరుకు రాహుల్ ఘనంగా చేపట్టిన 'భారత్ (తో)జోడో యాత్ర' ఏర్పాట్ల కోసం ఢిల్లీ శాఖ నిర్వహించిన సమావేశంలో కూడా టైట్లర్ పాల్గొన్నాడు, ఢిల్లీ మునిసిపల్ ఎన్నికలకు పార్టీ తరపున ప్రచారం చేశాడు. ఆ నిందితుడిపై రాహుల్ అభిప్రాయం ఏమిటి?




**ఏనాడూ పశ్చాత్తాపం వ్యక్తం చేయని కాంగ్రెస్**

ఇంత జరిగినా, ఇన్ని ఆధారాలు లభించినా, హంతకులు నిర్భయంగా, నిర్లజ్జగా బయటే తిరుగుతున్నా కాంగ్రెస్ పార్టీ ఏనాడూ 1984 దుర్ఘటనల పట్ల పశ్చాత్తాపాన్ని వ్యక్తం చేయలేదు. సిక్కులపై అమెరికాలో ఇంత ప్రేమ కురిపించి, తీవ్రవాది అయిన గురుపత్వంత్ సింగ్ పన్నూన్ నుంచి శభాషీలు అందుకున్న రాహుల్, తన తండ్రి పాలనలో సిక్కులు కాంగ్రెస్ నాయకుల దాడులకు భయపడి తమ అస్తిత్వాన్ని చాటుకోవడానికి భయపడిన విషయం గురించి ఒక్క మాట మాట్లాడక పోవడం అతడి అసుర స్వభావానికి అద్దంపడుతోంది.

**గురువింద గింజ రాహుల్**

తన దుష్ప్రచారంలోకి సిక్కులను ఈడ్చే ముందు, రాహుల్ గాంధీ సిక్కులకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ పాల్పడిన హింసకు సంబంధించిన చరిత్రను

తెలుసుకోనుండవలసింది. మోదీ ప్రభుత్వం కింద సిక్కులకే కాదు చట్టానికి కట్టుబడి ఉన్న మైనార్టీలు ఎవరికీ ఏ సమస్యా రావడం లేదు. ఈ విషయాలన్నీ దాచిపెట్టి తన దేశ విద్రోహ కార్యకలాపాలకు సిక్కులను వాడుకుంటే, వారు క్షమిస్తారనుకోవడం భ్రమే. ఎందుకంటే, రాహుల్ గాంధీ ప్రకటన వెలువడినప్పటి నుంచీ సిక్కులు అతడికి గతాన్ని గుర్తు చేస్తూనే ఉన్నారు.

**చెప్పే మాటలకు, వాస్తవానికీ మధ్య అంతరం**

రాహుల్ గాంధీ చేస్తున్న ప్రకటనలకూ, అతడు



1984లో అత్యధికంగా సిక్కులు ఊచకోతకు గురైన కాలనీ



వాస్తవంగా చేస్తున్న పనులకూ మధ్య అంతరం తీవ్రంగా పెరిగిపోతున్నదని, అతడిని పరిశీలించే వారికి ఎవరికైనా అర్థం అయిపోతుంది. అది అతడికి విషయాల పట్ల అవగాహనా లేమి వల్ల జరుగు తున్నదా లేక కావాలనే 'ఎక్కడికెయ్యది అవసరమో' అన్నట్టుగా మాట్లాడుతున్న మాటలా? మిడిమిడి జ్ఞానం వల్ల ఏర్పడే అవగాహనారాహిత్యం, దానికి దురహంకారం, దురాశ తోడైనప్పుడే ఇటువంటి ప్రకటనలు వెలువడుతుంటాయి. భారత దేశంలో బహుళ భావనలు ఉనికిలో ఉన్నప్పుడు, ఆర్ఎస్ఎస్‌కు భారత్ గురించి ఒకటే భావన ఉందంటూ విమర్శించాడు. ఒకవేళ తాను అన్న మాటలపై తనకు నమ్మకం ఉంటే, ఇంత భిన్నమైన అల్లికలో ఆర్ఎస్ఎస్ ఒక భాగానికి ప్రాతినిధ్యం వహిస్తుందనుకోవాలే తప్ప దాన్ని కూకటివేళ్లతో పెకలించాలని అనుకోకూడదు కదా?

అంతేకాదు, ఒకవైపు సంఘం ఇటీవలి సంవత్సరాలలో ముస్లింలు, క్రైస్తవులను చేరుకోవ డానికి తీవ్రంగా ప్రయత్నించిన విషయంపై ముసుగేసి, ఆర్ఎస్ఎస్ ఇతర మతాలను తక్కువగా చూస్తుందంటూ ఆరోపణలు చేశాడు. నిజానికి బీజేపీకి ఓట్లు వేస్తున్నవారిలో అనేకమంది ఇంతగా మైనార్టీలను బుజ్జగించడం, హిందువుల ప్రయోజ నాలకు విఘాతం కలిగిస్తుందని భావించేవారు కూడా ఉన్నారంటే అతిశయోక్తి కాదు.

**కులాన్ని ఆయుధంగా వాడుకుంటున్న రాహుల్**

సమాజాన్ని విభజించేందుకు కులాన్ని రాహుల్ వినియోగించుకుంటున్నాడన్న విషయం దేశంలో ప్రతి ఒక్కరూ గుర్తించిన విషయమే. మొన్న జరిగిన సార్వత్రిక ఎన్నికలలో బీజేపీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను రద్దు చేస్తుందంటూ దుష్ప్రచారం చేసి 99 స్థానాలను గెలుచుకున్న సంగతీ విదితమే. తర్వాత కూడా కులాన్ని వదలకుండా మిస్ ఇండియాల నుంచి సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ల వరకూ ప్రతి ఒక్కరినీ కుల కోణంలో చూస్తూ నిత్యం వార్తల్లో ఉంటున్నాడు. ఆ ధ్రువీకరణ కొనసాగేలా కులాల మధ్య అంతరం, రిజర్వేషన్లు అంటూ పునరుద్ధాటిస్తున్నాడు. నిజానికి, అతడి తాత, నాయనమ్మ, తండ్రిలో ఎవరూ రిజర్వేషన్లను మనస్ఫూర్తిగా సమర్థించినవారు కాదు. వారు ఆ భావనలను ఏదో ఒక సందర్భంలో వ్యక్తం చేశారు కూడా. ఆ భావనకు అద్దం పట్టేలాగా, భారతదేశం సమసమాజమైనప్పుడు రిజర్వేషన్లను అంతం చేయడాన్ని పరిగణిస్తానంటూ నోరుజారేసి నాలుక కరుచుకున్నాడు. నిన్నటి వరకూ ఇదే రాహుల్ తనను తోలుబొమ్మలా ఆడిస్తున్నవారు రాసిన స్క్రిప్టును పట్టుకొని, కులం, రిజర్వేషన్ల గూర్చి మాట్లాడాడు.

జార్జిటౌన్ యూనివర్సిటీలో ప్రసంగించిన అతడు రిజర్వేషన్లను రద్దు చేస్తామంటూ నోరుజారి, మళ్లీ యూటర్న్ తీసుకుని రిజర్వేషన్ల పరిమితిని 50శాతానికి పైగా పెంచాలంటూ మాట్లాడాడు. అదైనా రాజ్యాంగబద్ధమా, కాదా అన్నది అతడికి తెలిసుండక పోవచ్చు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో అతడు చెప్పే గణన జరగాలని పట్టుబట్టకపోవడమే అతడి అసలు రంగుని బయటపెడుతోంది. భారతదేశంలో అణగారిన కులాల వారి సామాజిక, ఆర్థిక పరిస్థితులను అవగాహన చేసుకునేం దుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తుందని నొక్కి చెప్పాడు. దీనితో బీఎస్పీ అధినేత్రి మాయా వతి రంగంలోకి దూకి, దశాబ్దాల పాటు అధికారంలో ఉన్న కాంగ్రెస్ అణగారిన వర్గాలకు ఏమీ చేయలేదంటూ విమర్శల జల్లు కురిపించారు. అలాగే, ఎన్డీయే కూటమిలో భాగస్వామి, ఎస్సీ అయిన ఎల్జేపీ అధిపతి చిరాగ్ పాశ్వాన్ కూడా కాంగ్రెస్ మానసికతకు రాహుల్ ప్రకటనలు అద్దం పడుతున్నాయని, కోటా వ్యవస్థను అంతం చేయాలని ఆలోచించడం కూడా రాజ్యాంగ వ్యతిరేక చర్యంటూ మండిపడ్డారు.

**విభజనకు ఏదైనా అర్హమైనదే**

భారతదేశంపై బురద చిమ్మటానికి ఏ చిన్న విషయాన్నైనా వాడుకోవాలన్నదే రాహుల్ లక్ష్యంలా ఉంది. అందుకే, హిందీకి, ఇతర భాషలకూ మధ్య భారత్‌లో యుద్ధం నడుస్తోందంటూ అమెరికాలో ప్రకటించి, అంతర్గత వైరుధ్యాలే తప్ప పంచుకున్న సారూప్యతలు ఏమీ లేని సమాజంగా భారత్‌ను ప్రదర్శించే యత్నం చేశాడు. ఈ భాషాప్రయుక్త రాష్ట్రాలు తన ముత్తాత సమయంలో ఏర్పడ్డవన్న విషయాన్ని మరుగుపరిచేసి, సెప్టెంబర్ 8న టెక్సాస్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ, 'భారత్ ఒక దేశం కాదని, రాష్ట్రాల సమాఖ్య' అనే తన కథనాన్ని బలోపేతం చేసుకునే యత్నం చేశాడు. నిజానికి కాంగ్రెస్ నేతృత్వంలోని కర్ణాటక ప్రభుత్వం, ఇండీ కూటమిలో భాగస్వామి అయిన డీఎంకే ప్రభుత్వం వంటివే హిందీ పట్ల వ్యతిరేకతను పెంచి పోషించేందుకు యత్నిస్తూ ఆ మంటల్లో కూడా రాజకీయ పేలాలు వేయించుకుంటున్నాయి తప్ప బీజేపీ పాలిత రాష్ట్రాలలో అటువంటి ఘటనలు జరుగుతున్న దాఖలాలు లేవు. ఇంతటి భాషా భేదాలున్నది కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలోనే.

**ఆర్ఎస్ఎస్‌పై బురదజల్లే యత్నం**

దేశంలో అనేక మతాలు, భాషలు, తెగల మధ్య ఆర్ఎస్ఎస్ విభేదాలను సృష్టించి లబ్ధి పొందే ప్రయత్నం చేస్తోందని రాహుల్ ఆరోపించారు. నిజానికి, ఆర్ఎస్ఎస్ చేసే పనికి ఇది పూర్తిగా తల్లకిందులైన భావన. అంతేనా? కొన్ని వర్గాల మధ్య అగ్ర, నిమ్న అంటూ తారతమ్యాలు చూపుతున్నదని విషారోపణలు చేశాడు. నిజానికి, అందరినీ కలుపుకు పోతూ పని చేయడమే ఆర్ఎస్ఎస్ లక్ష్యం. భారత దేశంలో పుట్టిన ప్రతివారూ ఈ గడ్డకు చెందినవారనే విషయాన్ని సంఘ్ ఎప్పుడూ గుర్తు చేస్తూ, కులాల ఆధారంగా, మతాల ఆధారంగా విభజించాలను కునేవారి యత్నాలకు అడ్డుపడుతుంది. రాజకీయాలు

# రాహుల్ వ్యాఖ్యలపై మేరీ మిల్‌బెన్ మండిపాటు



విదేశీ గడ్డపైన స్వదేశాన్ని అవమానిస్తూ రాహుల్ మాట్లాడిన మాటలు సరైన పని కాదంటూ వైట్‌హౌజ్ అధికారి మేరీ మిల్‌బెన్ ఖండించారు. తాను ఎక్కువగా ఏమీ వ్యాఖ్యానించలేనని, కానీ అతడు మాట్లాడిన మాటలు విన్న ఏ దేశమైనా, ఏ పౌరుడైనా అతడిని ఎన్నుకునేందుకు ఇష్టపడరన్నది నిస్సందేహ మని ఆమె వ్యాఖ్యానించారు. ప్రతి పౌరుడూ తమ దేశం గురించి విదేశాలలో తమ నాయ కులు గొప్పగా మాట్లాడాలని కోరుకుంటాడని, కానీ రాహుల్ ఉపన్యాసాలు అన్నీ కూడా స్వదేశం పట్ల విద్వేషపూరితంగా, ప్రతికూలంగా ఉన్నాయంటూ ఆమె ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. ఒక మంచి నాయకుడి గొప్ప లక్షణం ఏమిటంటే, తన దేశ వారసత్వం, తన దేశ ఔన్నత్యాన్ని గుర్తించడమేనని, అందుకే బహుశ ప్రధాని నరేంద్ర మోదీని భారత్‌లోనే కాదు, ప్రపంచవ్యాప్తంగా కూడా అంతగా ప్రేమిస్తున్నారని ఆమె వ్యాఖ్యానించారు.

కాకుండా, మతఘర్షణలకు ఉసి గొల్పుతుందంటూ కూడా ఆరోపణలు చేయడం అతడి రాజకీయ దివాలా కోరుతనానికి ఒక నిదర్శనం మాత్రమే. ఎందుకంటే, దేశంలో అత్యధిక, అతిభారీ మతకల్లోలాలు జరిగింది ఆరు దశాబ్దాల కాంగ్రెస్ పాలనా కాలంలోనే అన్న విషయం అందరికీ తెలిసిందే.

### ఎన్నికలు సజావుగా జరుగలేదంటూ ఆరోపణలు


ఇటీవలే జరిగిన సార్వత్రిక ఎన్నికలలో అవకతవకలు జరిగాయంటూ అక్కడ మాట్లాడడం నిస్సిగ్గైన విషయమని వేరే చెప్పనవసరం లేదు. ఎన్నికలు నిజాయితీగా, సజావుగా జరుగలేదు కనుకనే కాంగ్రెస్ కూటమి అధికారంలోకి రాలేకపోయిందంటూ నిర్భీతిగా అసత్యాలను వల్లించడం ద్వారా తన అహాన్ని సంతృప్తి పరచుకున్నట్టు కనిపిస్తోంది. కేవలం ఆర్థిక బలం కారణంగానే ప్రధాని మోదీ అధికారాన్ని సాధించారంటూ, తాము చేసే పనిని ఆయనకు ఆపాదించేశాడు. వాస్తవానికి, ఎన్నికలలో కాంగ్రెస్ కూటమి డబ్బు వెదజల్లి, కులాల పేరు చెప్పి ప్రచారం చేసింది. పైగా, ఒకానొక దశలో ప్రధాని మోదీ తాను ఓడిపోతానేమోనని కూడా భయపడ్డారంటూ తన ప్రతాపాన్ని ప్రకటించు కున్నాడు. ఎన్నికల సంఘం తమ పట్ల వివక్ష భావనతో ఉందని, అందుకే తాము మెజారిటీ సాధించలేక పోయామని వాపోతూ భారత్ గురించి ఒక ప్రతికూల చిత్రాన్ని అమెరికన్లకు ప్రదర్శించే యత్నం చేశాడు.

### మోదీ అంటే భయం లేదు, ద్వేషం లేదు

అప్పటివరకూ చేసిన వ్యాఖ్యలతో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇబ్బంది పడి పంథా మార్చమని సలహా ఇచ్చారేమో అన్నట్టుగా, అతడు తనకు మోదీపై ద్వేషం లేదంటూ ప్లేటు మార్చేశాడు. 'మీకు ఆశ్చర్యం కలిగించవచ్చు, నాకు ప్రధాని మోదీ పట్ల ద్వేషం లేదు. ఆయన దృక్పథంతో నేను విభేదిస్తానంతే' అంటూ చెప్పుకొచ్చాడు. ఆయన దృక్పథాన్ని తాను అంగీకరించనంటూ పేర్కొన్నారు. ఆయనకి భిన్నమైన దృక్పథం ఉంటుంది, నాది భిన్నమైన దృక్పథం. ఆయన చేసే పనుల పట్ల నాకు కరుణ, సహానుభూతి ఉన్నాయంటూ తను ముందు చేసిన వ్యాఖ్యలను సమర్థించుకునే యత్నం చేశాడు. కాంగ్రెస్ సందేశం ప్రేమను వ్యాప్తి చేయడమే తప్ప ద్వేషాన్ని కాదంటూ కూడా చెప్పుకొచ్చాడు. కానీ, ఈ నాలుగు ముక్కల ద్వారా తాను దేశ ప్రతిష్ఠకు కలిగించిన దెబ్బకు మందు పూయలేననే విషయాన్ని గ్రహించలేదు.

### అది ఇండీ కూటమా? ఇండియా కూటమా?

అమెరికా పర్యటనలో భాగంగా జార్జియా యూనివర్సిటీలో విద్యార్థులతో ముచ్చటించిన రాహుల్ గాంధీ తమ కూటమి అర్థం గురించి వివరించేందుకు తికమకపడి ఇబ్బంది పడ్డాడు. ఇటీవలి సార్వత్రిక ఎన్నికలలో పోటీ చేసిన పార్టీలను ఐఎన్‌డిఐ (ఇండీ) కూటమిగా ఒక విద్యార్థి ప్రస్తావించినప్పుడు, రాహుల్ అది ఇండీ కూటమి కాదని, ఇండియా (ఐఎన్‌డిఐఎ) కూటమి అంటూ సవరించే ప్రయత్నం చేశాడు. ఈ కూటమిలో ప్రధాని మోదీని తొలగించడం అన్న విషయం మినహా మరే దానిపైనా ఏకాభిప్రాయం లేదు కదా అని విద్యార్థి అడిగినప్పుడు, అదంతా అవగాహనా రాహిత్యం అంటూ, నిజానికి ఇండీ కూటమి అనేది బీజేపీ పరిభాష అని వాస్తవానికి అది ఇండియా కూటమి అంటూ వివరించే యత్నం చేశాడు. దానితో ఇండియా కూటమి అంటూ మళ్లీ ఒక 'ఎ'ని తగిలించడం అంటే వ్యర్థ పదాన్ని తగిలించడమే కదా అని విద్యార్థి ప్రశ్నించినప్పుడు రాహుల్ ఇరుకున పడడం స్పష్టంగా కనిపించింది. వెంటనే సర్దుకొని, కానే కాదు, ఈ కూటమి మూల భావన ఇండియాపై దాడి జరుగుతోందనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లడమేనని, అది తాము విజయవంతంగా చేయగలిగామని చెప్పుకొచ్చాడు. విద్యార్థుల్లో నవ్వులపాలైనా, ముఖానికి గాంభీర్యాన్ని పులుముకొని అక్కడి నుంచి బయటపడడం కొసమెరుపు.




### భారత్ వ్యతిరేకులతో సమావేశాలు

భారత వ్యతిరేక అజెండాను కలిగి, మన దేశానికి వ్యతిరేకంగా దుష్ప్రచారం చేసే ఇల్హాన్ ఒమర్, రో ఖన్నా, బార్బరాలీ వంటి అమెరికన్ రాజకీయ నాయకులు, భారతదేశ ద్వేషులను రాహుల్ కలుసుకోవడం వెనుక మర్మం మనకు తెలియనిదేం కాదు. ఒకే జాతిపక్షులు కనుకనే ఒకే కొమ్మపై వాలే యత్నం చేస్తున్నాయి. భారత్‌లో మైనార్టీలపై దాడులు, మానవ హక్కుల సమస్యలు, భావ ప్రకటనా స్వేచ్ఛ, ముస్లింలపై హిందువులు దాడులు, అత్యాచారాలు

చేస్తున్నారనే అసత్య ప్రచారాలు చేయడం వారందరి సామాన్య అజెండా. ఇందులో ఇల్హాన్ ఒమర్ ప్రముఖురాలు. అమెరికా విదేశాంగ వ్యవహారాల కమిటీ సభ్యురాలిగా ఉన్న సమయంలో పాకిస్తాన్‌కు వచ్చి నాటి ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌ను కలిసి, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో భారత్ వ్యతిరేక వ్యాఖ్యలు చేసి వెళ్లిన తీవ్రవాద ముస్లిం మహిళ ఆమె. ఆమె తీవ్రవాద ఇస్లామిక్ భావాలు గమనించిన తర్వాత అమెరికా సెనేట్ ఆమెను ఆ కమిటీ నుంచి తొలగించింది.

అటువంటిది, వారితో సమావేశానంతరం తన అధికారిక ఫేస్‌బుక్ పేజీపై తమ ఫోటోను పోస్ట్ చేసిన రాహుల్, వాషింగ్టన్‌లో తాను యుఎస్ శాసనసభ్యులను రేబర్న్ హౌజ్‌లో కలుసుకుని, భారత్-అమెరికా సంబంధాలను బలోపేతం చేసేందుకు, పురోగమ భవిష్యత్తును నిర్మించాలన్న ఉమ్మడి నిబద్ధతను గురించి అర్థవంతమైన చర్చ చేశామంటూ పేర్కొన్నారు. అయితే, చర్చ వివరాలు కానీ తత్సంబంధిత వీడియోను కానీ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియాలో విడుదల చేయకపోవడంతో, వారు ఎటువంటి అంశాలపై చర్చలు నిర్వహించి ఉంటారోననే ఆందోళనలు రేకెత్తుతున్నాయి.


సిక్కులపై హత్యాకాండలో మరణించిన తన వారి ఫోటోలను చూపుతున్న ఢిల్లీలోని తిలక్ విహార్‌లోని విధవా కాలనీ మహిళ

**రహస్య సమావేశం ఎందుకు?**

బీజేపీ ప్రభుత్వం పూర్తి కాలం కొనసాగకుండా చూడాలని రాహుల్ యత్నిస్తున్నట్టుగా కనిపిస్తోంది. అందులో భాగంగానే అనేకమంది రాజకీయ నాయకులను, అధికారులు సహా పలు విదేశీ నిఘా ఏజెన్సీల రహస్య అధికారులతో సమావేశాలు నిర్వహిస్తున్నట్టు ఆరోపణలు వస్తున్నాయి. ఇందులో అత్యంత ముఖ్యమైంది దక్షిణ, మధ్య ఆసియా వ్యవహారాలకు విదేశాంగ సహాయ మంత్రిగా ఉన్న 'డోనాల్డ్ లూ'తో జరిగిందని 'బ్లిట్జ్ వీక్లీ' పత్రిక సంపాదకుడు ఆరోపించారు. వివిధ దేశాలలో అధికార మార్పిడి కార్యకలాపాలను నిర్వహించిన కీలకవ్యక్తి, మన పొరుగుదేశమైన పాక్‌లో ఇమ్రాన్ పదవీచ్యుతుడు కావడానికి కారణమైన వ్యక్తి అతడు. అంతేనా? రాహుల్ పాల్గొన్న ప్రతి సమావేశంలో జార్జి సోరోస్ నిధులతో నడిచే సంస్థల ప్రతినిధులు తప్పని సరిగా ఉండటం గమనించిన వారికి ఎవరికైనా అతడు ఎవరికోసం బాటింగ్ చేస్తున్నాడనే విషయం అర్థమైపోతుంది.

**భారత్-చైనాలను మధ్య అనవసర పోలికలు**

రాహుల్ చేస్తున్న వ్యాఖ్యలలో ఆందోళన కలిగించే మరో అంశం, చైనా కన్నా భారత్‌ను తక్కువగా చూపేందుకు పదే పదే యత్నించడం. యూపీఏ అధికారంలో ఉన్న సమయంలో సీపీసీతో కాంగ్రెస్‌పార్టీ ఒప్పందం చేసుకున్న విషయం తెలిసిందే. ఆ స్క్రిప్టు ప్రకారమే అతడు ఎప్పుడూ చైనాను ఆకాశానికి ఎత్తే ఉంచుతాడు. అతడి ప్రకారం భారత్ భారీ నిరుద్యోగ సమస్యను ఎదుర్కొంటుండగా, చైనాకు అటువంటివేమీ లేవు. కానీ పాశ్చాత్య పత్రికల్లో వస్తున్న వార్తలు మాత్రం చైనా ఆర్థిక వ్యవస్థ సమస్యల్లో ఉంది, అక్కడ కూడా గుట్టలు గుట్టలుగా నిరుద్యోగులు ఉన్నారని చెప్తున్నాయి. రియల్ ఎస్టేట్ రంగం అయితే దాదాపు దివాలా తీసిందనే వార్తలు దండిగా వస్తున్నాయి.

చైనా పట్ల మోదీ ప్రభుత్వ ప్రతిస్పందన తగినట్లుగా లేదని, గతంలో ఇరు పక్షాలు గస్తీ తిరిగిన ప్రాంతాలలో భారత్ చాలా భూభాగంపై నియంత్రణను కోల్పోయిందన్నది అతడి ఆరోపణ. ఇందులో వాస్తవాలు ఎలా ఉన్నా, డ్రాగన్‌ను సుతిమెత్తని వైఖరితో బుజ్జగించలేమని నరేంద్ర మోదీ అంతిమంగా గుర్తించే వరకూ జవాహర్‌లాల్ నెహ్రూ కాలం నుంచి మన్మోహన్ సింగ్ సమయం వరకూ భారత్ భూభాగాన్ని కోల్పోతూ వచ్చామనే విషయాన్ని మరుగున పరిచేయడమే సమస్య. 2020లో లద్దాక్‌లో ఘర్షణల అనంతరం చైనా దురాక్రమణల, సలామీ స్లైసింగ్ విధానాల పట్ల భారత్ తన ప్రతిస్పందనను కటువు చేసింది. చైనాను ప్రధాని మోదీ తక్కువగా అంచనా వేశారనుకుంటుంటే గల్వాన్ అనంతరం జరిగిన మార్పులను కూడా పరిగణనలోకి తీసుకోవలసి ఉంటుంది.

**భ్రమల్లో కాంగ్రెస్ పార్టీ**

తన రాజకీయ ప్రత్యర్థులపై దాడి చేయడంలో కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ ప్రధాని మోదీని అనుకరించే ప్రయత్నం చేస్తున్నాడనే భావనను సృష్టించేందుకు పార్టీ ప్రయత్నిస్తోంది. ముఖ్యంగా ఇటీవలే అతడి అధికారిక అమెరికా పర్యటన సందర్భంగా చేసిన వ్యాఖ్యలకు ఆ రకమైన రంగును ఆపాదించే యత్నం చేస్తోంది. కానీ, అది ఎంత వరకూ సమంజసం? ప్రస్తుతం ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న రాహుల్ 2014 నుంచే మోదీపై మాటల దాడులు చేస్తూనే ఉన్నాడు. మోదీపై వ్యక్తిగతమైన, విషపూరితమైన వ్యాఖ్యలు చేస్తూనే వస్తున్నాడు. కానీ, విదేశాలకు వెళ్లినప్పుడు ఈ వ్యాఖ్యలు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో భారత్‌కు హానిచేసేవి అయినప్పుడు ఆమోదయోగ్యం కానివే. దళితుల రిజర్వేషన్ల గురించి మాట్లాడుతూ, భారత్ న్యాయమైన దేశం కాదంటూ వ్యాఖ్యానించడం దేశ విద్రోహమే. రాహుల్ వ్యాఖ్యలను వక్రీకరించారంటూ తర్వాత ఇక్కడ కాంగ్రెస్ నాయకులు సర్ది చెప్పుకోవలసి వచ్చింది.

రాహుల్ అచ్చు మోదీలానే విమర్శిస్తున్నాడనడం సరికాదు, ఎందుకంటే ప్రధాని మోదీ కాంగ్రెస్‌పై ధ్వజమెత్తినప్పుడు దాని విధానాలు ఎలా ఆర్థిక వ్యవస్థను విధ్వంసం చేశాయో సోదాహరణంగా చెప్తారు. ఎందుకంటే, మోదీ అధికారంలోకి వచ్చినప్పుడు ఆర్థిక వ్యవస్థ ఛిన్నాభిన్నమైన స్థితిలో ఉంది. యూపీఏ కాలంలో జరిగిన అవినీతితో వ్యవస్థ కుదేలైంది. 2014 నాటికి జీడీపీ వృద్ధి నాలుగు శాతంగా, ద్రవ్యోల్బణం పది శాతంగా ఉన్నాయి. ఈ క్రమంలో మోదీ కాంగ్రెస్ విధానాలను విమర్శించారు తప్ప రాహుల్‌లా భారత్‌ను లక్ష్యంగా చేసుకోలేదన్నది నిర్వివాదం. ఏరకంగా చూసినా, స్వదేశాన్ని (రాహుల్‌కి ఐదారు దేశాలలో పౌరసత్వం ఉందన్న ఆరోపణల నేపథ్యంలో ఏది స్వదేశంగా అతడు భావిస్తున్నాడో చెప్పడం కష్టమే) అవమానించడం క్షమార్హం కాని విషయం.

ఇటీవలి కాలంలో విదేశాలలో చేసిన ఉపన్యాసాలలో జాతి ఆత్మవిశ్వాసాన్ని నిర్మించేందుకు చేసిందేమీ లేదు. జాతి ప్రయోజనాల కంటే, అతడికి అధికారమే ముఖ్యమనే విషయాన్ని పదే పదే ఉద్ఘాటిస్తున్నట్టుగా అతడి వ్యవహారం ఉంటోంది. కొద్దికాలం కిందట మనం భావించిన హాని చేయని పప్పు కాదు అతడు. వేగంగా నూతన జిన్నాగా అవతరిస్తున్న వ్యక్తిలా కనిపిస్తున్నాడు. ★

మతం పేరుతో ఉగ్రవాదానికి పాల్పడుతున్న ఈ ముఠాల అమానుష చర్యలు కొన్ని. ఇందులో ఎక్కువ ఉత్తరప్రదేశ్‌లో జరిగిన సంగతి గుర్తించాలి.

☞ ఆగస్టు 17న ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌–భీంసేన్ మధ్య సబర్మతి ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పింది. 20 బోగీలు వేరుపడ్డాయి. ఎటువంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఒక బండరాయిని రైలు ఢీ కొనడంతో పెద్ద ఎత్తున శబ్దం వచ్చిందని సిబ్బంది తెలిపారు.

☞ ఆగస్ట్ 22వ తేదీన ఉత్తరప్రదేశ్ అలీగఢ్ సమీపంలోని తలాస్‌పూర్ రైల్వే ట్రాక్‌పై అల్లాయ్ వీల్ కనిపించింది. రైల్వే పోలీసులకు సమాచారం అందడంతో వెంటనే అక్కడికి వెళ్లి తొలగించారు. అఫ్సాన్ అనే వ్యక్తి ఉద్దేశపూర్వకంగా ఈ పని చేశాడని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు.

☞ ఆగస్టు 23వ తేదీ రాత్రి ఉత్తరప్రదేశ్‌లోనే కాస్‌గంజ్‌–ఫరూఖాబాద్ మధ్య నడిచే ఫరూఖాబాద్ ఎక్స్‌ప్రెస్ వెళ్లే ట్రాక్‌పై ఎవరో చెక్క దుంగను పెట్టారు. దాన్ని తాకిన రైలు అకస్మాత్తుగా కుదుపులకు గురైంది. లోకో పైలట్ అత్యవసర బ్రేకులు వేసి రైలును ఆపేశాడు. తరువాత దుంగను తొలగించి ట్రాక్‌ను క్లియర్ చేశారు.

☞ ఆగస్టు 26వ తేదీ రాత్రి రాజస్థాన్‌లోని పాలి జిల్లాలో జోధ్‌పూర్ వెళ్తున్న వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు రైల్వే ట్రాక్‌పై ఉద్దేశపూర్వకంగా అమర్చిన సిమెంట్ దిమ్మెను ఢీకొని ఆగిపోయింది. అదృష్టవశాత్తు అంతకుమించి ఎలాంటి ప్రమాదం జరగక పోవడంతో 375 మంది ప్రయాణికులకు ముప్పు తప్పింది. రైలు బాగానే ఉండటంతో కొద్ది సేపటి తర్వాత గమ్యస్థానానికి బయలు దేరింది.

☞ ఆగస్టు 29వ తేదీ రాత్రి రాజస్థాన్ బరన్ జిల్లాలో కోటా–బినా రైల్వే ట్రాక్‌పై ఎవరో పాత మోటర్ సైకిల్‌ని పడేసి మట్టితో కప్పారు. ఆ మార్గంలో వస్తున్న గూడ్స్ రైలు పైలట్ వినోద్ మీనా దీన్ని చూసి వెంటనే అప్రమత్తమయ్యాడు. వెంటనే ఎమర్జెన్సీ బ్రేకులు వేయడంతో పెను ముప్పు తప్పిపోయింది.



ఫర్హతుల్లా ఘోరీ

☞ ఆగస్టు 30వ తేదీన హైదరాబాద్‌లోని చందన్‌నగర్‌–హఫీజ్‌పేట్ రైల్వే స్టేషన్‌ల మధ్య ట్రాక్‌పై ఇనుప రాడ్ అమర్చారు. రైలు 10 నిమిషాలు ఆలస్యం కావడంతో పెనుముప్పు తప్పింది. ఈలోగా రాడ్‌ను గుర్తించి తొలగించారు.

☞ సెప్టెంబర్ 8వ తేదీ రాత్రి ఉత్తర ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ నుంచి హర్యానాలోని భివానీకి పరుగులు పెడుతోంది కాళింది ఎక్స్‌ప్రెస్. కాన్పూర్ సమీపంలోనొ అన్వర్‌గంజ్‌–కాస్‌గంజ్ మార్గంలో రైలు వెళుతుండగా పట్టాల మీద అనుమానాస్పద వస్తువులు ఉన్నట్లు లోకోమోటివ్ పైలట్ గుర్తించి వెంటనే బ్రేక్‌లు వేశాడు. అయితే రైలు ఆగిపోయే లోపే సిలిండర్‌ను ఢీకొట్టింది.దాదాపు 50 మీటర్ల దూరంలో ఎగిరిపడింది. ఎలాంటి నష్టం జరగలేదు.

☞ సెప్టెంబర్ 10వ తేదీన రాజస్థాన్‌లోని అజ్మీర్ సమీపంలో శారధ్నా, బంగాడ్ స్టేషన్ల మధ్య పూలేరా – అహ్మదాబాద్ రైలు ట్రాక్‌పై దుండగులు సుమారు 70 కేజీల బరువైన సిమెంట్ దిమ్మెను ఉంచారు. వేగంగా వెళుతున్న రైలు దిమ్మెను ఢీ కొట్టుకుంటూ ముందుకు దూసుకెళ్లింది. దిమ్మె రెండు ముక్కలు కావడంతో పాటు, రైలు ఇంజిన్‌తోపాటు కొంత భాగం దెబ్బతిన్నది. అదృష్టవశాత్తు అంతకు మించి ఏమీ జరగలేదు

☞ సెప్టెంబర్ 4న జరిగిన మరో ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మహారాష్ట్రలోని షోలాపూర్ జిల్లా కుర్దువాడి రైల్వే స్టేషన్ సమీపంలో పట్టాలపై పెద్ద బండరాయిని పెట్టారు. లోకోపైలట్ 200 మీటర్ల దూరంలోనే దీన్ని గమనించి అప్రమత్తమయ్యారు. సెక్యూరిటీ గార్డులు సంఘటనా స్థలానికి వచ్చి ఈ రాయిని తొలగించారు.

☞ ఆగస్టు 1న గుల్జార్ షేక్‌గా అనే యూట్యూబర్ రైలు పట్టాలపై సైకిళ్లు, సబ్బులు, రాళ్లు, సిలిండర్‌లతో సహ పలు వస్తువులను పెట్టి వీడియో తీసి ఇంటర్నెట్‌లో అప్‌లోడ్ చేశాడు. ఈ ఘటనపై పోలీసులు దృష్టి సారించి షేక్‌ను అరెస్టు చేశారు.

భారత్‌ను అస్థిరపరచడానికి ఉగ్రవాదులు, ముస్లిం మతోన్మాదులు అనుసరించని మార్గం లేదు. ఆ దిశలో ఇప్పుడు మరో మార్గాన్ని ఎంచుకున్న సంగతి బయటపడింది. సరిహద్దులో సైనికులపై దాడులు, వివిధ ప్రాంతాల్లో బాంబులు పెట్టి మారణకాండను సృష్టించడం వరకూ చూశాం. ఇప్పుడు రైళ్లను పడగొట్టేందుకు పథకం ప్రకారం కుట్రలు ప్రారంభించారు. పలుచోట్ల పట్టాలపై కనిపించిన వస్తువులు కలకలం రేపాయి. రైల్వే సిబ్బంది అప్రమత్తంతో భారీ ప్రమాదాలు తప్పాయి. పాకిస్తాన్ కేంద్రంగా ఈ ‘రైల్ జిహాద్’ మొదలు పెట్టినట్లు నిఘా వర్గాలు గుర్తించాయి. ఇందులో ఫర్హతుల్లా ఘోరీ అనే ఉగ్రవాది ప్రమేయం బయటపడింది.




# పట్టాలెక్కిన

పట్టాలపై ఎల్‌పీజీ సిలిండర్లు, సైకిళ్లు, ఇనుప రాడ్లు, సిమెంట్ ఇటుకలను పెట్టి, రైలుకు ప్రమాదం తలపెట్టేలా దుశ్చర్యలకు పాల్పడుతున్న ఘటనలు ఇటీవల వెలుగు చూస్తున్నాయి. ఈ వరుస ఘటనలు చూస్తే ఏమనిపిస్తోంది? వీటిని కుట్రతో కూడిన విధ్వంసక ఆలోచనగా మాత్రమే చెప్పగలం. ఆ వస్తువులు యాదృచ్ఛికంగా వచ్చాయని ఎవరైనా అనుకుంటే వారిది అమాయకత్వం అనలేం. వారిని కూడా అనుమానించక తప్పదు. ప్రధాని మోదీ వందే భారత్ రైళ్లను ప్రారంభించినప్పుడు దేశంలోని పలు చోట్ల ఆ రైళ్ల మీద రాళ్లు విసిరిన ఘటనలు జరిగాయి. వారిని ప్రేరేపించినవారు ఎవరు అనే బహిరంగ రహస్యమే.

**నెల రోజుల్లో 18 ఘటనలు**

ప్రపంచంలోని అతి పెద్ద రవాణా వ్యవస్థల్లో భారతీయ రైల్వేకి ప్రముఖ స్థానం ఉంది. రైలు ప్రయాణం భద్రంగా, సురక్షితంగా, సౌకర్యంగా ఉంటుంది. ప్రతిరోజు లక్షల సంఖ్యల్లో సామాన్యుల నుంచి సంపన్నుల వరకు రైలు ప్రయాణాలు చేయడానికే ఇష్టపడతారు. కానీ ఇటీవలి ప్రమాదాలు చూస్తుంటే రైలు ఎక్కాలంటే భయపడే పరిస్థితి వచ్చింది. ఈ కుట్రపూరిత యత్నాలు ఇటీవల కాలంలో పెరిగాయని భారత రైల్వే ఆందోళన వ్యక్తంచేసింది.

సాంకేతిక లోపాలు, సిగ్నల్స్ తప్పిదాలు కొన్ని అయితే సంఘ విద్రోహులు, ఉగ్రవాదుల చర్యల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని స్పష్టంగా అర్థమైపోతోంది. నిఘా సంస్థలు ఎప్పటికప్పుడు కుట్రలను భగ్నం చేస్తున్నా ఎక్కడో అక్కడ పొరపాటు జరిగి వేల సంఖ్యల్లో ప్రయాణికులు చనిపోతున్నారు.



# జిహాద్

ఈ ఆగస్టు నుంచి ఈ తరహాలో 18 ఘటనలు వెలుగుచూశాయనీ, గత ఏడాది జూన్ నుంచి 24 ఘటనలు జరిగాయని రైల్వే నివేదిక వెల్లడించింది. అందులో ఆగస్టులో 15, సెప్టెంబర్‌లో ఇప్పటివరకు మూడుసార్లు ఇలాంటి పరిస్థితులు కనిపించాయి. ఇవి ఎక్కువగా ఉత్తరప్రదేశ్‌లోనే వెలుగు చూశాయి. ఆ తర్వాత పంజాబ్, ఝార్ఖండ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఒడిశా, తెలంగాణలో బయటపడ్డాయి.

**దేశ ఆర్థిక వ్యవస్థపై కుట్ర**

మన దేశ ఆర్థిక వ్యవస్థలో రైల్వే కూడా అత్యంత కీలకం. కానీ ప్రమాదాల భయంతో రవాణా వ్యవస్థ దెబ్బతింటుంది. బీమారంగంపై భారం పెరుగుతుంది. అత్యధిక లాభాలు ఆర్జించే రైల్వే వ్యవస్థను కుప్పకూల్చే కుట్ర ఈ ఘటనల వెనుక కనిపిస్తోంది. ఆర్థిక వ్యవస్థను దెబ్బతీయడం, ప్రజలు ఆత్మ విశ్వాసం కోల్పోయేలా చేయడం, ప్రభుత్వాన్ని బలహీన పరచాలనే కుట్ర కోణం ఇందులో ఉన్నాయి. మోదీ సర్కార్‌ను అప్రతిష్టపాలు చేసే అవసరం ఎవరికి ఉంది? అనే కోణంలో దర్యాప్తు ప్రారంభమైంది. ఇలాంటి పైశాచిక చర్యల వల్ల రైళ్లు పట్టాలు తప్పి ప్రమాదాలకు గురి కావడం వందల సంఖ్యల్లో మరణాలు, కోట్లలో ఆస్తి నష్టం వాటిల్లుతుంది. ఈ కుట్రలో పిల్లలను ఉపయోగించుకుంచుకుంటున్నారు. ఇవన్నీ ఆకతాయి చేష్టలని, వారు అమాయకులని నమ్మించడం సులువు. ఏవైనా కేసులు నమోదైతే బాలల హక్కులకు ముప్పు ఏర్పడిందని గగ్గోలు పెట్టేందుకు మన దేశంలో హక్కులు, మానవతావాద సంఘాలు ఎన్నో ఉన్నాయి.

**ఇది రైల్ జిహాద్**

అవతలి మతాలను దెబ్బతీయడానికి ఉన్మాదులు జరిపే చర్య జిహాద్. లవ్ జిహాద్, భూ జిహాద్ విన్నాం. ఇప్పుడు రైల్ జిహాద్. 2018 నుంచి ఏటా కనీసం 40 దాకా చిన్నాపెద్దా రైలు ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రతీ నెలా కనీసం మూడు చోట్ల రైళ్లు పట్టాలు తప్పుతున్నాయి. కేంద్రంలో మోదీ నాయకత్వంలో బీజేపీ ప్రభుత్వం వచ్చాక గత పదేళ్లలో ఏకంగా దాదాపు 700 ట్రెయిన్ యాక్సిడెంట్లు జరిగాయి. ఇటీవల రెండు నెలల సమయంలో రైలు ప్రమాదాల కారణంగా 17 మంది ప్రాణాలు కోల్పోయారు.

2017లో ఉత్తరప్రదేశ్‌లో జరిగిన రెండు ఘోర ప్రమాదాల్లో 150 మందికి పైగా చనిపోయారు. ఈ ప్రమాదాల వెనుక పాకిస్తాన్ ఐఎస్ఐ ప్రమేయం ఉన్నట్టు అప్పట్లో అనుమానాలొచ్చాయి. ముగ్గురిని అరెస్ట్ చేసి దర్యాప్తు చేశారు బిహార్ పోలీసులు. ఇప్పుడు కూడా ఉత్తరప్రదేశ్‌లో పట్టాలపై కుట్ర చేసి.. రైలు ప్రమాదాల్ని సృష్టించి.. ఆ విధంగా మోదీ ప్రభుత్వానికి మచ్చ తెచ్చే ప్రయత్నం జరుగుతోందని చెప్పక తప్పదు. తాజాగా కాన్పూర్ ఘటనను పరిశీలిస్తే ఈ ఘటన వెనుక జమాత్-ఏ- ఇస్లామీ హస్తమున్నట్టు యూపీ పోలీసులు సందేహిస్తున్నారు.

**ఎవరీ ఫర్హతుల్లా ఘోరీ?**

అనుమానించినట్లుగానే కుట్రకోణం అప్పుడే వెలుగులోకి వచ్చింది. రైల్ జిహాద్ వెనుక ఉన్నది ఫర్హతుల్లా ఘోరీ. ఇతడు పాకిస్తాన్‌లో ఉంటూ భారత్‌లోని స్లీపర్ సెల్స్ ద్వారా కుట్రలను అమలు చేస్తున్నాడని భారత ప్రభుత్వం గుర్తించింది. ఫర్హతుల్లా ఘోరి ఓ వీడియోలో రైలు ప్రమాదాలను అమలు చేయడం ఎలాగో వివరించి, భారత్‌లోని అనుయాయులకు పంపించాడు. రైల్వే లైన్లతో పాటు, పెట్రోలు లైన్లు, ఇతర మౌలిక సదుపాయాలను ధ్వంసం చేయడం. హిందూ నాయకులను హత మార్చడం ఈ పథకంలో భాగాలు. ప్రెషర్ కుక్కర్ల వంటి గృహోపకరణాలను ఉపయోగించి బాంబులను ఎలా సృష్టించాలో కూడా వివరిస్తూ వీడియోలు చేశాడు ఘోరీ. 2002లో అక్షరధామ్ ఆలయంపై దాడి వెనుక ఫర్హతుల్లా ఉన్నాడు. ఈ ఏడాది బెంగళూర్ లోని రామేశ్వరం కేఫ్ పేలుళ్ళ వెనుక ఇతని పాత్రను ఎన్ఐఏ గుర్తించింది. 2004లో హైదరాబాద్‌లోని టాస్క్‌ఫోర్స్ కార్యాలయంపై జరిగిన ఆత్మాహుతి దాడిలో కూడా ఫర్హతుల్లా ఘోరీ ప్రమేయం ఉన్నట్లు గుర్తించారు

ఈ జనవరి 22న అయోధ్యలో శ్రీరాముని విగ్రహ ప్రాణప్రతిష్ఠ రోజునే బెంగళూరులో బీజేపీ ఆఫీసు ముందు మోటారు సైకిల్ బాంబుపేల్చేందుకు కుట్ర పన్నాడు ఘోరీ. అది విఫలమైంది. ఆ రోజున జరగరాని ఘటన జరిగితే మన మీడియాకు అయోధ్య రామాలయం కన్నా ఇదే పెద్ద వార్త అయ్యేది.

ఫర్హతుల్లా ఘోరీని తయారు చేసింది పాకిస్తాన్ ఇంటర్-సర్వీసెస్ ఇంటెలిజెన్స్. ఇతడు 'ఇస్లామిక్ స్టేట్ ఖొరాసన్ ప్రావిన్స్-ఐఎస్‌కేపీ' అనే సంస్థను నిర్వహిస్తున్నాడు. ఆఫ్ఘన్ నుంచి భారత్ వరకూ ఉండే భూమినే ఖొరాసన్ స్టేట్ అంటారు జిహాదీలు. ఇస్లామిక్ శక్తుల అంతిమ పోరాటం ఇక్కడే.. దీనికి గజ్వాయే హిండ్ అనే పేరు పెట్టుకున్నారు. గోద్రా లాంటి ఘటనలతో దేశంలో అలజడి సృష్టించాలనే కుట్రను అమలు చేస్తున్నారు. ఫర్హతుల్లా తమ దేశంలో లేడని పాకిస్తాన్ బుకాయిస్తోంది. ఇతనికి హైదరాబాద్‌తో కూడా సంబంధాలున్నాయని తెలుస్తోంది.

**రంగంలోకి ఎన్ఐఏ**

వరుసగా రైలు ప్రమాద కుట్రలు బయటపడుతుండడంతో రైల్వే శాఖ తీవ్రంగా పరిగణిస్తున్నది. రైళ్లకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేయనున్నట్లు రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ప్రతి ఇంజన్‌కు ముందు, వెనుక, గార్డు కోచ్‌కు కెమెరాలను ఏర్పాటు చేస్తామన్నారు. మరోవైపు, రైల్వే ట్రాక్‌ల వద్ద మిగిలిపోయిన ఇంజినీరింగ్ పరికరాలు, మెటీరియల్‌ను తక్షణమే తొలగించాలని రైల్వే బోర్డు అన్ని రైల్వే జోన్ల అధికారులను ఆదేశించింది.








**- క్రాంతి,** సీనియర్ జర్నలిస్ట్

తెలంగాణలో మరోసారి సెంటిమెంట్ హీట్ అందుకుంది. ప్రజా ప్రతినిధుల భాష ప్రజలను ఏవగించుకుంటున్నారు. నాయకులు వీధిరౌడీల మాదిరిగా తిట్టుకోవడం సంప్రదాయ రాజకీయ నాయకులను, రాజయకీయవాదులకు ఆవేదన కలిగిస్తోంది. ప్రధానంగా అధికార కాంగ్రెస్‌పార్టీ నాయకులు, మొన్నటిదాకా అధికారం వెలగబెట్టిన బీఆర్ఎస్ నాయకులు.. ముఖ్యంగా ప్రజా ప్రతినిధుల తిట్లు, దూషణలు తలవంచుకునేలా ఉన్నాయి. పదేళ్ల పాటు పార్టీ ఫిరాయింపులను తీవ్రంగా ప్రోత్సహించిన బీఆర్ఎస్.. ఇప్పుడు అవే ఫిరాయింపులను కొనసాగిస్తోన్న కాంగ్రెస్ పార్టీ నేతలు అనవసర ఉద్రిక్తతలను కొనసాగిస్తున్నారు. ఈ పరిణామాలు రాజకీయాలను కలుషితం చేసేలా పరిణమిస్తున్నాయి.




# ఆ ఎమ్మెల్యేల తీరుతో

ప్రధానంగా బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, గతంలో కాంగ్రెస్‌పార్టీ నుంచి బీఆర్ఎస్‌లో చేరిన హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిల మధ్య మొదలైన మాటల యుద్ధం చినికి చినికి గాలివానలా తయారై రెండు పార్టీల మధ్య.. చివరకు రెండు రాష్ట్రాల మధ్య సమస్యగా తయారవుతోంది. బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన ఇరువురు నాయకులు బాహాటంగా తిట్టుకుంటూ.. మీడియా ముందు సవాళ్లు చేసుకుంటూ చివరకు ఒకరి ఇంటిపై మరొకరు దాడులకు దిగే స్థితికి చేరుకున్నారు. ఈ పరిణామాలు అందరికి ఆగ్రహం కలిగిస్తున్నాయి.

వాస్తవానికి బీఆర్ఎస్ పార్టీ టీఆర్ఎస్‌గా మనుగడలో ఉన్న సమయంలో.. తెలంగాణ ఉద్యమ సమయంలో రెండు రాష్ట్రాల ప్రజల మధ్య సెంటిమెంట్‌ను రగిల్చింది. ఆపార్టీ నాయకులు దాన్ని ఓ డ్రైవ్‌గా పెట్టుకొని మరీ ఉద్రిక్తతలను రెచ్చగొట్టిన సందర్భాలను చాలామంది మర్చిపోలేదు. అవే పరిస్థితులను ఇప్పుడు ఆ నాయకులే రెచ్చగొడుతున్నారు. అధికారం పోయిందన్న అక్కసుతో బీఆర్ఎస్ నాయకులే మళ్లీ సెంటిమెంట్‌ను రగులుస్తున్నారని కాంగ్రెస్ నాయకులు ఆరోపిస్తుంటే, తాము అధికారంలో ఉన్న పదేళ్ల పాటు అలాంటి ఊసే లేకుండా పాలన సాగించామని.. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీయే అలాంటి అరాచకాలను ఉసిగొల్పుతోందని బీఆర్ఎస్ పార్టీ నేతలు ఆరోపిస్తున్నారు. అంటే.. మొత్తానికి బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు రెండూ దొందూ దొందే అన్నట్లుగా ముందుకు వెళ్తున్నాయి.


కౌశిక్ రెడ్డి

ఇక, తాజాగా తెలంగాణ రాజకీయాల్లోకి ప్రవేశించిన రెచ్చగొట్టే చర్యలకు ప్రధాన కారణం పార్టీ ఫిరాయింపులు. ఆ ఫిరాయింపుల పంచాయతీయే రెండు పార్టీలూ, ఆపై రెండు రాష్ట్రాల పంచాయతీగా రూపుమార్చుకునే ప్రయత్నం చేస్తోంది. ఎమ్మెల్యే, ఎంపీ పదవుల్లో ఉన్న రాజకీయ నేతలు తమ ఇష్టానుసారం పార్టీ ఫిరాయింపులకు పాల్పడుతూనే ఉన్నారు. రాజ్యాంగంలో మార్పులు తెచ్చినా.. చట్టాలను కఠినతరం చేసినా... దాదాపుగా అన్ని పార్టీల్లోనూ ఫిరాయింపులు కొనసాగుతున్నాయి. అనైతిక చర్యలకు ప్రోత్సహిస్తున్నాయి. ప్రజలందరికీ చట్టాలు చేసే నేతలే ఈ రకమైన చట్ట వ్యతిరేకమైన చర్యలకు ఒడిగట్టడం సమాజమే సిగ్గుపడేలా చేస్తోంది.

గడిచిన పదేళ్లలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ఒకరకంగా ప్రతిపక్షం అనేదే లేకుండా చేసేందుకు తీవ్రంగా ప్రయత్నాలు చేసింది. దొరికిన వాళ్లను దొరికినట్లు బందెలదొడ్లోకి తోలినట్లు తోలింది. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారం లోకివచ్చిన తర్వాత ఆ పార్టీ తానేమీ తక్కువ తినలేదన్నట్లు వ్యవహరిస్తూ, బీఆర్ఎస్ మొదలుపెట్టిన ఫిరాయింపుల వ్యవహారాన్ని కొనసాగిస్తోంది. అంతేకాదు.. ఆ పార్టీ నుంచి ఫిరాయించిన వాళ్లతోనే అదే పార్టీపై విమర్శలు చేయిస్తోంది. అయితే, ఈ అడ్డగోలు ఫిరాయింపులకు ఎక్కడో ఒకచోట అడ్డుకట్ట వేయకపోతే రాజ్యాంగ స్ఫూర్తి దెబ్బతినే ప్రమాదం ఉందని రాజకీయ విశ్లేషకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గడిచిన డిసెంబర్‌లో తెలంగాణలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున ఎమ్మెల్యేగా గెలిచిన దానం నాగేందర్, ఆ తరువాత లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున పోటీ చేశారు. పార్టీ ఫిరాయింపు అని స్పష్టంగా తెలుస్తూనే ఉన్నా.. ఆయనపై అసెంబ్లీ స్పీకర్.. వేటు వేయకపోవడం వివాదాస్పదంగా మారింది. అలాగే, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావులు కూడా ఫిరాయింపులకు పాల్పడ్డారని వారిపై వేటు వేయాలన్న బీఆర్ఎస్ విజ్ఞప్తిపై స్పీకర్ అంతగా దృష్టిపెట్టలేదు.

ఇక, సీనియర్ నేత ఎర్రబెల్లి దయాకర్ రావు పార్టీ ఫిరాయింపుపై ప్రస్తుత ముఖ్యమంత్రి, అప్పటి టీడీపీ నేత రేవంత్‌రెడ్డి హైకోర్టులో పిటిషన్ వేసినా సాంకేతిక కారణాలతో కేసు వీగిపోయింది. తాజా కేసులో కూడా ప్రభుత్వ న్యాయవాది సుదర్శన్ రెడ్డి సాంకేతిక అంశాలను ప్రస్తావించినా కొట్టివేసేందుకు న్యాయమూర్తి అంగీకరించకపోవడం గమనార్హం.



# తలవంపులు

అసెంబ్లీ వ్యవహారాలకు సంబంధించి స్పీకర్‌దే అంతిమ నిర్ణయమని సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పును కూడా ఆయన ప్రస్తావించారు. అయినా ఫలితం లేకపోయింది. ఒక్కోసారి సభ్యులు రాజీనామాలు చేసినా స్పీకర్లు వాటిని రాజకీయ కారణాలతో పెండింగులో ఉంచిన ఘట్టాలు ఉమ్మడి ఏపీలో జరిగాయి.

ప్రస్తుతం , రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పదేళ్ల పాటు ఈ ఫిరాయింపు సమస్యను భరించింది. కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రభుత్వంపై ఫిరాయింపుల అంశంపై తీవ్ర విమర్శలు చేసింది. కేసిఆర్ వ్యూహాత్మకంగా ఆయా శాసనసభ పక్షాలను మొదట టీఆర్ఎస్, ఆ తరువాత బీఆర్ఎస్ విలీనం చేసుకుంటున్నట్టు ప్రకటించారు. నిజానికి అది కూడా అనైతికమే. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా సరిగ్గా ఇదే వ్యూహంతో వెళ్లాలని అనుకుంది కానీ.. అవసరమైనంత మందిని తనవైపు తిప్పుకోలేక పోయింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మొత్తం 38 మందిలో పది మంది మాత్రమే కాంగ్రెస్‌లో చేరారు. సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా వీరికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపక్షాన్ని ఖతం చేయాలని ఇరు పక్షాలూ పోటాపోటీగా ప్రయత్నిస్తున్నాయి. బీఆర్ఎస్‌ను బలహీన పరిచే లక్ష్యంతోనే ప్రస్తుత సీఎం ఆ పార్టీ ఎమ్మెల్యేలను ప్రలోభ పెడుతున్నారన్న విమర్శలు ఇప్పుడు వస్తున్నాయి. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి పీఏసీ చైర్మన్ పదవి కట్టబెట్టడం ఇందులో భాగమనే అనుకోవాలి. అయితే తనకు ఎవరూ కాంగ్రెస్ కండువా కప్పలేదని గాంధీ చెప్పడం అతని నిజాయతీని ప్రశ్నిస్తోంది. బీఆర్ఎస్ శాసనసభ పక్షం నేత కేసీఆర్ లేఖకు అనుగుణంగా పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్‌ను నియమించాల్సి ఉండగా కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన గాంధీకి పదవి కట్టబెట్టారు. హరీష్ రావును పీఏసీ చైర్మన్ చేయాలని ప్రతిపాదిస్తే... కనీసం ఆయనను సభ్యుడిగా కూడా చేయలేదు. గతంలో కేసీఆర్ టీడీపీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు మంత్రి పదవి ఇచ్చి విమర్శల పాలయ్యారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, కాంగ్రెస్ లో చేరిన గాంధీల మధ్య వివాదం మరో ట్విస్ట్. పోలీసులు కౌశిక్ ను హౌస్ అరెస్టు చేసి, గాంధీని చేయకపోవడం, ఆ తర్వాత ఆయన కౌశిక్ ఇంటిపైకి అనుచరులతో కలిసి దాడి చేయడం వంటివి జరిగాయి. ఇందులో పోలీసుల వివక్ష స్పష్టంగా కనిపిస్తుంది .




అరికెపూడి గాంధీ

పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన వాళ్ల అనర్హత ఓ అంశం అయితే, వాళ్ల వ్యవహారశైలి ప్రజల్లో చర్చను లేవనెత్తుతోంది. సాక్షాత్తూ ప్రజలు ఎన్నుకున్నవారే పరస్పరం దాడులు చేసుకుంటూ రౌడీలకు ఆదర్శంగా నిలుస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి. కౌశిక్ ఓ బ్రోకర్ అని.. దమ్ముంటే బయటికి రా అంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటికి వెళ్లి మరీ సవాల్ చేశారు అరికెపూడి గాంధీ. ఈ నేపథ్యంలోనే కౌశిక్ ఇంటిపై కార్యకర్తలు, అనుచరులు టమోటాలు, గుడ్లతో దాడి చేశారు. దీంతో గాంధీతో పాటు పలువురు అనుచరులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరోవైపు తనను హత్య చేయడానికి ఇంటికి వచ్చారని, బీఆర్ఎస్ పార్టీ తడాఖా చూపిస్తామని పాడి కౌశిక్ రెడ్డి హెచ్చరించారు. దీంతో రాష్ట్ర రాజకీయ వాతావరణం వేడెక్కింది

వారి తీరును ప్రత్యక్షంగా టీవీల్లో చూసిన ప్రజలు ఎమ్మెల్యేల ప్రవర్తన, మాటలు, చేష్టలను ప్రజలు ఏవగించుకుంటున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి. ఈ రెచ్చగొట్టే వ్యాఖ్యలతో, చేష్టలతో ఎమ్మెల్యేలకు ఏమీ కాదని, మధ్యలో కార్యకర్తలు బలయ్యే ప్రమాదం ఉందన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. అసలు వీళ్లు వ్యక్తిగత దూషణలతో ప్రజలకు ఏం చెప్పాలనుకున్నారని ప్రశ్నలు వినిపిస్తున్నాయి ఫలితంగా హైదరాబాద్ రౌడీ రాజకీయాలకు అడ్డాగా మారిందన్న భయం. హైదరాబాద్ నగరంలో శాంతిభద్రతలు అదుపు తప్పే ప్రమాదం ఉందన్న ఆందోళన నెలకొంది.

**సుజాత గోపగోని**
**సీనియర్ జర్నలిస్ట్, 6302164068**





# విపత్తులతో రాష్ట్రం విలవిల

ఆంధ్రప్రదేశ్‌ను విపత్తులు చుట్టు ముడుతున్నాయి. పది రోజుల వ్యవధిలో విజయవాడను, ఆ వెంటనే గోదావరిజిల్లాలను వరదలు ముంచెత్తాయి. ఆగస్టు 29న బంగాళాఖాతంలో వాయుగుండం ప్రభావంతో కృష్ణానది, దాని ఉపనదులు పొంగి ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాలు నీటమునిగి అపారనష్టం వాటిల్లింది.వాగులు, నదుల నిర్వహణలో నిర్లక్ష్యం, ఆక్రమణలు, పూడికలు తీయకపోవడం, డ్రెయిన్లు క్రమబద్ధీకరించకపోవడం వంటివి వాగులు ఊళ్లను ముంచేయడానికి కారణం. ఏడాదికో రెండేళ్లకో ఇలా వరదలు ముంచెత్తడం సాధారణ మైంది. దీనివల్ల భారీగా పంటనష్టం, ఆస్తి, ప్రాణనష్టాలు సంభవించి ప్రజలను పేదరికంలోకి నెట్టివేస్తున్నాయి.

ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాలలో రెండు రోజుల వ్యవధిలో 50 సెంటీమీటర్ల వర్షం కురిసింది. కృష్ణ, బుడమేరు నీరు విజయవాడ నగరాన్ని చుట్టుముట్టాయి. అంతలోనే బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్రవాయుగుండం గోదావరి, ఉమ్మడి విశాఖ జిల్లాలకు వరద తీవ్రనష్టాన్ని మిగిల్చింది. ఏలేరు వరదతో కాకినాడ జిల్లాలో 8 మండలాల్లోని 64 గ్రామాలు నీటమునిగాయి. మౌలిక సదుపాయాలకు నష్టం జరిగింది. పంటలు నీళ్లలో మునిగి రైతులు కుదేలయ్యారు. ఆస్తి, ప్రాణ నష్టంతోపాటు తినడానికి తిండి, తాగటానికి నీళ్లు లేక ముంపుప్రాంత ప్రజలు తీవ్ర క్షోభ అనుభవించారు. రాష్ట్రంలో వరద నష్టం రూ.6,880 కోట్లుగా ప్రభుత్వం ప్రాథమిక అంచనా వేసింది. ఏలేరు వరద ముంపు నష్టం ఇంకా అంచనాకు రాలేదు. ఎన్యుమరేషన్ పూర్తయితే పూర్తి నష్టం విలువ తెలుస్తుంది. ఒక్క విజయవాడ నగరంలోనే 32 వార్డులు, దాని పక్కనే 2 గ్రామాలతో పాటు 10.63లక్షల మంది తీవ్రంగా ప్రభావితులయ్యారు. ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లోని 108 మండలాలు, 337 గ్రామాలపై ప్రభావం పడింది. 246 పునరావాస కేంద్రాలు ఏర్పాటుచేసి 50వేల మందిని



తరలించారు. లక్షన్నర మందికి అత్యవసర వైద్యసేవలు అందించారు. వరదలకు 3 లక్షల మంది రైతులకు చెందిన 2.06 లక్షల హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నాయి. 19,686 హెక్టార్లలో ఉద్యానపంటలు దెబ్బతిన్నాయి. 4వేల కి.మీ. పరిధిలో రహదారులు ధ్వంసమయ్యాయి. రూ.వేల కోట్ల నష్టం వాటిల్లింది. వరద పీడిత ప్రాంతాల్లో ప్రాథమిక అంచనాల ప్రకారం రూ. 6,880 కోట్ల నష్టం వాటిల్లిందని కేంద్ర బృందానికి రాష్ట్ర ప్రభుత్వం నివేదిక అందచేసింది. సమగ్ర నష్టాన్ని అంచనా వేసేందుకు సర్వే జరుగుతోందని, అది పూర్తయ్యాక మొత్తం నష్టం విలువ అపారంగా ఉండే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది.

**కృష్ణానది, బుడమేరు వల్ల వచ్చిన నష్టం**

దెబ్బతిన్న ఇరిగేషన్ ఆస్తులు రూ.730 కోట్లు, ఎన్టీఆర్ జిల్లాలో బాధిత రైతులు 49,342, ఉద్యానశాఖకు నష్టం 5,227 హెక్టార్లు, ఆయిల్‌పామ్‌కరూ 21.73 కోట్లు, పశు సంవర్ధకశాఖకు రూ.69.41 లక్షలు నష్టం సంభవించింది. కృష్ణానదికి రికార్డు స్థాయి వరద వల్ల చేపట్టాల్సిన పునరుద్ధరణ పనుల అంచనా రూ.635 కోట్ల ఖర్చు, బుడమేరు గండ్లు రూ.36.98 కోట్లు, మున్నేరు నష్టం రూ.53.27 కోట్లు, దెబ్బతిన్న రహదారులు 690 కిలోమీటర్లు రోడ్ల పునరుద్ధరణ అంచనా రూ.189 కోట్లు, తాగునీటి పథకాలకు నష్టం రూ.114 కోట్లు అయింది. ఇప్పటికి జరిగిన సర్వే ప్రకారం వ్యవసాయ రంగానికి రూ.5 వేల కోట్ల నష్టం జరిగిందని అంచనా. 53,399 ఇళ్లు, 36 వేల 2 వీలర్స్, 2 వేల కార్లు ఇతర వాహనాలు నీళ్లల్లో ఉన్నాయి. 33,508 వాహనాలు రకరకాలుగా దెబ్బతిన్నాయి. 26,545 టీవీలు, ఫ్రిజ్‌లు 31 వేలకు పైగా, వాషింగ్ మెషిన్లు 20 వేలకు పైగా పాడైపోయాయి.

**దుస్తులు, గృహోపకరణాలు వరదపాలు**

బుడమేరు వరద ప్రభావం ప్రధానంగా విజయవాడ నగరంపైనే చూపింది. సింగ్‌నగర్, కృష్ణాహోటల్ సెంటర్, వాంబేకాలనీ, న్యూ రాజరాజేశ్వరిపేట, పాయకాపురం, ప్రశాంతినగర్, సుందరయ్యనగర్, కండ్రిక,రాజీవ్‌నగర్, జక్కంపూడి కాలనీ, అంబాపురం తదితర ప్రాంతవాసులు జలదిగ్బంధంలో చిక్కుకున్నారు. వారి ఇళ్లు, డాబాలు పాక్షికంగా లేదా పూర్తిగా దెబ్బతినడంతో పాటు కట్టుబట్టలతో నిరాశ్రయిలయ్యారు. ఆహారం, మంచినీరు లేక అలమటించిపోయారు. ఇంట్లోని సామాగ్రి నాశనమైంది. దుస్తుల నుంచి గృహోప కరణాలు నీట మునిగిపోయాయి. వంట సామాన్లు, గ్యాస్ స్టౌలు నీటితో నిండిపోయాయి. పిల్లల పుస్తకాలు, సర్టిఫికెట్లు వరద నీటిపాలయ్యాయి. దీనికితోడు ద్విచక్ర వాహనాలు వరద నీటిలో కొట్టుకుపోయాయి. లేదంటే బురదలో కూరుకు పోయాయి. అవి ఎక్కడున్నాయో వెతుక్కోవాల్సిన పరిస్థితి. కన్పించకుండా ప్రతి మధ్య తరగతి వర్గాలకు చెందిన ఒక్కో ఇంటికి కనీసం లక్ష రూపాయల నుంచి రూ.2లక్షల వరకు ఆర్థికంగా నష్టం చేకూరే అవకాశముంది.

**ఆటో కార్మికులకు కోలుకోలేని దెబ్బ**

ఆటో కార్మికులపై వరద ప్రభావం తీవ్రంగా ఉంది. విజయవాడ నగరంలో 6 వేల ఆటోలు నడుస్తున్నాయి. అధిక శాతం సింగ్‌నగర్, వాంబేకాలనీ, కండ్రిక పరిసర ప్రాంతాలకు చెందిన డ్రైవర్లున్నారు. వరదలతో ఇళ్లు, రోడ్లు దగ్గర నిలిపిన ఆటోలు రోజుల తరబడి నీట మునిగాయి. వరద ఉధృతితో చాలా ఆటోలు కిలోమీటర్ల కొద్దీ కొట్టుకుపోయాయి. పది రోజుల నుంచి ఆటో

కార్మికులకు ఉపాధి లేకుండా పోయింది. అరకొర ఆహారంతోనే వారు జీవిస్తున్నారు. ఆటోలను అద్దెకు తీసుకుని నడుపుతున్న డ్రైవర్లు తీవ్రంగా నష్టపోయారు. చాలా ఆటోలు ఇన్సూరెన్స్ సౌకర్యం లేకుండా ఉన్నాయి. వాటి పరిస్థితేమిటనేదీ అర్థం కావడం లేదు. భవననిర్మాణ యజమానులకూ నష్టం వాటిల్లింది. నిర్మాణంలో ఉన్న భవనాలు పది రోజులపాటు వరదనీటిలోనే ఉండటంతో పాక్షికంగా దెబ్బతిన్నాయి. వరదలతో చిన్నపరిశ్రమలు చికితిపోయాయి. వరదలతో యంత్రాలు నీటమునిగి దెబ్బతిన్నాయి. సింగ్‌నగర్ పరిసర ప్రాంతాల్లో చిన్న పరిశ్రమలపై చాలామంది ఆధారపడి జీవిస్తుంటారు. దీనివల్ల యజమానులకు ఆర్థికంగా నష్టంరాగా, కూలీల జీవనోపాధికి గండిపడింది. సింగ్‌నగర్ పరిసర ప్రాంతాల్లో దుకాణాలు, ఫ్యాన్సీ షాపులు నడుపుకునే వారికీ నష్టం వాటిల్లింది.

**బుడమేరు ఆధునీకరణ చేపట్టాలి**

బుడమేరు ఆధునీకరణ జరిగితేనే వరద నీరు విజయవాడ, సమీప గ్రామాలకు రక్షణ ఉంటుంది. ఇందుకు తగిన కార్యాచరణ చేపట్టాలి. 50 వేల క్యూసెక్కుల వరద నీరు వచ్చినా బుడమేరు పరివాహ ప్రాంతాలు ముంపుకు గురికాకుండా ఉండాలంటే బుడమేరుకు మళ్లింపు కాలువ, పోలవరం కుడికాలువలను 37,500 క్యూసెక్కుల ప్రవాహ సామర్థ్యానికి తగ్గట్లుగా విస్తరించాలి. 160 కి.మీ.పొడవైన బుడమేరు ఆధునీకరణకోసం రూపొందించిన విధంగా 'మొదటి రీచ్‌లో 62 మీటర్ల వెడల్పు 4.063 నుంచి 4,761 మీటర్ల లోతు తోను, రెండో రీచ్లో 110 మీటర్ల వెడల్పు 2.584 నుంచి 4.802 మీటర్ల వరకు లోతు, మూడో రీచ్లో 180 మీటర్ల వెడల్పు 2. 620 మీటర్ల లోతుతో వరద కాలువను కొల్లేరు సరస్సు వరకు విస్తరించాలి. లేదంటే నూతన నమూనాను రూపొందించాలి. ఆక్రమణలు తొలగించాలి. ఇవన్నీ చేపడితే బుడమేరు వరద ముంపు తొలగిపోతుంది.

**ఏలేరు ముంపు**

ఏలేరు రిజర్వాయర్‌కు ఈ నెల 8న ఒకేసారి 47వేల క్యూసెక్కుల వరదనీరు రావడంతో దిగువకు వదిలేశారు. దాంతో వరద కాలువలు పోటెత్తి ఎక్కడికక్కడ గండ్లు పడి తీవ్ర నష్టంవాటిల్లింది. దీంతో కాకినాడ జిల్లాలో 8 మండలాల్లో 42 గ్రామాలు వరదలో చిక్కుకుని విలవిల్లాడాయి. 75 వేల ఎకరాలకు పైగా పంట పొలాలు నిండా మునిగాయి. పిఠాపురం, గొల్లప్రోలు, ఏలేశ్వరం, కిర్లంపూడి, పెద్దాపురం, ప్రత్తిపాడు, కొత్తపల్లి, సామర్లకోట మండలాల్లో వరద ముంపు భారీగా ఉంది. అనేక ప్రధాన రహదారులపై నీళ్లు పొంగుతూ ప్రవహించడంతో ఎక్కడికక్కడ రాకపోకలు నిలిచిపోయాయి. ప్రత్తిపాడు,కిర్లంపూడి, పెద్దాపురం,




సామర్లకోట, పిఠాపురం మండలాల ప్రధాన రహదారులపై వరద నీరు ప్రవహిస్తుండడంతో తాత్కాలికంగా మూసివేశారు. ముంపు గ్రామాలు విద్యుత్ లేక అంధకారంలో ఉన్నాయి. ప్రాథమిక నష్టం సుమారు 300 కోట్లుగా అంచనా వేశారు. గత 36 సంవత్సరాల కాలంలో ఏలేరు, సుద్దగడ్డ కాలువలకు 53సార్లు వరదలు సంభవించగా ఒక్క పిఠాపురం నియోజకవర్గంలోనే రైతులు రూ.1150 కోట్లు విలువైన పంటలను కోల్పోయారు. రివర్స్ టెండరింగ్ పేరుతో నిలిపివేసిన ఏలేరు ఆధునీకరణ ఫేజ్-1, 2 పనులను పూర్తిచేయాలి.


రాష్ట్రంలో ఏటా ఇటువంటి విపత్తులు సంభవిస్తున్నాయి. బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాన్లు, వాయుగుండాల ప్రభావంతో లక్షలాది హెక్టార్లలో పంటనష్టం జరుగుతోంది. లక్షల మంది ప్రజలు ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రభావితం అవుతున్నారు. తుఫాన్లు/వాయుగుండాలతో దేశంలో ఎక్కువ ప్రభావితమైన రాష్ట్రాల్లో ఏపీ నిలిచింది. వరదల విపత్తులతో నీటమునక, పంటనష్టం, ఇతరత్రా అతలాకుతలమైన రాష్ట్రాల్లో ఏపీ ఆరో స్థానంలో ఉంది. దేశంలో విపత్తులపై 1996 నుంచి 2022 వరకు నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ (ఎన్ఆర్ఎస్సీ) చేపట్టిన అధ్యయనం ప్రకారం ఈ మధ్యకాలంలో ఏపీలో 7.92 లక్షల హెక్టార్లు నీట మునిగింది. రాష్ట్రంలో భూవిస్తీర్ణం 1.6 లక్షల హెక్టార్లు కాగా దాంట్లో 4.92 శాతం వరదల్లో చిక్కుకుంది. రాష్ట్రంలో వరదలకు ఎక్కువగా ప్రభావితమైనది నెల్లూరు జిల్లా కాగా ఆ తరువాత బాపట్ల. నెల్లూరులో 1,44,317 హెక్టార్లు, బాపట్లలో 1,11,637, తిరుపతి 83,151, ప్రకాశం 60,207, గుంటూరు 48,973, శ్రీకాకుళం 39,114, నంద్యాల 33,035, ఏలూరు 29,809, కృష్ణా29,582, పశ్చిమ గోదావరిలో 27,397, తూర్పు గోదావరిలో 21,322, కాకినాడ 18,983, అనకాపల్లి 17,631, అల్లూరిజిల్లా 16,661, పల్నాడు 12,630, ఎన్టీఆర్ జిల్లా 11,021 హెక్టార్లు వరదల్లో చిక్కుకున్నాయి. మిగిలిన జిల్లాలో 10 వేల హెక్టార్లకంటే తక్కువగా నీటమునిగింది. దేశంలో ఏటావచ్చే వరదల్లో 30శాతం గోదావరి, కృష్ణా నదుల నుంచే వస్తున్నాయి.

**దుర్భర పరిస్థితుల్లో 44 శాతం భూభాగం**

రాష్ట్రంలో ప్రధానంగా తుఫాన్ల ప్రభావంతో ఎక్కువగా వరదలు సంభవిస్తు న్నాయి. ఈ ప్రభావంతో 44శాతం భూభాగం దుర్భల పరిస్థితులను ఎదుర్కొం టోంది. తుఫాన్‌వల్ల భారీగా దెబ్బతిన్న ప్రాంతంగా దేశంలోనే రాష్ట్రం ప్రథమస్థానంలో ఉంది. 2010లో లైలా, 2012లో నీలం, 2014లో హుద్‌హుద్, 2018లో తితిలీ తుఫాన్ల ప్రభావంతో రాష్ట్రంలో అనేక ప్రాంతాలు అతలాకుతలమయ్యాయి. అంతకుముందు 1996లో తుఫాన్ కోనసీమను తీవ్రంగా దెబ్బతీసింది. తాజాగా ఆగస్టు 29న బంగాళాఖాతంలో వాయుగుండం ప్రభావంతో విజయవాడ నగరాన్ని వరద చుట్టుముట్టింది. బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్రవాయుగుండం ప్రభావంతో గోదావరి, ఉమ్మడి విశాఖ జిల్లాకు వరద తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. ఏటా నదులనుంచి వరదలు లేదా తుఫాన్‌ల ప్రభావంతో ఏపీ అతలాకుతలమవుతోందని ఈ అధ్యయనం వెల్లడించింది. ఈ నేపథ్యంలో విపత్తులను ఎదుర్కొనేందుకు బృహత్తర ప్రణాళికలు రూపొందించాల్సిన అవసరం ఉంది. నదులు ప్రవహించే ప్రాంతాల్లో ఆక్రమణలు తొలగించడం, నగరాల్లో డ్రైనేజీ వ్యవస్థను పటిష్ఠంచేయడం, తీర ప్రాంతాల్లో మడఅడవులు, తాటితోపులు, సరుగుడు వనాలు పెంపు వంటివి చేపట్టాలి.



**తురగా నాగభూషణం**
సీనియర్ జర్నలిస్ట్



41

# శూర్పణఖా నాసికాచ్ఛేదం క్షుద్ర రాజకీయాలకు గుణపాఠం

'నా పేరు విను శూర్పణఖ యండ్రు తెలియ
నీ రూపురేఖలన్నియు సరిజాతి
కూరిమి నీకు నాకును దగునంచు
కామించి వచ్చితి గదు నొప్పురూపు
గామించినప్పుడే కైకొన నేర్తు'

చిత్రకూటం నుండి సీతా రామలక్ష్మణులు బయలుదేరి అత్రిశరభంగ సుతీక్షణ అగస్త్యాది మహర్షుల ఆశ్రమాలు సందర్శించారు. అరణ్య వాసంలో అప్పుడే పదిసంవత్సరాలు గడిచి పోయాయి. రామలక్ష్మణులు ఆ సమయంలోనే విరాధ వధ కావించారు. రాక్షసులబారి నుండి రక్షిస్తానని మునులకు రాముడు మాట ఇచ్చాడు. జటాయువు పరిచయం అయినాడు. అగస్త్యుని సూచనతో పంచ వటిలో ఆశ్రమాన్ని నిర్మించుకుని ముగ్గురూ అక్కడ ఉన్నారు. అప్పుడు వచ్చింది శూర్పణఖ. రావణా సురుని చెల్లెలు. అధికార రాజకీయాలకు అతీతంగా, ధార్మిక సంరక్షణ దీక్షలో ఉన్న రాముణ్ణి మోహించింది శూర్పణఖ. తనను వరించమంది. నీ కోరికలు తీరుస్తానంది. 'కామరూపిణిని' అంది. ఏ రూపం అయినా ధరిస్తానంది. ఏది కోరితే అది నీకు ఇస్తాను అంది-రాజకీయ పార్టీలు చెప్పేది మాత్రం ఇది కాదూ?

రాముడికీ, శూర్పణఖకూ జత కుదురుతుందా? శ్రీరాముడు సుందరవదనుడు. శూర్పణఖ వికృతా నన. శ్రీరాముడిది సింహం నడుము. శూర్పణఖది బాన కడుపు. శ్రీరాముడు విశాలాక్షుడు. శూర్పణఖ విరూపాక్షి. శ్రీరాముడిది ప్రియమయిన రూపం. శూర్పణఖది భయంకర రూపం. శ్రీరాముడిది మేఘ గంభీర స్వరం. శూర్పణఖ క్రూరాత్మ వృద్ధ రాక్షసి. దురాచారిణీ, స్వైరిణి. రాముడు సదాచారి, సుశీలుడు. రాముణ్ణి చూస్తే ప్రేమ పుడుతుంది. శూర్పణఖను చూస్తే అసహ్యంవేస్తుంది. రాముడు ధర్మపాశ బద్ధుడు. శూర్పణఖ కామమోహిత, పరవశ.


అటువంటి శూర్పణఖ రాముణ్ణి "నాకు తాళి కట్టవా" అంటుంది. ఇది శూర్పణఖ మనస్తత్వం. వికృతమయిన ఆలోచన. తనకు కాలం చెల్లి పోయిం దని లేదు. తాను వికృతంగా ఉన్నానని లేదు. ఇంకా భోగాలు కావాలి. అధికారం కావాలి. అందుకు రాముడి వంటి అందమయిన సాధనం కావాలి. ఆ రాముడు తన అధీనంలో ఉండాలి. రాముడు సీతను వదలిపెట్టాలి. తన కామదాహాన్ని తీర్చే పనిముట్టుగా ఉండాలి. ఇది శూర్పణఖ దృష్టి. దేశంలోనే ధార్మిక సాంస్కృతిక సంస్థల పట్ల రాజకీయ వాదులకుండే దృష్టి.

ఎట్లా కుదురుతుంది ఇది? రాముడేమన్నాడు? "నేను సీతాదేవికి తాళికట్టాను. ఒక సిద్ధాంతానికి ముడివడి ఉన్నాను. అది నాకు మంచిదని తోస్తున్నది. నాకు నీ అధికారం అక్కరలేదు. నీ అంగరక్షలు అక్కర లేదు, నీ సుఖభోగాలు అక్కరలేదు. నన్ను ఇలా అరణ్యంలో ఉండనీ. ఋషిమునిజనుల ఆశీ ర్వాదంతో పనిచేస్తున్నాను. వారికి అండగా ఉంటానని మాట ఇచ్చాను. వారు నిర్వచించిన మేరకు ధర్మాన్ని పరిరక్షిస్తానని కంకణం కట్టుకొని ఉన్నాను. నేను నీతో రావటం ఏమిటి? నీకు నాకు పొత్తు ఎలా కుదురుతుంది? కటకట నీవు, నేను జత కట్టడం సంభవమా? ఛీ ఫో'' అన్నాడు. శూర్పణఖ వ్యామోహంలో పడతాడా? రాముడు ధర్మనిగ్రహుడు. శూర్పణఖ మండిపోయింది. సీత మీద పడింది.

రాముడి ముందు శూర్పణఖ ఎంత? రాముడు తల్చుకుంటే ఈ శూర్పణఖలు ఎందరు అయితే మాత్రం లెక్కా? రాముడిదాకా ఎందుకు? లక్ష్మణ స్వామే అగ్రహోదగ్రుడై శూర్పణఖ చెవులు ముక్కులు కోసి ఇక పోయిరా అన్నాడు. ఖరదూషణాదులను తీసుకొని వచ్చింది శూర్పణఖ. వారికి మాత్రం దిక్కా మొక్కా? 14 వేల మంది అని పేరు. పది క్షణాలు పట్టలేదు రాముడికి. మసిచేసి పారేశాడు. పాపం, పనిగట్టుకొని వచ్చారు, ఎక్కడో మారుమూల తన పనిలో తాను మునిగి ఉన్నవాడిమీదికి! అధికార మదాంధత అలా అనిపిస్తుంది.

రాముడిది ఒక్కటే దృష్టి. రాజ్యం అక్కరలేదని తాను అడవిలో ఉంటున్నాడు. మునీశ్వరులకు మాట ఇచ్చాడు. ధర్మాన్ని రక్షిస్తానన్నాడు. ఆ పని చేస్తాడు. వ్యామోహాలు రాముణ్ణి ఏమీ చేయలేవు.

**– వైశంపాయన జాగృతి 14.11.1981**




# ఆదర్శ గురుశిష్యులు పరాశర- మైత్రేయ

ఆధ్యాత్మికం

త్రికాలజ్ఞుడు పరాశర మహర్షి ప్రియశిష్యుడు మైత్రేయుడు. న్యాయ, ధర్మకోవిదు డు. సకల శాస్త్రాలు, వేదాలు,జ్ఞానం, ధర్మం అధ్యయనం పట్ల ఆసక్తి కలిగిన ఆయన పరాశర మహర్షిని ఆశ్రయించాడు. అప్పటికే తన వద్ద అనేకమంది శిష్యులు ఉన్నప్పటికీ మైత్రేయుడి విద్యాతృష్ణ, గ్రహణశక్తిని గ్రహించిన మహర్షి ఆతనిని శిష్యునిగా స్వీకరించాడు. సదా పన్నెండేళ్ల బాలుడిలా గోచరించే మైత్రేయుడికి, ఆ మహర్షి తనకున్న విజ్ఞానమంతటిని ప్రసాదించాడు. తనను మించినవాడిగా చేశానన్న తృప్తితో 'నీవు సమస్త విద్యలను అభ్యసించావు. నీకు నేర్పించ వలసిన విద్యలు ఇంకలేవు' అని ఆశీర్వదించాడు. అయితే అంతటితో సంతప్తి చెందని మైత్రేయుడు 'సృష్టి పరిణామం, జీవులు మోక్షసాధనకు సులభమైన మార్గం, యోగం- వైరాగ్యం- తపస్సులలో ఉత్తమ వైదిక కర్మల ఫలం దక్క డానికి మార్గం ఏమిటి?'వంటి అంశాలను తెలుసుకో కోరుతున్నానని బదులిచ్చాడు. శిష్యుడి జిజ్ఞాసకు అబ్బురపడిన మహర్షి, 'ఈ సమస్త

# సంజయ రాయబారం : తిక్కన చమత్కారం

41




రాజకీయాలలో రాయబారాలకు గల స్థానము ఈనాడే కాదు, ఏనాటి నుంచో ప్రముఖమైనది. ఇరుపక్షాల వారికి అభిప్రాయభేదములేర్పడి, అవి సంకుల సమరానికి దారితీయ పరిస్థితులేర్పడినప్పుడు ఆ ప్రమాద పరిస్థితిని తప్పించడానికి ఇవి ఎంతో తోడ్పడాయి. అందుకు ఆ రాయబారాలు నడిపిన వారి సమయస్ఫూర్తి సమ్యక్ జ్ఞానములపై ఆ ఫలితములు మరింత ఆధారపడి ఉంటాయి.

ఈ దృష్టితో పరిశీలించినపుడు, మహాకవి తిక్కన నడిపించిన రాయబారాలు రెండూ... సంజయ రాయబారం, శ్రీకృష్ణ రాయబారం కూడా రాజకీయ చతురతకు రమణీయ ప్రతిబింబములు. అందులో మొదట సాగిన సంజయ రాయబారమునకు తిక్కన అవలంబించిన చాతుర్యము రాజకీయ విజ్ఞులకు వరవడిగా కలకాలము నిలువగలదు.

సంజయ రాయబారం పఠించునపుడు పఠితల మనోఫలకమునందొక అపూర్వ నాటక ప్రదర్శనము గోచరించునని దానిని రచించిన తిక్కన ప్రతిభా విశేషములను గురించి వేరే వివరించుట అనవసరము. నేటి పారిభాషిక పద జాలంలో చెప్పాలంటే గొప్ప అనుభవజ్ఞుడైన దర్శకుని చేతిలో రూపొందిన నిర్దుష్టమైన చలనచిత్రమువలె భాసించినది ఆ ఘట్టము.

నిండు పేరోలగంలో ఉన్న ధృతరాష్ట్ర మహారాజు, రాయబారిగా పంపే సంజయునితో చెప్పవలసిన మాటలు చెప్పి కడసారి సూచనగా 'నెయ్యము పాటించి, అలుకలెల్ల తీరునట్లు ఆ యమనందనుండు కయ్యమను తలపు కూడ మనస్సులోనికి రానీయని విధమున, తియ్యగా మాట్లాడి, శాంతి ప్రకారంబునం గార్యంబునడపి రమ్ము' అని పంపాడు. ఆ వెళ్లడం రథం మీద వెళ్లమన్నాడు. తమ అర్హతకి తగిన విధంగా రాయబారి ఉండడం సహజం కదా!

ఆ రాజు మాటలు అక్షరాలా పాటించాడు రాయబారి సంజయుడు. అంతేకాదు, ఆ రాజు చెప్పని మాటలు కూడా సమయోచితంగా మాట్లాడి తన పాత్రను అద్భుతంగా నిర్వహించాడు.

ఉపప్లావ్యానికి వచ్చిన సంజయుడు తిన్నగా ధర్మరాజు కొలువు కూటానికి వెళ్లలేదు. దారిలో ఆగి, మాధవ మందిరానికి వెళ్లాడు. అక్కడేఉన్న అర్జునుని, ఆ శ్రీకృష్ణుని, భయభక్తి వినయ సంభ్రమములతో సేవించి, వారితో తగురీతి మాటలాడి తిరిగి వచ్చి, ఆ మరునాడు వెళ్లాడు ధర్మరాజు కొలువు కూటానికి.

రాయబారానికి వచ్చినవాడు తిన్నగా ధర్మరాజు దగ్గరకి వెళ్లకుండా మధ్యలో కృష్ణార్జునులను దర్శించడం ఎందుకు? అక్కడే ఉంది గమ్మత్తు! అద్భుతమైన రాజకీయపుఎత్తు!

పాండవ ప్రభుత్వంలో ధర్మరాజాదులు పేరుకి మాత్రమే ప్రభువులు కాని యదార్థమైన అధికార భావాలు కలవారు ఆ కృష్ణార్జునులే. వారిని కాదని ధర్మ రాజేమీ చేయలేడు. అందుకని ముందుగా వారి అభిప్రాయాలను తెలుసుకుంటే, రేపు సభలో మాట్లాడ వలసిన తీరు నిర్ణయించుకోడానికి అవకాశం ఎక్కువగా ఉంటుంది కదా! అందుకనే అఖండ రాజ నీతి కుశలుడైన సంజయుడు ఆ విధంగా చేశాడు.

అంతేకాదు, సంజయుడు వారితో ఏమి మాట్లాడినదీ, వారేమి చెప్పినదీ కూడా తిక్కన అక్కడ చెప్పాడు. రాయబారం అంతా అయిపోయి తిరిగి హస్తినాపురానికి వెళ్లిపోయిన తరువాత, ధృతరాష్ట్రునితో ఏకాంత సమావేశం అయిపోయిన తరువాత, ఆ మరునాడు నిండుసభలో అందరూ వింటూండగా అప్పుడు చెబుతాడు సంజయుడు.

కృష్ణార్జునులు ఏమి చెప్పినది అంతవరకు అది ఒక రకమైన నిగూఢ విషయంగా ఉండిపోతుంది. ఆ నిగూఢకత్వాన్ని సంజయుడు మరునాడు ధర్మరాజు కొలువులో మాట్లాడినప్పుడు కూడా చెప్పడు. ఆ సభలో కృష్ణార్జునులూ ఉంటారు. తానూ ఉంటాడు. అయినా ఒకరు కూడా తామింతకు ముందు మాట్లాడుకున్నట్టే తేలరు. సమర్థుడైన రాయబారికి రహస్య గోపనం అంత అవసరం అని నిరూపించి నాడు తిక్కన చేతిలోని సంజయుడు.

ఇక ఆ మరునాడు ధర్మరాజు కొలువులో జరిగిన విషయాలు రాజకీయ నీతికి మరింత ప్రబల నిదర్శనాలు. సాధారణ పద్ధతిలో క్షేమ సమాచారాలు ప్రస్తావించాడు సంజయుడు. ధర్మరాజుతో అతనిని చూడడంవల్ల తన కన్నులు ధన్యత చెందాయన్నాడు.

– ర్యాలి సూర్యనారాయణ,
జాగృతి 18.11.1968

---

సృష్టి విష్ణుమయం. సమస్త దేవతలలో విష్ణువే కొలువై ఉన్నాడు. ఆయన ప్రకృతి, పురుషుడు, జీవుడు, ముక్తి ' అంటూ విష్ణుపురాణంలోని విశేషాలను విశదీకరించాడు. తన సందేహ నివృత్తికి సహకరించిన పరాశరుడికి కృతజ్ఞతలు తెలిపినప్పుడు, శిష్యుని ఆసక్తి జిజ్ఞాసలను గ్రహించిన గురువుకు ఆతడు కోరిన విషయాలను వివరించడం శ్రమ అనిపించదని, శిష్యుని సందేహాలను తీర్చి సంతుష్టులను చేయడం గురువు బాధ్యతే కాదు...ఆనందకర అంశమని పరాశరుడు దీవించాడు. గురువు వద్ద సెలవు తీసుకున్న మైత్రేయుడు తీర్థయాత్రలకు బయలుదేరాడు. తీర్థాలు, క్షేత్రాల గురించి ముందుగానే అవగాహన పెంచుకున్న ఆయన వాటిని విజయవంతంగా సందర్శించాడు.ఆ సందర్భంగా పాండవులను సందర్శించినప్పుడు, కురుపాండవుల మధ్య యుద్ధం అనివార్యతపై ధర్మరాజు ఆయనతో ప్రస్తావించాడు. ఆయన మనోవేదన,చిత్తక్షోభను గమనించిన మైత్రేయ మహర్షి, మరోమారు సంధి యత్నానికి నిర్ణ యించాడు. దానిని దివ్యదృష్టితో గ్రహించిన వ్యాసమహర్షి, ' న్యాయ.ధర్మ కోవిదుడు, పక్షపాత రహితుడు మైత్రేయుడు సంధికోసం వస్తున్నాడు. ఎంతటి వారి ఆహ్వాన్నైనా మన్నించని ఆయన నీ సమక్షానికి వస్తున్నాడు. సాదరంగా ఆహ్వానించు' అని ధృతరాష్ట్రుడికి సూచించాడు. ఆయనా పాటించాడు. యుద్ధం వినాశహేతువని, ఆ ప్రయత్నం విరమించుకోవాలని మైత్రేయ మహర్షి ఎన్నో విధాలుగా చేసిన హితవు దుర్యోధనుడికి మాత్రం రుచించలేదు.

– రామచంద్ర రామానుజ

---

## వివేకానంద సూక్తిశతి

**Come up, O lions, and Sheke off the delusion that you are sheep; you are souls immortal, spirits fee, blest and eternal.**



సింహబలులు మీరు శీఘ్రమే లేవండి
గొర్రెలసలుగారు గొప్పవారు
అవనిలోన మీరు అమృతపుత్రులుగారె
వినుడి స్వామి సద్వివేక వాణి॥



బండిరాజుల శంకర్

కథ

# మానవత్వాన్ని ప్ర

గాయత్రికి కొత్త ఇంట్లో సామాను సర్దుడుతో తీరిక లేకుండా పోయింది. కొత్త చోటు కావటంతో పిల్లలు కాంతి, కిరణ్‌లను బయటకు వెళ్లకుండా చూసుకుంటూ వంట పూర్తి చేసింది. వంటింటి బాల్కనీలో నుంచి బయటకు చూసింది ఆమె. వెనుకవైపు పెద్దగా ఖాళీ స్థలం, మొక్కలు దట్టంగా పెరిగి పోయాయి. అక్కడే శిథిలావస్థలో గుడిసె ఉంది. అటువైపు మూలన వెదురు పొదలున్నాయి గుబురుగా.

ఒక నల్లటి కుక్క వచ్చి వెదురుపొదలలోకి దూరింది.

లోపలినుంచి కుక్క పిల్లల కూతలు వినవస్తున్నాయి.

'పాపం అక్కడ పిల్లలను పెట్టినట్టుంది.' అనుకుంది.

కాసేపటికి బయటకు వచ్చింది కుక్క. చిన్నగా 'చుచు' అని శబ్దం చేస్తూ పిలిచింది గాయత్రి. కుక్క గాయత్రి వైపు చూసి ఆగింది. దా... దా అని పిలిచి, వంటింట్లోంచి నాలుగు బిస్కెట్లు తెచ్చి ఒక కాగితంలో చుట్టి కిందకు వేసింది. అది తోకఊపుతూ పరుగున వచ్చి బిస్కెట్లు తినేసి కృతజ్ఞతగా చూసి వెళ్లిపోయింది.

మధ్యాహ్నం భోజనాలు అయ్యేక గాయత్రి బయటకు చూసింది. ఆ కుక్క అక్కడ ఉన్న ఒక మట్టి దిబ్బ మీద పడుకుని ఉంది. పిలిచింది గాయత్రి. లేచి వచ్చి బాల్కనీ క్రింద నిలబడి పైకి చూసింది.

ఒక దళసారి కాగితంలో పెరుగు, అన్నం కలిపి చెదిరిపోకుండా మడిచి జాగ్రత్తగా క్రిందకు వదిలింది.

అది అన్నం శుభ్రంగా తినేసి నాలుకతో మూతిని నాకుకుంటూ గాయత్రికి థాంక్స్ లాంటి చూపు ఒకటి విసిరి వెళ్లిపోయింది.

''మమ్మీ, కుక్కను టామీ అని పిలుద్దాం.'' అన్నాడు కిరణ్.

అప్పట్నుంచీ 'టామీ' ఆ కుటుంబానికి ఒక ఆత్మీయ ప్రాణి అయిపోయింది. 'టామీ 'అంటే పరుగున రావటం మొదలుపెట్టింది. కిరణ్, కాంతిలు స్కూల్ నుంచి వస్తూనే టామీకి బిస్కట్లు ఇవ్వటం అలవాటుగా మారింది. వారి మనసుల్లో టామీ పట్ల ఒక అనుబంధం చోటు చేసుకుంది.

* * *

ఆదివారం కావటంతో కాస్త విశ్రాంతి ఫీలవుతూ, మంచి టిఫిన్ చేస్తుంది గాయత్రి. ఆమెకు ఫ్రిజ్‌లో నుంచి కర్వేపాకు, కోత్తిమీర తెచ్చి ఇస్తూ, క్యారెట్ కోసి ఇస్తూ, బఠాణి కాయలు ఒలుస్తూ, సాయం చేస్తున్నాడు సత్యమూర్తి.

అంతలో పెద్ద వర్షం మొదలైంది. గాయత్రి మనసు ఉలిక్కి పడింది. కంగారుగా బాల్కనీలోకి వెళ్ళింది ఆమె. కుక్కపిల్లలు పెద్దగా బాధగా అరుస్తున్నాయి. టామీ వెదురు పొదలలో నుంచి బయటకు వచ్చి, చుట్టూ చూస్తూ నిస్సహాయంగా శోకాలు పెడుతుంది.


''ఏమైంది గాయత్రీ?'' అంటూ వచ్చేడు సత్యమూర్తి.

“అయ్యో పాపం కుక్కపిల్లలు తడిసిపోతున్నాయి అండీ” అంది.

“ కాని ఇపుడు మనం ఏం చెయ్యగలం. వర్షం పెద్దగా పడుతుంది కదా? ”అన్నాడు అతడు.

“డాడీ అలా చూడండి!” ఆశ్చర్యంగా అరిచాడు కిరణ్. టామీ ఒక పిల్లను నోట కరుచుకుని గుడిసెలోకి వెళ్ళింది. అది కీచుమని అరుస్తుంది. మళ్లీ పరుగున వెళ్లి మరొక పిల్లను తెచ్చి పెట్టేసి, అలాగే మొత్తం నాలుగు పిల్లలను గుడిసె నీడకు చేర్చేసింది. పిల్లలు అరవటం మానేసాయి.

''పాపం టామీకి టవల్ ఉండదు కదూ



తుడవటానికి?” బిక్క ముఖంతో అడుగుతున్న కొడుకును దగ్గరకు తీసుకుంది.

గాయత్రీ కళ్లు చెమ్మగిల్లాయి. “బాధ ఇది అని చెప్పటానికి నోరు లేకున్నా, చేతులు లేకున్నా పిల్లలను కాపాడుకుంది చూసేవా!దేవుడు వాటి నాలుకలోనే ప్రేమను, టవల్‌ను ఇచ్చాడు.. ఉరుములు మెరుపులు పెరగటంతో, “రండి మరి.” అంటూ లోపలకు తీసుకెళ్లి బాల్కనీ తలుపు మూసింది గాయత్రి.

భోజనాలయ్యేక, నాలుగు బిస్కెట్లు రెండు బ్రెడ్ స్లయిస్‌లు ఒక కాగితంలో చుట్టి, బాల్కనీలోకి వెళ్లి “టామీ.... టామీ “ అని పిలిచింది. రెండుమూడు సార్లు పిలిచేక నెమ్మదిగా అడుగులు వేసుకుంటూ వచ్చి పైకి చూసింది. గాయత్రి ప్యాకెట్‌ను క్రిందకు వేసింది. మూతితో విప్పుకొని తినేసింది. రోజూలాగే ఒకసారి ఆమె ముఖంలోకి చూసి ఒక థాంక్స్ చూపును విసిరి వెళ్లిపోయింది టామీ.

* * *

ఆఫీసుకు టైం అయిపోతుంది అనుకుంటూ బాక్సులు సర్దుతున్న గాయత్రి బాల్కనీ వైపు నుండి వస్తున్న పెద్ద శబ్దాలకు డోర్ తెరిచి చూసింది.

ఒక జేసీబీ వెనుక స్థలంలో ఉన్న చిన్న చిన్న చెట్లను, మట్టి కుప్పలను, రాళ్లను ఒక మూలకు నెట్టుకుపోతుంది. గుడిసెను కూడా నెట్టే ప్రయత్నంలో ఉన్నారు. నలుగురు ఐదుగురు నిలబడి ఉన్నారు అక్కడ.

టామీ బాధగా అరుస్తూ పరుగులు పెడుతుంది.

రాళ్లతో కొట్టి తరిమేస్తున్నారు దాన్ని దూరంగా. గాయత్రి గుండె ఆగినంత పనైంది.

శక్తిని అంతా కూడదీసుకుని “ఆగండి” అని అరిచింది కంగారుగా.

వాళ్లు పైకి చూసారు. ఒకతడు కొంచెం ముందుకు వచ్చి “ఏమిటమ్మా” అని అడిగేడు.

“ముందు ఆ కుక్కని కొట్టటం ఆపండి.” అంది.

“మా పనికి అడ్డు వస్తుందమ్మా, దాని క్రింద పడుతుందని తరుముతున్నాం.”

“ఆ గుడిసెలో ఆ కుక్కపిల్లలు నాలుగు ఉన్నాయ్. దయచేసి కొంచెం ఆగండి వస్తున్నాను” అంటూ గబా గబా చెప్పులు వేసుకుని, ఒక ప్లాస్టిక్ టబ్‌ను పట్టుకు క్రిందకు పరిగెత్తింది. టామీ తల పైకి ఎత్తి “ ఓ ” అంటూ ఏడుస్తుంది.

“టామీ దా” అంటూ వెళ్లింది. చుట్టుపక్కల ఇళ్లవాళ్లందరు వింతగా చూస్తున్నారు.

గాయత్రి వీలుగా లేకున్నా, అలాగే తల వంచి గుడిసెలోకి వెళ్లింది. ఆ వెనుకే టామీ కూడా లోపలకు వెళ్లింది అరుస్తూ...

గాయత్రి నాలుగు పిల్లలను చేతులలో పట్టుకుని గుండెకు హత్తుకుని తెచ్చి టబ్‌లో పెట్టి తీసుకు వెళ్తుంటే టామీ చిన్నగా అరుస్తూ టబ్ వైపు ఎగురుతూ ఆమె వెనుకే వెళ్లింది. టబ్‌ను కింద పెట్టి గేటు మూసి లోపలకు వెళ్లి ఒక పాత దుప్పటిని తెచ్చి మెట్ల క్రింది ఖాళీలో పరచింది. పిల్లల్ని దానిపై పెట్టింది. ఒక గిన్నెలో పాలు తెచ్చి పెట్టింది. టామీ పాలు తాగేసి పడుకుంది. పిల్లలు తల్లి దగ్గర చేరి పాలు తాగుతున్నాయి.

కనురెప్పలను దాటివచ్చిన నీటి బొట్లను చేతి వెనుక భాగంతో ఒత్తుకుంది.

పిల్లలను స్కూల్లో వదిలి వచ్చిన సత్యమూర్తి, “లేట్ అయింది ఇంకా తయారవ్వలేదా?” అంటూ కనిపించిన దృశ్యాన్ని చూసి ఆమె కళ్లలోకి చూసాడు. విషయం విన్న అతడు “పోనిలే మంచిపని చేసావ్” అన్నాడు.

అతడికి లంచ్ బాక్స్ అందించింది, “మీరు వెళ్లండి. ఈ రోజు లీవ్ పెడతాను..మనసు బాగోలేదు” అంటూ.

భార్య మనసెంత సున్నితమో తెలిసిన సత్యమూర్తి, “సరే, టేక్ కేర్.” అంటూ వెళ్లిపోయేడు.

* * *

# క్షించుకుందాం

టి. విజయలక్ష్మీ దత్



"ఎలా అండీ ఇలా?..... కడుపున మోసి కన్న పసిగుడ్డను విసిరి పారేస్తున్నారు? వాళ్లేం పాపం చేసారని! ఆ కుక్క టామీ పిల్లలను ఎలా కాపాడుకుంది? చేతులు లేవు, నోరు లేదు బాధను చెప్పుకోవటానికి. అన్నీ ఉన్న మనుషులెందుకు ఇంత కసాయిలు అయిపోతున్నారు?" బాధగా అంది ఆమె.



ఆఫీస్ నుంచి వచ్చి బస్సు దిగిన గాయత్రి దృష్టి రైల్వే ట్రాక్ పక్కన గుమిగూడిన జనంపై పడింది.

'ఏమైందో..అనుకుంటూ వెళిపోతున్న ఆమెకు పసిపాప ఏడుపు వినిపించింది. ఆ శబ్దం ఆగకుండా వినవస్తుంటే, ఆమె అటు నడిచింది.

"ఏమైంది?" అడిగింది.

''ఎవరో పసిబిడ్డను తుప్పలలో వదేసి పోయారమ్మా" చెప్పాడు ఒకతడు.

వేగంగా జనం మధ్య నుంచి ముందుకు వెళ్లి చూసింది గాయత్రి. ఆ దృశ్యం చూసి కళ్లు తిరిగినంత పనైంది.

ఒంటిపై చిన్న బట్ట అయినా లేని పసిబిడ్డ కటిక రాళ్లు, తుప్పలు మధ్య ఉంది. నెలలోపే ఉండొచ్చు. గుక్కపట్టి ఏడుస్తుంది. గాయత్రి కళ్లు నిండాయి.

వింతను చూస్తున్న అందరి వైపు చూసింది ఆమె. తొందరగా పాపను సమీపించింది.

హ్యాండ్ బ్యాగ్ లోనుంచి టర్కీ నాప్కిన్ తీసి పాప చుట్టూ చుట్టింది. బాటిల్ మూతలో నీళ్లు వంచి రెండు చుక్కలు పాప నోట్లో వేసింది. చప్పరించినట్టు చేసింది పాప. మరో రెండు చుక్కలు వేసింది. ఏడుపు స్థాయి తగ్గింది. నెమ్మదిగా చేతులలోకి తీసుకుని గుండెకు ఆనించుకుంది. ఏడుపు ఆగింది.

"అది ఏ పాపపు బిడ్డో?"

"అది తల్లా కసాయిదా?"

"తల్లి కసాయిదే. మరి మీరేంటి?" అంటూ ముందుకు వెళ్తున్న గాయత్రి ఆగి వెనకకు చూసింది.

"చచ్చేవరకు చూసి వెళ్తారా! అది కసాయి తనం కాదా? మానవత్వం మసి బారిపోయింది. తల్లితనం ప్రకృతి ధర్మం. తల్లి అయిన ప్రతి ఆడది అమ్మ కాదు."

"అందరికి ఈవిడంత మానవత్వం ఉండాలని రూల్ ఏమైనా ఉందా?"

"ఆ పిల్లను పెంచుద్దా?"లాంటి మాటలను వినిపించుకోకుండా ముందుకు సాగిపోయింది గాయత్రి.

* * *

గేటు తీసుకు లోపలకు వెళ్లింది గాయత్రి. కుక్క పిల్లలు నిశ్చింతగా నిద్రపోతున్నాయి. కాంతి, కిరణ్ పరుగున వచ్చారు. తన ముఖంలోకి చూస్తున్న సత్యమూర్తికి జరిగిన విషయాన్ని వివరించింది.

మంచం పక్కగా నేలపై టవల్ పరిచి పాపను పడుకోబెట్టబోయింది గాయత్రి. ఆ టవల్ను తీసి మంచంపై పరిచాడు సత్యమూర్తి.

"ఇక్కడ గాయత్రీ" అంటూ.

అతడు ఏమంటాడోనని లోపల భయపడుతున్న గాయత్రి కృతజ్ఞతగా చూసింది అతడి వైపు.

"నన్ను కూడా కొంచెం ప్రేమను పంచనియ్యి గాయత్రీ." అన్నాడు పాప తలపై నిమురుతూ.

"ఒక మెత్తటి బట్ట తడిపి సున్నితంగా పాప ఒళ్లంతా తుడిచింది ఆమె. రాళ్లు, ముళ్లు ఒత్తుకుని వీపు, కాళ్లు కంది ఉన్నాయ్. ఒళ్లంతా పౌడర్ అద్దింది. ఆ స్పర్శకు చిన్నగా కళ్లు తెరిచి ఏడవటం మొదలు పెట్టింది.

"కొంచెం చూడండి పాలు తెస్తాను." అంటూ వెళ్లింది. ఫ్రిడ్జ్‌లో పాల గిన్నెను తీసి వెచ్చ చేసి, కొంచెం పంచదార కలిపి, ఒక చిన్న కప్‌లో పోసి స్పూన్ వేసి తెచ్చింది తొందరగా. స్పూన్‌తో చిన్నగా చుక్కలుగా వేసి తాగించింది. నాలుగు స్పూన్లు తాగి నిద్రలోకి జారుకుంది పాప.

" ఇక పాప మనదేనా?" అంటున్న పిల్లల వైపు ఉలికిపాటుగా చూసింది. ఆమెకు అంతవరకు ఆ ఆలోచనే రాలేదు. ఆమె మనసును కుదిపిన ఆ సంఘటన వల్ల కలిగిన దుఃఖం ఒక్కసారిగా పొంగి వచ్చింది. దుఃఖిస్తున్న భార్యను దగ్గరకు తీసుకుని ఓదార్చేడు అతడు మౌనంగా.

"ఎలా అండీ ఇలా?..... కడుపున మోసి కన్న పసిగుడ్డను విసిరి పారేస్తున్నారు? వాళ్లేం పాపం చేసారని! ఆ కుక్క టామీ పిల్లలను ఎలా కాపాడు కుంది? చేతులు లేవు, నోరు లేదు బాధను చెప్పుకోవటానికి. అన్నీ ఉన్న మనుషులెందుకు ఇంత కసాయిలు అయిపోతున్నారు?" బాధగా అంది ఆమె.

సత్యమూర్తి కళ్లు చెమ్మగిల్లాయి.

ముఖం కడుక్కుని వచ్చి కూర్చుంది గాయత్రి.

సత్యమూర్తి కాఫీ కలిపి తెచ్చి ఇచ్చాడు ఆమెకు. తాగి సోఫాలో వెనక్కు చేర్ల బడింది గాయత్రి. నెమ్మదిగా అన్నాడు అతడు, "మనం ఆ నోరులేని కుక్క పిల్లల్ని చేరదీసినట్టు, ఇక్కడ ఈ పాప విషయంలో కుదరదు."

''తెలుసు.'' అంది కొంగుతో ముక్కు తుడుచుకుంటూ.

"పోలీస్‌లకు సమాచారం ఇవ్వటం మన బాధ్యత." అంటూ ఫోన్ చేతిలోకి తీసుకున్నాడు అతడు.

ఒక్క క్షణం అతడి ముఖంలోకి చూసింది ఆమె.

"ఇపుడే వస్తానండి" అంటూ హ్యాండ్ బ్యాగ్ తీసుకుని బయటకు వెళ్లింది వేగంగా. దగ్గరగా బస్టాప్ పక్కన ఉన్న రెడీమేడ్ షాప్‌కు వెళ్లి నాలుగు చిన్న గౌన్లు, నాప్ కిన్లు, అలాగే ఒక పాలసీసా, సబ్బు, పౌడర్ తీసుకుని పరుగు లాంటి నడకతో ఇంటికి చేరింది.

పోలీస్ జీప్ వచ్చి ఆగింది గేటు ముందు. పోలీస్ ఇన్స్పెక్టర్, ఇద్దరు కానిస్టేబుల్స్ దిగారు. జనం చేరారు.

సత్యమూర్తిని అడిగి వివరాలు రాసుకున్నారు.

"కిరాణా షాప్ అతడు, లాండ్రి వ్యక్తి మీ గురించి చెప్పేరమ్మా. మానవత్వం చావు బతుకుల్లో ఊగిసాలాడుతున్న తరుణంలో మీవంటివారు ఊపిరిలూది దానిని బ్రతికించటానికి ప్రయత్ని స్తున్నారు. హ్యాట్సఫ్ అమ్మా! పాపను స్టేట్ హోంకు తరలిస్తాం." అన్నాడు ఇన్స్పెక్టర్.

"ఒక్క క్షణం సర్" అంటూ వెళ్లి పాలసీసా కడిగి పాలు పోసి తెచ్చింది గాయత్రి. ఒక గౌను తీసి తొడిగింది. నాప్కిన్ నడుముకు చుట్టూ చుట్టింది.

కదిలికలకు కళ్లు తెరిచి ఏడుస్తున్న పాపను గుండెకు హత్తుకుంది. ఆమె కళ్లు వర్షిస్తున్నాయి. పాప ఏడుపు ఆగింది. చూస్తున్న ఇన్స్పెక్టర్ కళ్లు కూడా చెమ్మగిల్లాయి.

"పాప పేరు కరుణ అని రాయండి సర్." పాపను అందిస్తూ గద్గద స్వరంతో చెప్పింది. పాలసీసా, గౌన్లు అవి ఉన్న కవర్ కూడా ఇచ్చింది.

"ఎపుడైనా వెళ్లి చూడొచ్చా?" అడిగింది.

"చూడవచ్చు. కావాలంటే ప్రొసీజర్ పూర్తిచేసి తిరిగి తెచ్చుకోవచ్చు కూడా."

"అక్కడ బాగా చూస్తారా పాపను?"

ఆగాడతడు. ''బాగానే చూస్తారమ్మా. బాధపడకండి అనవసరంగా. పాపకు పునర్జన్మను ఇచ్చారు."

జీప్ వెళ్లిపోయింది.

జనంలో ఒకతడు అన్నాడు, "ఎంతైనా తల్లిలా చూస్తారా?"

పైటతో కళ్లు ఒత్తుకుంటూ "తల్లా!" పేలవంగా నవ్వింది ఆమె. "తల్లిలా చూడక్కరలేదు. విసిరి పారేయ్యకుండా ఉంటే చాలు!" అంటూ లోపలకు వెళ్లిపోయింది గాయత్రి. సత్యమూర్తి, పిల్లలు ఆమెను అనుసరించారు.

పాలు, అన్నం ప్లేట్లో కలిపి తెచ్చి టామీకి పెట్టింది. తింటూ గాయత్రి ముఖంలోకి కృతజ్ఞతగా చూసింది టామీ. 'నువ్వే కాపాడకపోతే నా పిల్లలు నాకు దక్కేవా!' అనుకుంటూ. ★

# నిఘంటు లోక ఆశా రేఖ

అంత్యానుప్రాస. దీనితోనే మన తెలుగుభాషకు మరింత వన్నె. పదాలు / పద్య పాదాలు / వాక్యాల చివర ఒకే విధమైన అక్షరం వస్తే చదివేవారికి, వినేవారికి మహదానందం. ఇతర భాషల్లోనూ ఇటువంటి ప్రక్రియలే ఉన్నా, తెలుగుకు సంబంధించి నిఘంటువు రావడం మాత్రం ఇదే ప్రథమం.

మునుపు మైసూరు సంస్థ ఆధ్వర్యాన తెలుగు పద కోశ శిక్షణ శిబిరం ఏర్పాటైంది. తుది అక్షరాలన్నీ ఒకటేగా ఉండటం గురించి విస్తృత స్థాయి చర్చ కొనసాగింది. సంస్కృతంలోని 'విశ్వ నిఘంటువు', మరో పుస్తకం 'నానార్థ రత్నమాల' ఎంతో భాషా సేవ చేసినా ఆధునికంగా ఇప్పటి ఈ ప్రయత్నం అన్ని విధాలా వందనీయం. దరిదాపు అరలక్ష పదాలతో ఏడువందల పుటలతో ఈ అంత్యానుప్రాస నిఘంటువు వెలువడింది. వేలాది పదాలను అన్వేషించి, పరిశీలించి, పూర్వాపరాలు పరిశీలించి, ఒక సంకలనంగా తేవడం ఎంతైనా విలక్షణం. ఇంతటి ప్రత్యేకతను సైతం తన సొంతం చేసుకున్న కర్త అరిపిరాల నారాయణరావు. రాజమహేంద్రిలోని లలితానగర్‌లో ఉంటున్న ఆయన సున్నిత స్వభావి. వందలకొద్దీ పుటలతో పరిశోధనాత్మక ఉపన్యాస వ్యాస మంజూష 'తెలుగు వెలుగు'ను ఇది వరకే వెలువరించినవారు. శతాధిక వసంత చరిత నిండిన గౌతమీ గ్రంథాలయంలోని పురాతన రచనలన్నింటినీ డిజిటలైజ్ చేసిన క్రియాశీలి.

తెలుగులో మొదటి వచన స్వీయ చరిత్ర (కందుకూరి వీరేశలింగం)ను తిరిగి (విశ్లేషణ సహితంగా) ప్రచురించి మరింతమందికి చేరువ చేసిందీ అరిపిరాలవారే. అలనాటి రాతప్రతులు, ఎంతెంతో అరుదైన పత్రికలు, అపురూపకావ్యాలున్న 'గౌతమి' నుంచి పొందిన దివ్యస్ఫూర్తి ఆయనతో మరిన్ని భవ్య కార్యక్రమాలను చేయిస్తూ వస్తోంది. వాటిల్లో భాగంగానే ఈ నిఘంటు నిర్మాణం.

బడి ఉపాధ్యాయుడిగా వృత్తి జీవితాన్ని ఆరంభించి కళాశాల తెలుగుశాఖ అధిపతి హోదాకు ఎదిగిన అరిపిరాల నిత్య ఉత్సాహి. విశ్వనాథవారి 'కిన్నెరసాని' పాటలలోని అంత్యాను ప్రాస పదాల మీద ఏనాడో పత్ర సమర్పణ చేసిన అనుభవశాలి. తరతరాల వసంతాల నాటి తెలుగు శబ్ద రత్నాకరాన్ని ఆసాంతం అధ్యయనం చేయగలిగిన సృజనశీలి. ప్రాసాక్షర నిఘంటువుల వంటి లఘు పుస్తకాలనీ పరిశీలించిన దరిమిలా, అంత్యానుప్రాస పదసంపదపైన మక్కువ ఎక్కువైంది. రోజువారీగా మన మాటల్లో అనేక పదాలు అటువంటివే వినవస్తుంటాయి. ప్రాథమిక, వయోజన విద్య పాఠాలలో కూడా ఎన్నెన్నో ఉన్నాయవి. సమాచార, ప్రసార సాధనాల్లోనూ ప్రాస పద పరంపర సరే సరి. నాటి, నేటి ప్రసంగాల్లో; చలనచిత్ర గీతికల్లో; అవధాన ఆశుకవిత్వాల్లో ప్రాసలే ప్రాసలు. వీటన్నింటి కారణంగా, నిఘంటు సమగ్రతా కృషికి శ్రీకారం పలికి కృతార్థత సాధించారాయన.

సర్వసాధారణంగా ఏ నిఘంటువులోనైనా తొలి అక్షరంవైపే మన చూపు. అంత్యానుప్రాసలో మటుకు తుది అక్షరంపైనే దృష్టి. ఇంతటి పద ప్రయోగాల వల్లనే సాహిత్యంలోని ఏ ప్రక్రియలోనైనా రాణింపు అందుకోగలం. ఆ ఆసక్తి, అనురక్తి, నిత్యశక్తి పుష్కలం కాబట్టే గతంలోనే వరస సంవత్సరాల్లో అంత్యానుప్రాస నిఘంటు సంబంధ సదస్సులనీ ఆయనే నిర్వహించారు. రాజమహేంద్రి 'సాహితీ వేదిక' సదస్సుల నిర్వహణకు, సంచికల రూపకల్పనకు పలు విధాల సహాయ సహకారాలనే అందిస్తూ వస్తున్నారు.

ఈ సమగ్ర స్థాయి నిఘంటువు తొలి పదం 'అంక్యం.' ఒక వఇధమగు మద్దెల అని. 'వంక్యం'




**అంత్యానుప్రాస నిఘంటువు.**
**సంకలన కర్త : అరిపిరాల.**
**పుటలు: 700., వెల రూ.900/-**
**ప్రతులకు ఫోన్ - 9849712849**

అనేది ప్రాస. చిలుక కొయ్య అని అర్థం. సంఖ్యం అంటే యుద్ధం. అసంఖ్య అంటే లెక్కల్లోకి రానిది. చివరికొచ్చేసరికి - హా (ఆశ్చర్యం తెలిపేది), హూ (ఆవులింత గురించిన ధ్వని అనుకరణ), హో (పిలుపు రీతి), హ్రీ అనేది సిగ్గు / లజ్జ.

**మరికొన్ని పదాలు :**

కమ్రం (మనోహరం), (వి)నమం (వంగి ఉన్న), వమ్రం (చెదలు) తావరం (స్థిరం, స్థావరం); వీవరం (తొందర, త్వరితం, తీవ్రత); తువరం (కషాయం, వగరు, ఒగరు); తూపరం (రంధ్రం, చిల్లు); తూబరం (కొమ్ములు మొలవని ఎద్దు); తెక్కరం (విలాసం), తోమరం (చిన్న ఈటె, చిల్లకోల), అంతకు ముందరి పదాలు - తంతరం, తగరం, తమరం, తవరం) తాత్సరం. వీటికి వరస అర్థాలు తంత్రం; పొట్టేలు, మెత్తని లోహం; తగరం, సీసం; తగరం, ఆలస్యం. అదే విధంగా... జలచరం, జలధరం, జలాక్షరం, జలోధరం. పదవిన్యాస క్రీడలంటే ఇవే. చికిత్సకుడు, చిత్రకారుడు, చిత్రగుప్తుడు, చిత్రరథుడు, చిరక్రియుడు, చూరకారుడు మరెన్నో.

పద పదార్థాల తెలిపేదే నిఘంటువు. పదనిధి; శబ్దకోశం / సంగ్రహం/ శబ్ద సాగరం / కోశం, నామానుశాసనం / అభిదానం - ఏ పేరుతోనైనా పిలువవచ్చు మనం. ఆకారాది క్రమరూపం. పర్యాయపదాలతో కొన్ని, శబ్దాల నానార్థాలు తెలిపేవి ఇంకొన్ని. శబ్ద బోధకాలు మరికొన్ని (వ్యుత్పత్తి), అగ్నిపురాణంలోనూ నిఘంటు నిర్మాణ ప్రక్రియ గోచరిస్తుంది.

పారిభాషిక పదకోశాలు; ఆధునిక వ్యవహార, పత్రికా పదకోశాలున్నాయి. తెలుగులో ప్రామాణిక నిఘంటువులు అత్యవసరాలు. ఏ పదానికైనా అర్థం తెలుసుకోవాలని ప్రయత్నించినపుడు ప్రయాస తప్పని స్థితి ఇప్పటికీ ఉంది. ప్రధానంగా తెలుగు - తెలుగు నిఘంటువుల కొరత భాషా ప్రియులను నేటికీ బాధిస్తోంది. నిఘంటువుల జాబితా ఎంతైనా ఉంటుంది కానీ, ప్రామాణికం ఏదీ ఎక్కడా అంటే అంత సులువుగా సమాధానం లభించదు. అంత్యానుప్రాస పదాలపరంగా అరిపిరాలవారి నిఘంటువు కొత్త ఆశలు కలిగిస్తోంది.

**పదాల నిదర్శనాలు ఇవీ :**

మేఘనా హనులాసి (నెమలి), కరిణి (ఆడ ఏనుగు), కందురు (కంది రీగ), మయువు (మృగ విశేషం). ఇవన్నీ చాలామందికి అర్థం తెలియని పదాలే. ఇటువంటివే ఎన్నో తెలుసుకునేందుకు ఉపకరిస్తుందీ కోశం. కల్లెడు అనేది ఒక పిట్ట అని, మేషి అంటే గొర్రె అనీ తెలుపుతోంది పుస్తకం. విస్మయం (ఆశ్చర్యం) అని తెలుసు మనకు. గర్వం అనే అర్థమూ ఉంది. కవిత్వం చెప్పే వారిని కవి అనుకుంటాం. ఆ అర్థంలోనే నిత్యమూ వాడుతుంటాం. కానీ, ఆ పదానికి మరో అర్థం 'కళ్లెం'!

జాబు, గాబు, డాబు, బాబు- పదాల క్రమంలో 'ఝాబు' అనేది ఒకటుంది. ఇది సన్నటి ఆకులకు సంబంధించింది.

విన్నపత్రిక అంటే విజ్ఞాపన అనీ ఈ నిఘంటువు తెలుపుతోంది. మన దగ్గర ఉండి తీరాల్సిన పుస్తకం ఇది. వెలను తగ్గించి మరీ ఇస్తామంటోంది నిఘంటు కర్త మది.

**- శరత్**

# అభ్యర్థుల భవితవ్యాన్ని తేల్చే ఏడు రాష్ట్రాలు!

వచ్చే నవంబర్ 5వ తేదీన 60వ సారి అమెరికా అధ్యక్ష ఎన్నికలు జరుగనున్నాయి. అన్ని రాష్ట్రాలతో పాటు కొలంబియా జిల్లా (ఇక్కడ ప్రతి రెండేళ్లకోమారు ఎన్నికలు జరుగుతాయి) ఎలక్టోరల్ కాలేజీకి, ఎలక్టర్స్‌ను ఎన్నుకుంటాయి. వీరు తిరిగి దేశాధ్యక్షుడు, ఉపాధ్యక్షుడిని ఎన్నుకుంటారు. వీటితో పాటు యుఎస్ సెనేట్, హౌజ్, గబర్నటోరియల్  వివిధ రాష్ట్రాల శాసనసభలకు ఇదే తేదీన ఎన్నికలు ఒకేసారి జరుగనున్నాయి. అమెరికా అధ్యక్ష పదవికి నాలుగేళ్లకి ఒకసారి జరుగుతుంది. 2020లో మాదిరిగానే జో బైడెన్- ట్రంప్‌ల మధ్య పోటీ జరగాల్సి ఉండగా, జూలైలో జో బైడెన్ తప్పుకొని, వైస్ ప్రెసిడెంట్ కమలాహారిస్ పేరును అధ్యక్ష అభ్యర్థిగా ప్రకటించడంతో  అది ట్రంప్-కమలాహారిస్‌ల మధ్య పోటీగా మారింది.

ఎన్నికల డిబేట్‌లో ట్రంప్ కంటే బైడెన్ చాలా వెనుకబడిపోవడంతో సొంత పార్టీలోనే వ్యక్తమైన వ్యతిరేకతల నేపథ్యంలో ఆయన పోటీనుంచి తప్పుకోవాల్సి వచ్చింది. 1969లో లిండన్ బి. జాన్సన్ నామినేషన్ వేయడానికి అవసరమైన ప్రతినిధుల మద్దతు పొందినప్పటికీ ఆయన పోటీ చేయలేదు. ఆ విధంగా అర్హత పొంది పోటీ చేయని తొలి అధ్యక్ష అభ్యర్థిగా లిండన్ బి. జాన్సన్ నిలిచి పోగా, బరి నుంచి తప్పుకున్న రెండో అభ్యర్థిగా బైడెన్ నిలిచారు. ప్రైమరీల్లో పాల్గొనకుండా అధ్యక్ష అభ్యర్థిగా రంగంలో నిలిచిన రెండో అభ్యర్థిగా హారిస్ చరిత్ర సృష్టించారు. 1968లో హ్యూబర్ట్ హంఫేరీ సరిగ్గా ఈమె మాదిరిగానే అధ్యక్ష పదవికి పోటీచేశారు.

**కమలాహారిస్‌కు పెరుగుతున్న మద్దతు**

కమలాహారిస్ రంగంలోకి దిగిన తర్వాత డెమోక్రట్లకు మద్దతు బాగా పెరగడమే కాదు, ట్రంప్‌ను వెనక్కినెట్టేయడం తాజా పరిణామం. ప్రస్తుతం కమలాహారిస్‌కు జాతీయస్థాయిలో 48%, ట్రంప్‌కు 45% మద్దతు నమోదైంది. ఇదే ట్రెండ్ ఎన్నికల తేదీనాటి వరకు కొనసాగితే కమలాహారిస్ విజయం తథ్యం. అయితే ఈ జాతీయ స్థాయి పోలింగ్ సగటు చూపే మద్దతు శాతం పూర్తిస్థాయిలో నిజం కావాలనేంలేదు. చాలా సందర్భాల్లో ఎన్నికల ఫలితం ఈ జాతీయ స్థాయి పోలింగ్ సగటుకు కొంచెం అటుఇటుగా వెల్లడికావడం గతంలో జరిగింది. అబార్షన్, దేశభద్రత, వలసలు, పర్యావరణ మార్పు, ప్రజాస్వామ్యం, ఆర్థిక వ్యవస్థ, విద్య, విదేశాంగ విధానం, హెల్త్‌కేర్, ఎల్.జి.బి.టి. హక్కులు వంటివి ఎన్నికల్లో ప్రధానాంశాలుగా పెన్సిల్వేనియాలో సెప్టెంబర్ 10వ తేదీన ట్రంప్-కమలా హారిస్‌ల మధ్య జరిగిన డిబేట్‌ను దేశవ్యాప్తంగా 67 మిలియన్ల మంది ప్రజలు వీక్షించారు. ఈ డిబేట్ తర్వాత వివిధ వార్తాసంస్థలు ప్రజాభిప్రాయంపై నిర్వహించిన ఆన్‌లైన్ సర్వేల్లో అధికశాతం కమలా హారిస్ గెలుస్తుందన్న అభిప్రాయం వ్యక్తం చేసినప్పటికీ, నిజంగా ఎన్నికలు జరిగే సమయానికి ఎంతమేర ఈ సానుకూలత ఓట్లరూపంలోకి మారుతుందనేది ప్రశ్న.



**పోటీ అధికంగా ఉండే రాష్ట్రాలు**

యుఎస్‌లో ఎలక్టోరల్ కాలేజీ విధానంలో ఎన్నికలు జరుగుతాయి. ఈ పద్ధతిలో యుఎస్‌లోని ప్రతి రాష్ట్రానికి అక్కడి జనాభా ఆధారంగా ఇన్ని ఓట్లని నిర్ధారిస్తారు. ఆవిధంగా దేశం మొత్తంమీద 538 ఎలక్టోరల్ కాలేజీ ఓట్లున్నాయి. అధ్యక్ష పోటీలో 270 ఓట్లు సాధించిన అభ్యర్థి దేశాధ్యక్షుడవుతాడు. అమెరికాలో మొత్తం 50 రాష్ట్రాలుండగా, వీటిల్లో చాలా రాష్ట్రాలు సాధారణంగా ఎప్పుడూ ఒకే పార్టీకి మద్దతు పలుకుతుంటాయి. ఈసారి ఏడు రాష్ట్రాలు అభ్యర్థి జయాపజయాలను నిర్ణయించనున్నాయి. ఈ రాష్ట్రాలనే యుద్ధక్షేత్ర రాష్ట్రాలు (బ్యాటిల్ గ్రౌండ్ స్టేట్స్)గా వ్యవహరిస్తున్నారు. ఇవి-అరిజోనా, జార్జియా, మిచిగాన్, నెవేడా, నార్త్ కరోలినా, పెన్సిల్వేనియా, విస్కోన్సిన్ రాష్ట్రాల్లో రెండు పార్టీల అభ్యర్థుల మధ్య పోటీ హోరాహోరీగా ఉంది. తాజా సమాచారాన్ని బట్టి ఇద్దరి మధ్య ఓట్ల వ్యత్యాసం ఒక్క శాతం లేదా అంతకంటే తక్కువ. అన్ని రాష్ట్రాల్లోకి పెన్సిల్వేనియా రాష్ట్రానికి అత్యధిక ఎలక్టోరల్ కాలేజీ ఓట్లు ఉండటంతో అధ్యక్ష అభ్యర్థి ఎంపికలో ఈ రాష్ట్రం కీలకపాత్ర పోషించనుంది. అంటే ఇక్కడ అత్యధిక ఓట్లు సాధించిన అభ్యర్థి దేశాధ్యక్షుడయ్యే అవకాశాలు అధికం.

2016కు ముందు పెన్సిల్వేనియా, మిచిగాన్, విస్కాన్సిన్ రాష్ట్రాలు డెమోక్రట్లకు కంచుకోటలు. 2016లో ట్రంప్ ఆగమనంతో ఈ రాష్ట్రాలు రిపబ్లికన్ల వైపు మొగ్గడం మొదలైంది. 2020 ఎన్నికల్లో ఈ రాష్ట్రాలు  బైడెన్‌కు మద్దతిచ్చాయి. ఈ మద్దతును కమలాహారిస్ ఈసారి నిలబెట్టుకుంటారా లేదా అన్నది వేచిచూడాలి.

ప్రస్తుతం జాతీయ స్థాయిలో, బ్యాటిల్ గ్రౌండ్ రాష్ట్రాల్లో ట్రంప్-కమలాహారిస్‌ల మధ్య ఓట్ల వ్యత్యాసం రెండుశాతం కంటే తక్కువే ఉండటంతో, ఎవరు గెలుస్తారనేది అంచనాకు అందడం లేదు. 2016, 2020ల్లో పోల్ అంచనాలు ట్రంప్‌కున్న మద్దతును పసిగట్టడంలో విఫలమయ్యాయి.

**ఆక్స్‌ఫర్డ్ ఎకనామిక్స్ అంచనాలు**

పెన్సిల్వేనియాలో డోనాల్డ్ ట్రంప్  41489 ఓట్ల అధిక్యాన్ని సాధిస్తారని, మిచిగాన్‌లో కమలాహారిస్ 23,948 ఓట్లు, విస్కాన్సిన్‌లో 29,024 ఓట్లు అధికంగా వస్తాయని ఆక్స్‌ఫర్డ్ ఎకనామిక్స్ అంచనా వేసింది. ఉత్తర ప్రాంతానికి చెందిన పై మూడు రాష్ట్రాల్లో పెన్సిల్వేనియా అధ్యక్షుడి ఎన్నికలో కీలక పాత్ర పోషిస్తుంది. అయితే ఈ రాష్ట్రంలో నిరుద్యోగం వల్ల పెరుగుతున్న అసంతృప్తి ఈ ఎన్నికల్లో ప్రభావం చూపనుంది. గమనిస్తే 2016లో హిల్లరీ క్లింటన్ ఓటమికి ఈ నిరుద్యోగ అసంతృప్తే ప్రధాన కారణంగా ఆక్స్‌ఫర్డ్ ఎకనామిక్స్ పేర్కొంది. అదేవిధంగా మిచిగాన్, విస్కాన్సిన్ రాష్ట్రాల్లో కమలా

హారిస్ ఆధిక్యాన్ని పొందినా, గత ఎన్నికల్లో జోబైడెన్ స్థాయిలో మద్దతు పొందే పరిస్థితి లేకపోవడం గమనార్హం. ఈసారి అమెరికా ఎన్నికలు 2024 తర్వాత దేశ ఆర్థికవ్యవస్థపై ప్రభావం చూపనున్నాయి. ఎందుకంటే ప్రస్తుతం అమల్లో ఉన్న పన్ను విధానాల కాలపరిమితి 2025తో ముగిసిపోనుండటంతో, నూతనంగా ఎన్నికయ్యే అధ్యక్షుడు కాంగ్రెస్‌తో కలిసి కొత్త ఆర్థిక విధానాలను రూపొందించాలి. ఈ నేపథ్యంలో ఆర్థిక, పారిశ్రామిక, ప్రభుత్వ ఖర్చులపై మరింత అర్థవంతమైన విధానాల రూపకల్పన చేసే అవకాశం కొత్తగా ఎన్నికలయ్యే శాసనకర్తలకు



లభిస్తుంది. అందువల్ల ఈ ఎన్నికలు అమెరికా పరంగా ఎంతో కీలకం.

**ట్రంప్ గెలిస్తే...**

ఈ ఎన్నికల్లో డోనాల్డ్ ట్రంప్ విజయం సాధిస్తే, ప్రతినిధుల సభలో, సెనేట్‌లలో కూడా రిపబ్లికన్ల మెజారిటీ నిలబెట్టుకునే అవకాశముంది. అప్పుడు రిపబ్లికన్లు పూర్తిస్థాయి ప్రభుత్వ నియంత్రణ సాధించగలరు. అదే జరిగితే ట్రంప్ అధికారాన్ని ఉపయోగించి ఒక పక్క వలసలను పరిమితం చేస్తూ మరోపక్క చైనా, యూరోపియన్ యూనియన్, భారత్‌ల నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై టారిఫ్‌లు గణనీయంగా పెంచవచ్చు. ఈవిధమైన విధానాల్లో మార్పుల వల్ల 2027 బేస్ లైన్ ఆధారంగా జీడీపీ 0.6% పెరుగుతుందని అంచనా. 2017లో అప్పటి ట్రంప్ ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన వ్యక్తిగత, కార్పొరేట్ పన్ను కోత విధానాలే కొనసాగవచ్చు.

**కమలాహారిస్ గెలిస్తే...**

డెమొక్రట్ అభ్యర్థి కమలాహారిస్, కాంగ్రెస్ ప్రతినిధులతో పాటు అధికారంలోకి వస్తే, పన్నుల విధానాలు, సామాజిక ప్రయోజన కార్యక్రమా లకు ఊపునివ్వగలవు. డెమొక్రట్లు పేర్కొన్న అజెండా ప్రకారం మధ్య, దీర్ఘకాలికంగా దేశ ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం కాగలదని ఆక్స్‌ఫర్డ్ ఎకనామిక్స్ అంచనా వేసింది. రెండోసారి డెమొక్రట్లు అధికారం లోకి వస్తే ద్రవ్యోల్బణం కొద్దిగా పెరిగినప్పటికీ వీరి విధానాల వల్ల దీర్ఘకాలంలో ఇది వేగంగా పెరిగే అవకాశాలను నిరోధిస్తాయి. డెమొక్రట్లు కుటుంబ సంక్షేమ కార్యక్రమాలపై దృష్టి కేంద్రీకరించడంవల్ల శిశు సంరక్షణ వ్యయం గణనీయంగా తగ్గుతుంది. ఇది అధికమొత్తంలో మహిళలు ఈ రంగానికి చెందిన శ్రామిక మార్కెట్‌లో భాగస్వాములయ్యే వెసులుబాటు ఏర్పడుతుంది. కార్పొరేట్ టాక్స్‌లు పెంచి సామాజిక ప్రయోజనాలకు ఉపయోగించడం వల్ల, పన్ను భారం అధికంగా ఉన్నప్పటికీ రాబోయే పదేళ్ల కాలంలో ఆర్థిక వ్యవస్థకు ఏవిధమైన ప్రమాదం వాటిల్లదని ఆక్స్‌ఫర్డ్ ఎకనా మిక్స్ పేర్కొంది.

**చైనాపై టారిఫ్‌ల ప్రభావం**


చైనా దిగుమతులపై పెంచిన పన్నులు ఈ ఏడాది ఆగస్ట్ 1నుంచి అమల్లో కి వచ్చాయి. అధ్యక్ష ఎన్నికల తర్వాత ఇటువంటి మరిన్ని పన్నుల పెంపు చర్యలు చేపట్టే అవకాశముంది. ఇప్పటికే విధించిన ఆంక్షల వల్ల అధికారికంగా చైనానుంచి 35% నుంచి 45% వరకు దిగుమతులు తగ్గిపోయాయి. అమెరికా 1పిపిటి (వన్ పార్ట్ పర్ ట్రిలియన్) టారిఫ్ పెంచితే దీర్ఘకాలంలో చైనా నుంచి దిగుమతులు 2.5% తగ్గిపోతాయి. నార్త్ అమెరికన్ ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ (నాఫ్టా), ఆసియాకు చెందిన ఇతర దేశాలు ఇప్పుడు చైనా దిగుమతులు తగ్గిపోవడం వల్ల ఏర్పడిన ఖాళీని భర్తీ చేశాయి. దీనివల్ల చైనా దిగుమతుల నుంచి మరిన్ని రక్షణ విధానాలను అమెరికా అనుసరించే అవకాశాలే ఎక్కువ. ఇప్పుడు అమెరికా టారిఫ్‌లను తప్పించుకోవడానికి చైనా ఇతర మార్గాలను అన్వేషిస్తోంది. అంటే మూడో దేశం ద్వారా తన ఎగుమతులు కొనసాగించే యత్నాలు చేస్తోంది. విచిత్రమేమంటే పెంచిన టారిఫ్‌ల ద్వారా చైనాతో వాణిజ్య లోటును కొంతమేర తగ్గించుకున్నప్పటికీ, మొత్తం వాణిజ్యలోటు యథాతథంగా కొనసాగడం విశేషం. వాణిజ్య సం ఘర్షణలవల్ల యుఎస్ జీడీపీ 0.2% నుంచి 0.4% వరకు తగ్గి పోయే అవకాశముండగా, ధరలు 0.1% నుంచి 0.3% వరకు పెరుగుతాయని అంచనా.

**రష్యా, చైనా, ఇరాన్‌లపై ఆరోపణలు**

ఈ ఎన్నికల్లో రష్యా, చైనా, ఇరాన్‌లు కలుగజేసు కుంటున్నాయని యుఎస్ అధికారులు ఆరోపించారు. ప్రజాస్వామ్యానికి మద్దతును దెబ్బతీయాలని ఈ దేశాలు ఇంటర్నెట్ సహాయంతో ప్రయత్నిస్తున్నా యన్నది వారి ఆరోపణ. ముఖ్యంగా తైవాన్‌కు అమెరికా పూర్తి మద్దతు ప్రకటిస్తున్న నేపథ్యంలో, సోషల్ మీడియా ద్వారా చైనా, ట్రంప్‌కు మద్దతుగా తప్పుడు ప్రచారం చేస్తోందంటూ న్యూయార్క్ టైమ్స్ గత ఏప్రిల్ 1న ఒక కథనాన్ని ప్రచురించింది. 'స్పామోఫ్లాగ్' (చైనా అనుకూల ప్రచారం) కార్యకలాపంలో భాగంగా చైనా ఈ దుశ్చర్యకు పాల్పడు తున్నదని యుఎస్ అధికారులు ఆరోపిస్తున్నారు. రష్యా కూడా బైడెన్‌కు వ్యతిరేకంగా తప్పుడు ప్రచారం చేస్తున్నదనేది వారి ఆరోపణ. ముఖ్యంగా రష్యాతో యుద్ధంలో అమెరికా, నాటో దేశాలు ఉక్రెయిన్‌కు మద్దతిస్తున్న నేపథ్యంలో రష్యా, ఇక్కడి ప్రజాస్వామ్య ప్రక్రియను దెబ్బతీసేందుకు యత్నిస్తుదని వారు చెబుతున్నారు. ఉక్రెయిన్‌తో యుద్ధం ఒక కొలిక్కి రావాలంటే ట్రంప్ అధికారంలోకి రావడం అత్యవసరమని రష్యా భావిస్తున్నదనేది వారి వాదన. ఇక ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్‌కు చెందిన కొన్ని కంపెనీలు ట్రంప్, బైడెన్, హారిస్‌ల ప్రచారాన్ని హ్యాక్ చేయడానికి యత్నిస్తున్నారని అమెరికా ఇంటెలిజెన్స్ వర్గాలు అనుమానిస్తున్నాయి. ఇరాన్ ప్రధానంగా తప్పుడు ప్రచారం చేస్తున్నది ట్రంప్‌కు వ్యతిరేకంగా! అయితే బైడెన్, హారిస్‌లపై ఆ స్థాయి వ్యతిరేక ప్రచారం లేదని అమెరికా అధికార్లు చెబుతున్నారు.

**ఎన్నికల హింసపై ఆందోళన**

ఈ ఏడాది ఎన్నికల హింసపై పలువురు మేధావులు, నిఘాసంస్థలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ముఖ్యంగా ప్రభుత్వంలోని దిగువ నుంచి పై స్థాయి వరకు ఎన్నికల సిబ్బందిపై దాడులు చేస్తామంటూ కొందరు భయభ్రాంతులను చేస్తుండడమే కారణం. అంతేకాదు తన రాజకీయ ప్రత్యర్థులను శిక్షిస్తానంటూ ట్రంప్ పేర్కొంటుండటం రాజకీయ వర్గాలను ఆందోళనకు గురి చేస్తోంది. జులై 13, 2024న పెన్సిల్వేనియా లోని బట్లర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ట్రంప్‌పై థామస్ మ్యాథ్యూ క్రూక్స్ అనే 20 ఏళ్ల యువకుడు ఏకంగా కాల్పులు జరిపి హత్యాయత్నం చేశాడు. ట్రంప్ చెవికి గాయమైంది. భద్రతాదళాలు ఈ యువకుడిని కాల్చి చంపినప్పటికీ, ట్రంప్‌పై కాల్పులు జరపడానికి ప్రధాన కారణమేంటనేది తేలలేదు. ఒకపక్క తుపాకుల సంస్కృతిని యథేచ్ఛగా కొనసాగిస్తూ, హింసకు వ్యతిరేకంగా సుద్దులు చెప్పడంవల్ల ఏవిధమైన ప్రయోజనం ఉండబోదన్న సత్యం అమెరికా పెద్దలకు ఎప్పటికి అర్థమవుతుందో?



**జమలాపురపు విఠల్‌రావు**

**సీనియర్ జర్నలిస్ట్**

# 'రాజకీయాన్నాధ్యాత్మీ



అటల్ బిహారీ వాజపేయి

ఆనందదీపం ఆరిపోయింది.
మన జీవితదీపాలను వెలిగించి
మనమిక అంధకారాన్నెదిరించాలి
సూర్యుడు మరలిపోయాడు.
మనమిక తారల వెలుగుల్లో
దారితీయాలి
మన నెచ్చెలి, మన ఆప్తుడు
మన మహానాయకుడు, మార్గదర్శి
మనలనొదిలి వెళ్లిపోయారు.
ఆయన పావన సంస్మృతినే
ఎదలో పదిలపరచుకొని,
కర్తవ్యపథాన పురోగమించాలి
ఆత్మ సమర్పణే ఆయన జీవితం
శరీరంలోని కణకణమూ,
జీవితంలోని క్షణక్షణమూ
మాతృదేవి చరణసీమకు
అత్యంత భక్తితో అర్పించుకున్నారు
ఈ దేశమంతా ఆయన నివాసం
సమాజమంతా ఆయన కుటుంబం
ఆయన మనసున ఒకే ఒక స్వప్నం
ఈ జాతి జగత్తుకు వెలుగవ్వాలి
దానిని సాధించడమే ఆయన జీవనవ్రతం
రాజకీయమాయనకు సాధనమే
కాని సిద్ధి కాదు
అది ఆయనకు మార్గమే
కాని మందిరం కాదు
'రాజకీయాన్నాధ్యాత్మీకరించాలి'
అదే ఆయన కోరిక
ఈ దేశ ఉజ్వలగతం నుండి
ప్రేరణ పొంది
ఉజ్వలతరి భవిష్యత్తును నిర్మించాలి
ఇదే ఆయన ఏకైక వాంఛ
శతాబ్దాల తరబడి క్షతియెరుగని
జాతి జీవితపు వేళ్ల ద్వారా
రసగ్రహణ చేస్తాయి ఆయన ఆశయాలు
ఆయినా ఆయన రూఢివాది కాదు
భవిష్యత్తును నిర్మించేందుకు
భారతదేశాన్ని
సమృద్ధిశాలిని చేసి నవశకాన్ని నెలకొల్పాలనే
దివ్యకల్పన ఆయన జీవితం
ఆయన అనుపమ ఆలోచనాశీలి
ఆలోచనాపరిధుల్లోనే
గుడుగుడు గుంజాలాడడం
ఆయనను సంతృప్తిపరచలేదు
అందువల్లనే,
అతీత గౌరవ గరిమతో పయనించే
అద్భుత స్వరూపాన్నిచ్చారు జనసంఘానికి
ముందున్న సవాళ్ళ నెదుర్కొనే
శక్తి సామర్థ్యాలను వికసింప జేశారు
ఈనాటి జనసంఘ స్వరూపం
ఆయన జాతికిచ్చిన ప్రసాదం
ఏ పదవినీ ఆయన కోరలేదు
ఆయనెన్నడూ శాసనసభ్యుడు కాదు
కాని శాసనసభ్యులనెందరినో సృష్టించారు
ఏ పదవీ వరించ సిద్ధంకాని ఆయనను
ఎంతో కష్టంమీద
అధ్యక్ష పదవీ భార నిర్వహణకు
అంగీకరింపచేయవలసి వచ్చింది
ఆ క్షణానే ఆయన ప్రేరేపణ చేశారు–
'పదండి పదండి
వింధ్యాచలం దాటి పదండి
కన్యాకుమారి దగ్గర
మాతృశ్రీ పాదాలను
పవిత్ర సాగర జలాలు
ప్రక్షాళనం చేసే చోటున
సమైక్యభారత జాగృతి మంత్రం
పునశ్చరణ చేద్దాం
పదండి పదండి'
అని ప్రేరేపించారు
ఆయన నేతృత్వంలో అచట
ఆ సేతు హిమాచలమూ
భారతీయ ఏకాత్మను ప్రతిధ్వనింపజేయాలని
సంకల్పం చెప్పుకున్నాం
ఆయన అధ్యక్షతన జరిగిన
ఆ కాలికట్టు సమావేశం
జాతి జీవితంలో చరిత్రనే సృష్టించింది
'జనసంఘ కార్యసిద్ధి సాధక చారిత్రక దృశ్యం'
అని అద్భుతమందింది జనం
జాతి మనసున ఆశ, విశ్వాసం
చెలరేగింది.
'కాలికట్టులో
జనసంఘం కొత్త రూపు దాల్చిం'దన్నారు.
దేశ విదేశీయులు కొందరు

---

నివాళి

## 'కర్మయోగి' భీష్మాచార్య



రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ జ్యేష్ఠ ప్రచారక్ మల్లాపురం భీష్మాచారి సెప్టెంబర్ 12 రాత్రి నాగపూర్ నుండి భాగ్యనగర్‌కు రైలులో వస్తుండగా గుండెపోటుతో మరణించారు.

భీష్మాచారి మే 31, 1951లో జన్మించారు. ఒక సోషలిస్టు, యూనియన్ నాయకుడి కుమారుడు సంఘ్ ప్రచారక్ కావడమే కాదు, అత్యంత ప్రముఖస్థాయికి ఎదగడం విశేషం. 1960లో భాగ్యనగర్‌లో ఖైరతాబాద్ శాఖలో స్వయంసేవకు లయ్యారు. ఆర్.ఎస్.ఎస్. కార్యక్రమాల ఆకర్షితులయ్యారు. 1970లో సంఘప్రచారక్‌గా మొదటిసారి సంగారెడ్డికి వెళ్లారు.

1971లో నాటి దక్షిణ క్షేత్ర ప్రచారక్ యాదవ్‌రావ్‌జీ సలహా మేరకు తొలుత చెన్నై ప్రచారక్‌గా తరువాత సెలం విభాగ్ ప్రచారక్‌గా పని చేశారు.

పంజాబ్‌లో ఖలిస్తాన్ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసి పడుతున్న సమయంలో (1980లో) నాటి సర్‌కార్యవాహ శేషాద్రిజీ ఆయనను పంజాబ్‌కు పంపారు. అంతటి సవాళ్లతో కూడిన వాతావరణంలో ఆయన సాహసంతో వివిధ బాధ్యతలను నిర్వహించారు. ఆ తరువాత విశ్వవిభాగ్ సంయోజక్ డా॥శంకర్ తత్త్వవాది సూచన మేరకు ఫిజీ వెళ్లారు. అక్కడి నుండి ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, మలేషియా, శ్రీలంక, సింగపూర్, హాంగ్‌కాంగ్ తదితర దేశాలలో పని చేశారు. ఆస్ట్రేలియాలో పని చేస్తుండగా ఆయనకు తొలిసారి గుండెపోటు వచ్చింది. కొంతకాలం భాగ్యనగర్‌లో ఉండి కోలుకున్నారు. మధ్య మధ్యలో సంఘ పనికోసం విదేశాలలో పర్యటించేవారు. భరతమాత ఋణం తీర్చుకోవటమే తన ధ్యేయంగా సాగిన భీష్మాచారి జీవితం మనకు ఆదర్శం.

# కరించాలి’



కాని జనసంఘం కొత్త రూపు దాల్చలేదు
ఆ చూచే కళ్లల్లోనే క్రొత్త మార్పు వచ్చింది.
ఆ కళ్లల్లో కొన్నిట పాపము, అసూయా
ఆసురిక హింసావలయము నిండిపోయాయి
ఆ కళ్లను కలవరపెట్టిందా దృశ్యం
ఆ అసురీ వీక్షణం
దీనదయాళ్‌జీని నేడు మన నుండి వేరు చేసింది.
ఎవరి చిరుసైగచేత
లక్షలాది ప్రజలు
ప్రాణాలను సైతం ధారపోయడానికి
సిద్ధంగా ఉన్నారో
ఆయన, ఆ మహనీయుడు
ఆ అర్ధరాత్రివేళ, కారుచీకటిలో
తన అనుయాయులను
తనపై ఆశలు నిల్పుకున్న దేశీయులను
అందరిని వదలివేసి
మృత్యుదేవి ఒడిలో ఒరిగిపోయినారు
ఈ గాయం ఎన్నటికీ
పచ్చిగానే ఉంటుంది
ఈ ముల్లు మన గుండెల్లో
కెలుకుతునే ఉంటుంది
ఆయన ఏ కార్యం కోసం
జన్మించారో, జీవించారో, పోరాడారో
ఆ కార్యంలోనే అసువులర్పించారు
ఆయన కాయం ఆ కార్యం కోసమే
అర్పితమైపోయింది
అయినా ఆ కార్యం, ఆయన స్వప్నం
అర్ధార్థంగా, అపరిపూర్ణంగా
మిగిలి ఉన్నాయి మనముందు,
ఆయనపై జరిగిన దురంతం
జాతి జీవితంపై జరిగిన దురంతం
ఆయన తనువుపైని వఘాతాలు
జాతీయ ప్రజాస్వామ్యంపై ప్రహారాలు
ఈ రాక్షస మూకల
దేశద్రోహం, ప్రజాస్వామ్య శత్రువుల
సవాలును స్వీకరిస్తున్నాం మనం
మన నేతను మన నుండి వేరుజేసి
మన ప్రగతికి ఆవరోధం కల్పిచామని
భ్రమిస్తున్నారు వాళ్లు
ఆయనంటే ఏమిటో వాళ్లకు తెలియలేదు
ఆయన అనుయాయులమైన మనం
ఏ మట్టిన పుట్టామో వాళ్లకు అర్థం కాలేదు
ఆయన కార్యం వ్యక్తినిష్టం కాదు
అది తత్వనిష్టం
ఆదర్శం కోసం జీవించడం
పోరాడడం మనకాయన నేర్పారు
ఆయన అడుగుజాడలో పోరాడి
ఆయన స్వపాన్ని రూపొందించి తీరుతాం
వియోగ వ్యధితులమైన మనం
వివేకాన్ని కోల్పోవడం జరగదు
ఈ దారుణ దుఃఖంతో
అవశులమై అకర్మణ్యులం కాబోము
ఆయన ఉత్తరాధికారులం మనం
అందుకు తగ్గట్లు ఉత్తుంగ తరంగంలో
విజృంభిస్తాం
రండీ! ఆయన హృదయం నుండి
చిందిన ఒక్కొక్క రక్తబిందువును
చందనంగా నుదుటన ధరించి
కర్తవ్య పథాన పురోగమిద్దాం
ఆయన చితాగ్నియందలి
ఒక్కొక్క కణము
మన హృదయము నుద్దీపింపజేయగా
ప్రయత్నాల పదసీమను
పరిశ్రమకు పరాకాష్ఠను
అందుకుందాం
ఈ నవ దధీచి వెన్నెముకతో
వజ్రాయుధాన్ని నిర్మించి
ఆధునిక వృత్రాసురునంతము చేద్దాం
ఈ పవిత్రభూమిని
నిష్కంటక మొనరిద్దాం
ఆయన పార్థివ దేహం
లేదిప్పుడు మనముందు
కాని ఆయన పావనతత్వం ఉంది
ఆయన పావన కార్యం ఉంది
దానికై మనల్ని మనం అర్పించుకుందాం
అదే ఆయనకు శ్రద్ధాంజలి.


*(ప్రయోగలో శ్రీ అటల్ బిహారీ వాజపేయి 1968 ఫిబ్రవరి 18న చేసిన ప్రసంగానికి స్వేచ్ఛానువాదం)*
*25.03.1968 జాగృతి*

## ‘కడవరకు సమాజం కోసమే జీవించారు’

**మా**తృభూమి సేవ కోసం జీవితాన్ని అర్పించిన మల్లాపురం భీష్మాచారి ఆకస్మిక స్వర్గవాసం మనసుని కలచివేసింది. సంస్థకూ, వ్యక్తిగతంగా నాకూ ఈ వార్త శరాఘాతం వంటిది. 1967 నుండి భాగ్యనగరంలో కార్యకర్తలుగా కలసి పెరిగాం. ఇద్దరమూ భాగ్ శారీరక ప్రముఖులుగా సాఠేజీ చేతిలో ఎదిగాం. భీష్మను సంగారెడ్డికి, నన్ను విశాఖపట్నానికి ప్రచారక్‌లుగా సోమయ్య గారు పంపించారు. తర్వాత వారు తమిళనాడు కేంద్రంగా విశ్వవిభాగ్‌లో అత్యంత సమర్థంగా పనిచేశారు. విశ్వవిభాగ్‌లో చెరగని ముద్ర వేశారు. ఫిజీ, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లలో విశిష్ట కార్యక్రమాలను నిర్వహించారు. స్వయంసేవకుల కష్టసుఖాలలో భాగస్వాములయ్యేవారు. అపరిమితమైన శక్తి, ఉత్సాహం కలవారు. కుటుంబ సమస్య వచ్చినప్పుడు ఇంటికి వచ్చి సేవ చేసి మళ్లీ ప్రచారక్‌గా వెళ్లారు. కొంత అనారోగ్యం, కొంత ఇంటి బాధ్యత కారణంగా ప్రచారక్ బాధ్యతను విరమించినా నిరంతరం సమాజసేవలోనే గడుపుతున్నారు. వారి మరణం మనందరికీ తీరని లోటు. భౌతికంగా వారు మన మధ్య లేకున్నా వారి జీవితం నిరంతరం ప్రేరణ ఇస్తుంది. చిన్ననాటి మిత్రుడు, తోటి ప్రచారక్‌ను, బంధువును కోల్పోయాను. అరుణాచల్ పర్యటనలో ఉన్నందున వారి అంతిమ దర్శనానికి నోచుకోలేకపోతున్నందుకు చింతిస్తున్నాను. వారి చరణాలకి వినమ్ర శ్రద్ధాంజలి. వారికి సద్గతులు కలగాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను.

**– వి.భాగయ్య**, అఖిల భారత కార్యకారిణి సభ్యులు

అది 1952. ఆ పత్రిక 'గృహలక్ష్మి'. ఏడు దశాబ్దాల కిందటి సమాచారం. 'స్వర్ణ కంకణ ప్రదానోత్సవ సంచిక' అని ముఖచిత్రంపై ఉంది. అప్పటి ఆ పుస్తకంలో 'స్థానాపతి రుక్మిణమ్మ' గురించిన వివరముంది. అప్పటికి ఆమెకి 40 ఏళ్లయినా లేవు. అయినా తన ఘనతకి సంబంధించే ప్రత్యేక ప్రశంస ఇప్పుడు సరిగ్గా శతాబ్ది వసంతం.
వనితా రత్నాలను స్వర్ణకంకణంతో సత్కరించడం ఆ సంస్థ ప్రత్యేకత. ప్రతీ సంవత్సరం అదొక ఉత్సవ ఉత్సాహం.
మొదట్లో కనుపర్తి వరలక్ష్మమ్మ, అనంతర కాలంలో వాసా ప్రభావతి ఆ విజేతల జాబితాలో ఉన్నారు. ఊటుకూరి లక్ష్మీకాంతమ్మ, కె.రామలక్ష్మి ఇల్లిందల సరస్వతీదేవి, తెన్నేటి హేమలత, కోడూరి కౌసల్యాదేవి, రంగనాయకమ్మ, యద్దనపూడి సులోచనారాణి, ఆనందా రామం, వాసిరెడ్డి సీతాదేవి, వింజమూరి సీతాదేవి, నాయని కృష్ణకుమారి, మాలతీ చందూర్...మరెందరో మహిళా సారస్వతమూర్తులు. ఆ క్రమంలో రుక్మిణమ్మ పేరు అంతటా మారుమోగింది. ఆమెను 'మధుర కవయిత్రి'గా కీర్తించారందరూ.
కథలు, కవితలు, నాటికలు, పద్యాలు, వచన పురాణాలు, కావ్యఖండికలు... అనేకానేక ప్రక్రియలో ఆరితేరిన ప్రతిభా నిధి. తెలుగు విశ్వవిద్యాలయం ఆ ప్రజ్ఞాశాలిని 'శతాబ్ది తెలుగు వెలుగు' గా అభివర్ణించింది. అద్వితీయ కవితా ప్రకర్షకు పేరెన్నికగన్న రుక్మిణమ్మ తెలుగుతోపాటు సంస్కృత భాషలోనూ దిట్ట. తొలి కవితా సంపుటి వెలువడే నాటికి ఆమె 18 ఏళ్ల యువతి! ప్రధానంగా 'పూలమాల'తో చదువరులందరి ఆదరాభిమానాలనీ సంపాదించుకున్న ఆ కవనరాణి ప్రాచీన, ఆధునికకాల సమన్వయకర్త. తన పుట్టినరోజు సెప్టెంబరు ఆఖరివారంలో.




# నిపుణ ధురీణ

గోదావరి ప్రాంతంలోని నిడదవోలులో పుట్టారు రుక్మిణమ్మ. విశాఖవాసి సత్యనారాయణతో పరిణయం. పుట్టినింట, మెట్టినింట కూడా తనదైన విశిష్టత కనబరచారు ఆమె.

ఏదైనా చదివినా, ఎవరినుంచి ఏమైనా విన్నా ఠక్కున అప్పచెప్పగలిగిన ఘటికురాలు.

ఏకసంథా గ్రాహి అన్నమాట. చదివింది చదివినట్లు, విన్నది విన్నట్లు వెంటనే వెల్లడించే నిపుణత తన సొంతం.

బాల్యంలో 'భామాకలాపం' చూశారు. అది నృత్యకళా సంబంధం. సంగీత సమ్మిళితం. విఘ్నేశ్వర స్తుతి, సరస్వతీ ప్రార్థన, వెన్నెలపదం ప్రక్రియ, దరువు, దశావతార వర్ణన, చిట్టచివరిగా మంగళ హారతి. ఈ అన్నీ రుక్మిణమ్మకు కొట్టిన పిండి అయ్యాయి.

అలాగే అధ్యాత్మిక రామాయణం. ఇది బ్రహ్మాండ పురాణంలోనిది. ఆత్మతత్వబోధ అంతర్భాగంగా ఉంటుంది. ఆ సారాంశమంతటినీ ఆమె ఎంతగానో ఆకళింపు చేసుకున్నారు.

తెలుగువారి జానపద కళారూపం గరుడాచలనాటకం (యక్షగానం). దీనిలో అనేకానేక కీర్తనలు.

*లాలి లక్ష్మి జగదీశ రమ్యచరిత*
*లాలి మృదుభాష దీనపోష రమ్యహార*
*లాలి పట్టాభిషేక శ్రీ రమణితోడ*
*నిద్రజెందుడి భద్రాద్రి నిర్మల చరిత!*

***జోజో ఇనకులధీశుడు, జోజో నరసింహదేవ***
***జోజో శౌరి జోజో రాక్షస సంహార***
***జోజో నరసింహదేవ జో రఘురామా***

ఇలా అన్నింటినీ కంఠస్థం చేసిన ప్రతిభ రుక్మిణమ్మది.

సంస్కృత భాషాభ్యాసం అంతా ఇంటి దగ్గరే. రఘువంశం, కుమారసంభవం, మేఘసందేశం... మరెన్నో ఆంధ్ర ప్రబంధాల అభ్యసనమంతా అక్కడే.

మహాకవి కాళిదాసకృతికి భావానువాదాలను పఠించారు. ప్రధానంగా రఘువంశం కావ్యంలోని అధ్యాయాలు (సర్గలు) మొత్తాన్నీ ఆకళింపు చేసుకున్నారు. దిలీప, రఘు, అజ, దశరథ, శ్రీరామ, లవకుశ రాజుల చరిత్రను ఇతిహాస పూర్వకంగా అధ్యయనం చేశారు. ప్రాచీన చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలను పరిశోధించారు.

'తురగవారమ్ముతో దొలుత నిలిచి' అంటూ కవితాత్మక హర్షధ్వానాలు చేశారామె. ఝాన్సీదేవిది వీరోచిత పోరాట చరిత్ర. సమరతంత్ర విద్యలెన్నింటినో రావు సాహెబుకు నేర్పింది. మిత్ర రాజ్యాలన్నింటినీ సమీకృతం చేసింది. ప్రత్యర్థి సేనలను హడలగొట్టింది. తన సేనావాహినికి ఎనలేని ధైర్యాన్ని ఇచ్చింది. అక్షరాలా ధీమంతురాలంటూ రుక్మిణమ్మ చేసిన అభివర్ణన కావ్యసమరోత్సాహ సూచిక.

ఆమె 'పూర్వగానం' చేసిన తీరు అపూర్వం, అపురూపం.

చారుదత్తం నాటకాన్ని మలచిన రీతి హృదయంగమం.

'దూత ఘటోత్కచం' పేరిట పదక్రీడ సాగించిన వైనం హృద్యం. దేవీ భాగవతం, గోలోకం అనేవి తన వచన పురాణ కృతులు. పూర్ణ వ్యావహారికం అవి. పాఠకుల సమాదరణను అందుకున్నాయి.

వేదాలు, ఉపనిషత్తులలోని కీలక అంశాలెన్నింటినో తాత్పర్యాలు సహా వచనంగా అందించారు. అవన్నీ సూక్తి సమన్వితాలు. భగవాన్ తత్వ ప్రతి పాదితాలు. ఆ పుస్తకం 'దేవుడు'.

ప్రార్థన, ప్రతిజ్ఞ, యుక్తిమాల వంటి కథానికలు రచించారు. కాదంబిని, వత్సరాజు, తదితర రచనలూ వెలువరించారు. నీలాటి రేవు వంటి కథల

ఆవిష్కరణతో ఆకట్టుకున్నారు.

ఛాయ, లీల అనే రచనలనీ వెలయించారు కాని వాటి వివరాలు మరింతగా పాఠక ప్రపంచానికి తెలియాల్సి ఉంది.

ఆమెకి కవిత్వం ఒక ఉపాసన. సరస్వతీమాతకు ఆత్మీయ సేవిక. తన ఖండకావ్యాల్లో ఒకటి తెనుగు తోబుట్టువులకు అంకితం చేశారు. శ్లోకాలకు స్వేచ్ఛానువాదాల్లో తనదైన ప్రతిభను జోడించారు. ఆమె పద్యాలు మరికొన్నింటిలో తత్వచింతన అపారంగా గోచరిస్తుంది.

***క్షణము చిత్తమ్ము, విత్తమ్ము క్షణమె సుమ్ము***
***క్షణము జీవితమెల్లను, క్షణము నటన***
***ఎరుక తెలియుడు, యమునికి కరుణలేదు.***

అంటారు ఒక చోట.

వీటన్నంటికీ తోడు, ఆమె ఆధునిక ధోరణిని ప్రతిబింబించే కథల సంపుటీకరణ 'దయ్యం' కథలు అని పేరుపెట్టి ఆనాడే సంచలనం కలిగించారు. ఆ రచన వెలువడేనాటికి ఆమెకి ఇరవై సంవత్సరాలు.

నన్నెచోదుని 'కుమార సంభవం'లోని ద్వాదశ ఆశ్వాసాలనూ సమగ్ర పరిశీలనాధ్యయనం చేశారామె. జానుతెలుగు పద ప్రయోగచాతురిని ఎంతగానో అవగతం చేసుకున్నారు. మార్గదేశి కవిత్వాల విశ్లేషణ కృషిని కూలంకషంగా కొనసాగించారు. కవి చమత్కారాలు సహృదయానందదాయకాలు. చదివిన కొద్దీ చవులూరించేవి.

***జలవాసులైన హరిల***
***క్ష్ములు వర్ష నిశావసానమున మేల్కొని క***
***న్నులు విచ్చి చూచినట్టులు***
***జలజోత్పల రుచులు వెలసె శారదవేళన్***

ఇటువంటి అనేక ఉదాహరణలను ఆమె తన సమీక్ష రచనల్లో ప్రస్తావించి విపులీకరించారు.

కాళిదాసు విరచిత 'మేఘసందేశం' (దూతం) ప్రశస్తిని పలు సభల్లో విశదీకరించార. వర్ణన నైపుణ్యం, అలంకార పటిమ, శ్లోక సందేశాలను వివరించేవారు.

***సంచారిణీ దీపశిఖేవ రాత్రౌ***
***యం యం వ్యతీయాయ పతింవరాసా,***
***నరేన్ద్ర మార్గాట్ట ఇవ ప్రపేదే***
***వివర్ణ భావం పప భూమిపాల:***

ఇందుమతీదేవి నడిచే దీపశిఖ అని, కాంతి పుంజం ఆవరించి ఉందని, కల్యాణ అలంకృతు రాలనీ అభివర్ణించడాన్ని కవయిత్రి పలుమార్లు సదస్సుల్లో ఉటంకించేవారు. ఎంతో కొనియాడేవారు.

రుక్మిణమ్మ సాహితీ వ్యాసంగానికి, నిరంతర కృషికి సముదాత్త ఉదాహరణలు ఎన్నెన్నో. ఆంధ్రప్రశస్తిని తన ఖండ కావ్యం 'పూలమాల'లో మరింత తేటతెల్లం చేశారు. ధీర అతివ ఝాన్సీ లక్ష్మీబాయి సమర తంత్రాన్ని చదువరుల కళ్లకు కట్టించారు.

***'రణ శిక్షణములాది రాజ్య తంత్రంబులు***
***రావు సాహెబునకు రహిని తెలిపి***
***బాందాయు రోహిలా బంగాళబుందేలి***
***సేనల వేగమే చేరగట్టి***
***పరిసంధి హృదయముల్ భగ్నమౌనట్టుల***

ఆ కథాంశాలన్నింటినీ విద్యాధికులనుంచి స్వీకరించానన్నారు!

పాత్రలు, స్థలాలపేర్లలో కొన్ని యథార్థాలు, మరికొన్ని కల్పితాలు, ప్రతి పదమూ అందరికీ అర్థమయ్యేదే. 'ఆ వీధి చాలాకాలం తుడిచినట్లు లేదు. గబ్బిలాలు కీచుకీచుమంటున్నాయి. ఉండి ఉండి నక్కల ఊళలు...' ఇలా సాగుతుంది కథన శైలి.

మరికొన్ని కథలన్నీ సంభాషణలతో కొనసాగుతాయి.

దయ్యం, దయ్యాలు... ఈ పేర్లతో ఉత్కంఠ రగిలించారామె. ఈ సంకలనంలోని కొన్ని శీర్షికలు: కవి, కొరివి, దేవతా...దయ్యమా. ఇటువంటి రచనలన్నీ తన తొలి ప్రయత్నం అన్నప్పటికీ, కథాకథన కౌశలం కనిపిస్తుంది. వీటిల్లో.

'ప్రొద్దుజారింది. చీకటి పడింది. దీపాలు పెట్టారు. అతను తలుపుతట్టి వచ్చాడు. వీధి తలుపులు వేయమన్నాడు'..(ఇలా ఉంటాయి వాక్యాలు). సంభాషణల విధానం ఉత్సుకత రేకెత్తిస్తుంది.

***'ఓరే! ఇలాగోసారి చూద్రా!***
***నీ సంగతి నాకు తెలుసులే.***
***ఇదిగో! నేనెలా ఉన్నానో చూడూ***
***ఎలా ఉంటే నాకెందుకు?***
***నిన్నేమీ చేయనులే***

ఏమీ చేయకపోయినా సరే, నిన్నుమాత్రం చూడను.

ఎంచేత?

(ఈ విధంగా పదునుగా, ధాటిగా ఉంటాయి సంభాషణాత్మక కథలు. ఇంతకు మించిన వాడుక ఇంకెక్కడా లేదనిపిస్తుంది.)


'ఆ, కా, మా, ....వై కోను స్నాతః' అనే ప్రయోగం మరో కథలో ఉంది, చదువుతున్నంతసేపూ కట్టి పడేస్తుంది.

ఇంతకీ ఆ వాక్య అర్థం ...

ఆషాఢ, కార్తిక, మాఘ, వైశాఖ మాస పౌర్ణమి తిథుల్లో తెల్లవారుజామున స్నానం చేస్తోంది ఎవరూ? అని.

అదొక కెవ్వు కేక. విన్నది ఒక దారి తప్పిన పండితుడు. కన్నూమిన్నూ కానని చీకటిలో అర్ధరాత్రి అతడు ఓ చెట్టు దిగువకు చేరతాడు. నడక బడలికతో ఒళ్లు తెలియనంతగా నిద్రపడుతుంది. అంతలో వినవస్తుందీ భీకరధ్వని.

ఇంతటి విభిన్న అక్షర విన్యాసం స్థానాపతి రుక్మిణమ్మ సొంతం. ఆ రచనల్లో విస్తృత, విలక్షణత




పుష్కలం.

దశాబ్దాల కిందటే అటు ప్రాచీన, ఇటు ఆధునిక రీతి దక్షతతో వెలుగులందించిన మహిళా ధీమణి.


'పరోపకారం వల్ల పుణ్యం, పరపీడవల్ల పాపం విధిగా వస్తాయి' తరహా వాక్యనిర్మాణాలు ఆమె పరిశీలనాసక్తిని వెల్లడిస్తున్నాయి.

'భారత జాతీయతాబోధకాలైన ఉపన్యాసాంశాలు దేశ సౌభాగ్య సంపదుద్దీపకాలు'.. ఇటువంటి గంభీర ప్రయోగాలనీ చేసిన నిపుణురాలు.

ఆమె జన్మించి శతాధిక సంవత్సరాలైంది. ప్రాచీనాంధ్ర కవయిత్రిగా నాలుగోతరం ప్రత్యేకతను ఆసాంతం కనబరిచారు. రచనల సంఖ్య ఇరవైలోపు ఉంటుంది. ప్రతీ రచనా ఆ రోజుల్లో అశేష పాఠకాదరణ అందుకోగలిగింది.

చారిత్రక ప్రసిద్ధుల విశిష్టతను కీర్తిస్తూ కవితలూ రాశారు రుక్మిణమ్మ. శ్రీకృష్ణ దేవరాయల దేవేరుల్లోని తుక్కాంబ జీవిత చరిత్రను పంచకంగా వెలయించారు. కథనక్రమాన్ని వెలుగులోకి తెచ్చి ఆ విధంగానూ తానేమిటో నిరూపించు కున్నారు.

అక్షర యజ్ఞ నిపుణురాలు. ప్రయోగ రంగాన ధీరురాలు స్థానాపతి రుక్మిణమ్మ. గృహలక్ష్మిగా దీక్షాకంకణధారి. సృజన రచనాలోక విజయ విహారి.



**జంధ్యాల శరత్‌బాబు**
**సీనియర్ జర్నలిస్ట్**

భారత్‌లో వక్ఫ్ బోర్డు వద్ద ఎంత భూమి ఉందనేది ఇప్పుడు అతిపెద్ద ప్రశ్నగా మారింది. వారివద్ద మొత్తం పాకిస్తాన్ వైశాల్యానికన్నా ఎక్కువ భూమి ఉందన్న వదంతులు వినిపిస్తున్నాయి. పాకిస్తాన్ 8.8లక్షల చదరపు కిమీ భూమిని కలిగి ఉంది. భారత్‌లో వక్ఫ్ వద్ద 9.4 లక్షల ఎకరాలు లేదా 3805 చదరపు కిమీల భూమి ఉంది. దీనికి తోడుగా 8.7 లక్షల ఆస్తులను కలిగి ఉంది. అంటే వక్ఫ్ ఆస్తులు పాకిస్తాన్ కన్నా పెద్దవి కావన్న మాట. అయితే, డబ్బు, పరపతి, అపరిమితమైన అధికారంతో భారతీయ వక్ఫ్ బోర్డు దేశంలోనే అతిపెద్ద పట్టణ భూస్వాములలో ఒకరిగా మారింది. భారతీయ భూమిపై దానికి అడ్డూఆపూ లేని నియంత్రణ ఉండటం అన్నది గంభీరమైన ప్రశ్నలకు తావిస్తున్నది. చిత్రమైన విషయం ఏమిటంటే, ముస్లింల ప్రయోజనం కోసం పాకిస్తాన్‌ను సృష్టించగా, భారత్‌లో వక్ఫ్ ఆస్తులు ఢిల్లీ వైశాల్యం కన్నా మూడురెట్లు ఉం డటం విచిత్రం. దాదాపు గోవా అంత పెద్దది. ఇది భారత్‌లో మినీ పాకిస్తానా అనే సందేహం కలగడంలో ఆశ్చర్యం లేదు.




# దేశంలోనే అతి పెద్ద

గణాంకాలు అబద్ధాలు చెప్పవు. భారత్ వక్ఫ్ బోర్డు 9.4 లక్షల చదరపు ఎకరాల భూమిపై ఆధిపత్యాన్ని కలిగి ఉంది. భారత్ పూర్తి భూభాగం 3.287 మిలియన్ చదరపు కిలో మీటర్లు. ముస్లింలను సంతృప్తి పరిచేందుకు బ్రిటిష్‌వారు సృష్టించిన పాకిస్తాన్ అందులో 881,913 చదరపు కిమీల భూమిని కలిగి ఉంది. ఈ విధంగా, తూర్పు, పశ్చిమ పాకిస్తాన్‌లు రెండూ కలిసి 1947 నాటి అవిభజిత భారతదేశంలో 23శాతం భూమిని ఆక్రమించుకున్నాయి.

2024లో తమ వద్ద 9.4 లక్షల చదరపు ఎకరాలు లేక 3805 చదరపు కిమీల భూమి ఉందని వక్ఫ్ బోర్డు ప్రకటించింది. 1947లో ఉన్న లక్ష చదరపు ఎకరాల మూల విలువ కన్నా తొమ్మిదిరెట్లు దాని ఆస్తుల విలువ పెరిగిందన్నమాట. ఢిల్లీ వైశాల్యం 1,483 చదరపు కిమీలు కాగా, గోవా మొత్తం భూభాగం 3,702 చదరపు కిమీలు. ఈ రకంగా చూస్తే భారత్‌లో గోవాతో సమానమైన భూభాగానికి వక్ఫ్ బోర్డు స్వంతదారు అన్నమాట.

చిత్రం ఏమిటంటే, 1945లో 87.5శాతం ముస్లింలు వేరొక దేశం ఏర్పర్చేందుకు ముస్లిం లీగ్‌ను తమ ప్రతినిధిగా ఎన్నుకున్నారు. అయితే, వారిలో అందరూ పాకిస్తాన్‌కు వెళ్లలేదు. ఏడుదశాబ్దాల తర్వాత, అంటే 2024 నాటికి భారత్‌లో ముస్లిం జనాభా పాకిస్తాన్ జనాభాతో సమానంగా ఉంది. అదనంగా, వక్ఫ్ బోర్డు పాలన కింద భారతదేశ వ్యాప్తంగా భారతీయ ముస్లింలు భారీ భూభాగాలను నియంత్రిస్తున్నారు. చాలామంది ముస్లింలు 1947 పాకిస్తాన్‌ను ఏర్పరచేందుకు వెళ్లగా, భారత్‌లో ఉండిపోయిన ముస్లింల వద్ద దేశంలో కేంద్ర పాలిత ప్రాంతాల భూభాగాలకన్నా ఎక్కువ భూమి ఉంది.

**ఆక్రమించుకున్న చారిత్రక ప్రదేశాలు**

శ్మశానాలకు, మజార్లకు భూమితో వక్ఫ్‌బోర్డు సరిపెట్టుకోదు. దాని కళ్లు చరిత్రపై కూడా ఉన్నాయి. భారత పురావస్తు శాఖ సంరక్షణలో ఉన్న 120 కట్టడాలను వివిధ రాష్ట్రాల వక్ఫ్ బోర్డులు తమవంటూ ప్రకటించుకున్నాయి. ఈ వివాదాస్పద ఆస్తులలో ఢిల్లీలోని ఎర్రకోటలోని జామా మసీదు, ఆగ్రాలోని మోతీ మసీదు కూడా ఉన్నాయి. ఈ ఆస్తులను 2014లో బీజేపీ అధికారంలోకి వచ్చే ముందే నాటి యుపిఎ వక్ఫ్‌బోర్డుకు కానుకగా ఇచ్చింది. కాగా, మన్మోహన్ సింగ్ ప్రభుత్వం కానుకగా ఇచ్చిన ఆస్తులపై వక్ఫ్ అధికారాన్ని సెప్టెంబర్ 2023న రద్దు చేయడం జరిగింది. కాగా, ఈ రద్దుకు వ్యతిరేకంగా ప్రతి క్లెయిమ్ ఉంది.

పురావస్తు శాఖ వక్ఫ్ ఆస్తులను చట్టవిరుద్ధంగా ఆక్రమించుకుందంటూ నేటికి కూడా ఎఐఎంఐఎం నాయకుడు, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ పేర్కొంటు న్నారు. మిగిలిన భారతదేశమంతా చట్టాలను అనుసరిస్తుండగా, వక్ఫ్ బోర్డు ధ్రువీకృతం కాని పత్రాలతో భూమిని సేకరిస్తోంది. వారు 1500 ఏళ్ల కిందటి ఆలయాన్ని, 95శాతం హిందూ గ్రామాలపై కూడా హక్కును ప్రకటించుకుంటున్నారు. ఇప్పటికే చారిత్రిక స్థలాలను, ఇతర విలువైన ఆస్తులను లక్ష్యంగా చేసుకున్నారు. దాన్ని ఆజమాయిషీ లేకుండా వదిలేస్తే, ఏదో ఒకరోజున ఏర్పడబోయే వక్ఫ్ దేశంలో భారతీయ చట్టాలు అర్థరహితంగా మిగులుతాయి.

**బిలియన్లు కలిగిన భూమిస్వామి వక్ఫ్ బోర్డు**

డబ్బు మాట్లాడుతుంది – వక్ఫ్‌బోర్డు వద్ద అది చాలా ఉంది. విశ్లేషకుల అంచనా ప్రకారం వక్ఫ్ బోర్డు నెలవారీ ఆదాయం రూ. 20,000 కోట్లు చేరవచ్చునని. ఒక్క అస్సాంలోనే రాష్ట్ర వక్ఫ్‌బోర్డు బ్యాంకులో దాదాపు రెండు కోట్లకు పైగా క్యాష్ ఉందిట. కేరళ రాష్ట్ర బోర్డు ఆర్టీఐ ప్రశ్నకు స్పందించి ఇచ్చిన వివరణ ప్రకారం, 2022–2023 నాటికి దాని వార్షిక ఆదాయం రూ. 14 కోట్లకు పైనే.

దేశవ్యాప్తంగా 32 వక్ఫ్ సంస్థలు ఉన్నాయి. ప్రతి ఒక్కటీ భారీ ఎత్తున సంపదను కూడబెడుతోంది. ఒకవేళ వీరి దగ్గర ఉన్న సంపద విలువ నిజమైనదే అయితే, వక్ఫ్ కౌన్సిల్ అన్నది భారతదేశంలోనే అనియంత్రిత సంపన్న భూస్వామి అవుతుంది. భారతదేశంలో ఉన్న ఒక మతపరమైన సంస్థ దేశ చట్టాలను అనుసరించకపోవడం ఊహించుకోండి.

**బుజ్జగింపులను నిలిపివేయండి**

యుపిఎ ప్రభుత్వం చేసిన 2013 వక్ఫ్ చట్టం రాత్రికి రాత్రే దాని ఆస్తులను పెంచేసింది. స్వతంత్రం వచ్చేనాటికి వక్ఫ్ వద్ద ఒక లక్ష రూపాయల విలువైన ఆస్తులు ఉన్నాయి. నేడు వారు మూడవ అతిపెద్ద భూస్వాములు. యుపిఎ యుగంలో చేసిన వక్ఫ్ చట్టమే దాని అధికారాలను పెంచింది. ఈ చట్టం ప్రకారం ఎటువంటి న్యాయపరమైన పోరాటం లేకుండానే వక్ఫ్ భూమిని స్వంతం చేసుకోవచ్చు.




# భూస్వామి వక్ఫ్‌బోర్డు

ఏ మాత్రం జవాబుదారీతనం లేకుండా వారు గ్రామాలకు గ్రామాలనే కబ్జా చేసుకున్నారు. తాజాగా చేసిన వక్ఫ్‌బోర్డు సవరణ చట్టం 2024 ఈ అనియంత్రిత అధికారమనే కోరలను పీకేందుకు ఉద్దేశించిందే. ఆ పని చేయకపోతే, భారతీయ చట్టాలు పూర్తిగా వర్తించని, విపరీతమైన డబ్బు అందుబాటులో ఉన్న, స్వయంప్రతిపత్తి కలిగిన కయ్యానికి కాలుదువ్వే భూస్వామి తయారవుతాడు.

సెక్యులరిజం మాట పక్కన పెడితే, వక్ఫిస్తాన్ అనేది తలెత్తడం అనేది భారతీయ సార్వభౌమాధికారానికి, ఆత్మకు ప్రత్యక్ష సవాలే.

ఇప్పుడు భారతీయ వక్ఫ్ బోర్డు కేవలం మతపరమైన సంస్థకాదు. అది డబ్బు, భూమిపై అధికారం కలిగిన ఒక సమాంతర అధికార వ్యవస్థ. వక్ఫ్‌పై హక్కులకు సంబంధించిన వివాదాలను విచారించేందుకు స్వతంత్ర ట్రిబ్యూనల్ దానికి ఉంది. ఇది అనేక ప్రాంతాలలో, దేశవ్యతిరేక సెంటిమెంట్లను పరిరక్షిస్తోందనే అనుమానాలు వ్యక్తం చేస్తుంటారు. దాని మార్గంలో కొనసాగేందుకు దానిని అనుమతిస్తే, భారత దేశ నడిబొడ్డున అది తన స్వంత దేశాన్ని నడుపుకునే అవకాశం ఉంది.

ఇస్లాం మతం పుట్టకముందు నుంచే గల ఆలయాలను, గ్రామాలను కూడా వక్ఫ్ గుటకాయ స్వాహా చేస్తున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం 2013లో యుపిఎ చేసిన చట్టానికి సవరణలను ప్రతిపాదిస్తూ చట్టాన్ని చేసి, దాన్ని జెపీసీకి అప్పగిం చింది. ఈ క్రమంలోనే దీనిపై ప్రజల మనోభావాలను, సూచనలను చేయవలసిందిగా కోరింది. ఈ వ్యవహారంలో ముస్లింలు అత్యంత స్పష్టతతో ఈ బిల్లును రద్దు చేయమని కోరుతుంటే, హిందువులు మాత్రం తమ బద్ధకాన్ని వీడి సూచనలు చేసేందుకు ముందుకు రానట్టే కనిపిస్తోంది. దీనికి తోడుగా, తీవ్రవాద ఇస్లామిస్టు మత గురువులు ముస్లింలను మరింతగా రెచ్చగొడుతుండడం గమనార్హం. అజ్మీర్‌కు చెందిన సర్వర్ చిస్తీ వీడియోలే ఇందుకు సాక్ష్యం.

**వక్ఫ్‌బిల్లును వ్యతిరేకించమంటూ రెచ్చగొడుతూ వీడియోలు**

వక్ఫ్ సవరణల చట్టం ముసుగులో అల్లర్లు సృష్టించాలని ఇస్లామిస్టులు పలు పథకాలు వేయడమే కాదు, ప్రత్యక్షంగా బెదిరిస్తున్నారు కూడా. ప్రభుత్వం ప్రజల నుంచి సూచనలను ఆహ్వానించిన నేపథ్యంలో తమ అభిమతాన్ని ముందుంచడంలో ముస్లింలు ముందుడడం మనకు కనిపిస్తూనే ఉంది. బిల్లు రద్దు చేయాలని కోరుతూ మసీదులలో గుమిగూడి సందేశాలను పంపుతున్నారు. హిందువుల సంగతి ఏమైనా, ముస్లింలు మాత్రం ఈ విషయంలో ఎంతో చైతన్యంతో ఉన్నారు. తాజాగా, సర్వర్ చిస్తీ, వక్ఫ్ సవరణ బిల్లు విషయంలో ముస్లింలు రోడ్లకెక్కాలంటూ పిలుపునిస్తున్నాడు. గతంలో హిందువులను ఆర్థికంగా బాయ్‌కాట్ చేయాలన్న కారణానికి మద్దతునిచ్చింది ఇతడే. అజ్మీర్ దర్గాకు చెందిన అంజుమన్ కమిటీ సభ్యుడిగా ఉన్న సర్వర్ చిస్తీ వీడియో ఒకటి ఇటీవలే వైరల్‌గా మారింది. వక్ఫ్ సవరణ చట్టం 2024ను వ్యతిరేకిస్తున్న మిషతో రోడ్ల మీదకెక్కి అరాచకాన్ని సృష్టించమని ఆ వీడియో ద్వారా ముస్లింలను రెచ్చగొట్టాడు.

మన ప్రతిష్ఠ గౌరవానికి ముప్పు వాటిల్లడం సిగ్గుచేటు. మన ఇళ్లను బుల్‌డోజర్లతో కూలగొడుతున్నారు, జనాలు మనల్ని బాదేస్తున్నారు, మసీదులు, దర్గాలు, మజార్‌లను ధ్వంసం చేస్తున్నారంటూ ఆ వీడియోలో ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రభుత్వం తీసుకువచ్చిన వక్ఫ్ సవరణ చట్టాన్ని తిరస్కరించేందుకు ముస్లింలను క్యూఆర్‌కోడ్ స్కాన్ చేయాల్సిందిగా అతడు కోరాడు. సెప్టెంబర్ 10 నాటికి దాదాపు 40లక్షల మంది ముస్లింలు క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేశారు. ముస్లింలకు సంబంధించిన సమస్యలను ధైర్యంగా లేవనెత్తే వ్యక్తి అసదుద్దీన్ ఒవైసీ ఒకడేనని, ఇంకా అనేకమంది అటువంటి నాయకుల అవసర ముందంటూ అతడు పేర్కొనడమే కాదు మౌలానా తౌకీర్ రజా, సజ్జాద్ నొమానీ వంటి తీవ్రవాద ఇస్లామిక్ బోధకులను సమర్థించాడు.

**– నీల**



# ‘బెంగాల్‌కు స్వా

## మమతకు బాంగ్లా

**ఇటీవల బాంగ్లా పరిణామాలు ప్రపంచానికీ, ముఖ్యంగా ఆసియాకు ముప్పు తెచ్చేటట్టు ఉన్నాయి. షేక్‌ హసీనా ఆ దేశం నుంచి బయటపడిన వెంటనే తాత్కాలిక ప్రభుత్వం ఇస్లామిస్ట్‌ నాయకులను విడుదల చేసింది. ఇప్పుడు వాళ్లు పశ్చిమ బెంగాల్‌ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తమ మనిషే అని భావిస్తున్నట్టు కనిపిస్తున్నది. భారత్‌తో తెగతెంపులు చేసుకుని, నరేంద్ర మోదీ నుంచి రాష్ట్రానికి విముక్తి కల్పించవలసిందని సలహా ఇచ్చారు. దీనిని కేవలం ఒక ఉన్మాది ప్రేలాపనగా పరిగణించడం సరికాదని విశ్లేషకులు అంటున్నారు. బాంగ్లాదేశ్‌ విపరిణమాలు మణిపూర్‌ను తీవ్రంగా ప్రభావితం చేసే అవకాశం ఉందన్న అనుమానాలు ఉన్నాయి. వీటి మధ్య జాతీయగీతాన్ని మార్చాలన్న ఒక డిమాండ్‌ తెరపైకి రావడం మరొక పరిణామం. దీనిని 1971లో భారతదేశం బాంగ్లా మీద రుద్దిందన్న వాదనను మతోన్మాద సంస్థలు ప్రచారం చేస్తున్నాయి. మొత్తంగా ఇవన్నీ భారత్‌తో కయ్యానికి కాలు దువ్వాలన్న దురద తాత్కాలిక ప్రభుత్వంలో స్పష్టంగా కనిపిస్తున్నది.**

ఈ చిన్న దేశంలో మైనారిటీలు చరిత్రలో కనీవినీ ఎరుగనంత పెద్ద సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారు. ఆగస్ట్‌ 5న షేక్‌ హసీనా అవామీ లీగ్‌ ప్రభుత్వం కూలిన తరువాత మైనారిటీలకు చెందిన ఇళ్లు, వ్యాపార సంస్థలు మొత్తం 1.068 ధ్వంసం చేశారు. ఇందులో హిందువులవే ఎక్కువ. పైగా 506 దాడి ఘటనలు అవామీ లీగ్‌ మద్దతుదారులైన హిందువుల ఆస్తుల మీదే జరిగాయి. దాదాపు 22 ప్రార్థనా స్థలాల మీద కూడా దాడులు జరిగాయి. దేశ నైరుతి ప్రాంతంలోఉన్న ఖుల్నాలో ఎక్కువ దాడులు జరిగాయి. ఇక్కడ 395 ఇళ్లను దగ్ధం చేశారు. బాంగ్లాదేశ్‌ దినపత్రిక ప్రోతోమ్‌ అలో ఈ నివేదికను వెల్లడించింది. జరిగిన మత ఘర్షణలలో కనీసం ఇద్దరు హిందువులు చనిపోయారు. ఈ ఇద్దరిలో విశ్రాంత ఉపాధ్యాయుడు మృణాల్‌ కాంతి చటర్జీ ఒకరు. ఆగస్ట్‌ 5 రాత్రే ఆయనను నరికి చంపారు. అయితే గాయపడినవారు చాలామంది ఉన్నారు. ఒక ప్రశ్న తప్పక వస్తుంది. బాంగ్లా



జషీముద్దీన్‌ రహమాని హాఫీ

రిజర్వేషన్‌ వ్యతిరేక హింసలో దాదాపు 600 మంది చనిపోయారు. వారిలో కేవలం హిందువులు ఇద్దరే అంటే ఎంత వరకు నమ్మవచ్చు? హిందువులతో పాటు అక్కడ మైనారిటీలు క్రైస్తవులు, అహమ్మదీయ ముస్లింల మీద కూడా దాడులు ఎక్కువగానే జరిగాయి. కొన్ని చర్చిలను ధ్వంసం చేశారని బాంగ్లాదేశ్‌ క్రిస్టియన్‌ సంఘం వెల్లడించింది. హసీనా నిష్క్రమణ తరువాత మహమ్మద్‌ యూనస్‌ నాయకత్వంలో ఏర్పడిన తాత్కాలిక ప్రభుత్వం హిందువులు, క్రైస్తవులు, బౌద్ధులు, సిక్కులు వంటి మైనారిటీ వర్గాల ప్రతినిధులు 40 మందితో సమావేశం జరిపి భరోసా ప్రకటించారు. కానీ అదంతా బూటకమని తేలింది.

చాలాచిత్రంగా పశ్చిమ బెంగాల్‌ ముఖ్యమంత్రి మమతా బెనర్జీలో బాంగ్లా మతోన్మాదులు తమ ప్రతినిధిని చూసుకుంటున్నట్టే ఉంది. ‘నరేంద్ర మోదీ పాలన నుంచి పశ్చిమ బెంగాల్‌కు విముక్తి కల్పించండి! ఆ రాష్ట్రానికి స్వాతంత్య్రం ప్రకటించండి!’ అని జషీముద్దీన్‌ రహమాని హాఫీ మమతకి పిలుపునిచ్చాడు. ఇతడు అల్‌ కాయిదా అనుబంధ అన్సరుల్లా బాంగ్లా టీమ్‌ నాయకుడు. హాఫీని బాంగ్లాలో మహమ్మద్‌ యూనస్‌ నాయకత్వంలో ఏర్పడిన తాత్కాలిక ప్రభుత్వం నెల క్రితం జైలు నుంచి విడుదల చేసింది. భారతదేశ ప్రముఖ ఆంగ్ల చానల్‌ కూడా ఈ విషయాలు వెల్లడించింది. నిజానికి జూలై ప్రాంతంలో బాంగ్లా సంక్షోభం ఆరంభమైన తరువాత విద్యార్థులు కోల్‌కత్తా రావచ్చునని మమత పిలుపు నిచ్చిన సంగతి తెలిసిందే. హాఫీదంతా నేర చరిత్రే. ఇతడిని 2013లో జైలుకు పంపారు. అందుకు కారణం సెక్యులరిస్టుగా పేరున్న ఒక బ్లాగర్‌ను చంపాడన్న ఆరోపణ ఉంది. హసీనా దేశం వీడిన తరువాత మహమ్మద్‌ యూనస్‌ నాయకత్వంలో అనధికార, తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడడం, హాఫీని జైలు నుంచి విడుదల చేయడం తెలిసిందే. నిజానికి యూనస్‌కు బాంగ్లాదేశ్‌ నేషనలిస్టు పార్టీ, ముస్లిం మతోన్మాద సంస్థలు కొమ్ము కాస్తున్నాయి. అందులో జమాత్‌ ఇ ఇస్లామీ సంస్థ కూడా ఉంది. హిందువుల మీద, వారి ఆస్తుల మీద యథేచ్ఛగా దాడులు జరుగుతున్న సమయంలో తాత్కాలిక ప్రభుత్వం హాఫీని విడుదల చేసింది. ఈ ఉన్మాది ఇంతకు ముందు కూడా ఒక ప్రకటన విడుదల చేశాడు. ఇండియాను విచ్ఛిన్నం చేస్తాం. ఢిల్లీ మీద ఇస్లామిస్ట్‌ జెండా ఎగురవేస్తాం అన్నదే ఆ ప్రకటన సారాంశం. ఈ పనిలో చైనా సాయం కూడా తీసుకుంటామని వెల్లడించాడు. సిలిగురి నడవాను వేరు చేసి, ఈశాన్య భారతాన్ని వేరు చేస్తామని హాఫీ బెదిరిస్తున్నాడు. సిలిగురి కారిడార్‌నే చికెన్‌ నెక్‌ అంటారు. దీనిని దిగ్బంధిస్తే ఈశాన్య భారతంతో మిగిలిన భారతావనికి సంబంధాలు తెగిపోతాయి. మీరు (భారత ప్రభుత్వం) బాంగ్లా వైపు ఒక అడుగు వేస్తే మేం చైనాను చికెన్‌ నెక్‌ దగ్గరకు చేరుస్తాం. సెవెన్‌ సిస్టర్స్‌ను ఈ ‘స్వాతంత్య్రోద్యమం’లో పాల్గొనవలసిందని కోరతాం అని కూడా హాఫీ ఆ ప్రకటనలో పేర్కొన్నాడని మీడియా తెలియచేసింది. జైలు నుంచి బయటకు అడుగు పెట్టగానే హాఫీ చేసిన మరొక ప్రకటనలో–కశ్మీర్‌ను భారత్‌ నుంచి విడగొట్టడానికి ప్రయత్నం చేస్తానని అన్నాడు. స్వేచ్ఛను పొందడానికి సిద్ధంగా ఉండమని కశ్మీర్‌లకు చెప్పండి! కశ్మీర్‌ స్వాతంత్య్రం కోసం పాకిస్తాన్‌, అఫ్ఘానిస్తాన్‌ ఉమ్మడిగా సహకరిస్తాయని కూడా అతడు చెప్పాడు. తన కేసి చూస్తేనే భారత్‌ కళ్లు పీకేస్తానని కూడా అంతులేని వాచాలత్వం ప్రదర్శించాడు. అలాగే పట్టుకుంటే చేతులు కూడా నరికేస్తాడట.

బాంగ్లా అంటే 18 కోట్ల ముస్లింల పవిత్ర దేశం. దీనివైపు చూస్తే కళ్లు తీస్తామని హాఫీ చెప్పేశాడు. హసీనా అధికారంలో ఉండగానే ఈ ఇస్లామిస్టు ఉగ్రవాద ముఠాలను జైలులో ఉంచింది. ఆమె దేశం నుంచి వెళ్లగానే, తాత్కాలిక ప్రభుత్వం వీరికి స్వేచ్ఛ ఇచ్చింది. హసీనా దేశం వీడిన తరువాత కూడా చెలరేగిన హింసకు వీరే కారణమయ్యారు. అంటే ప్రధానంగా హిందువుల మీద జరిగిన దాడులకు వీరే కారణం.

అయితే విశ్లేషకులు ఇవన్నీ ఉన్మత్త ప్రేలాపాలుగా పరిగణించడానికి సిద్ధంగా లేరు. బాంగ్లాదేశ్‌ ఘర్షణల కారణంగా మణిపూర్‌ను మరింత ఉద్రిక్తం చేసే అవకాశాలే ఉన్నాయని వారు అంటున్నారు. ఈ

# తంత్ర్యం ప్రకటించండి!'

## దేశ్ ముస్లిం మతోన్మాదుల పిలుపు


అమర్ సోనార్ బాంగ్లా.. జాతీయగీతం అనుకూల ప్రదర్శన, పక్కన గీతకర్త టాగూర్

మేరకు మణిపూర్‌లో భద్రతా బలగాలను హెచ్చరించడం కూడా జరిగింది. బాంగ్లా గొడవలు దీనికి ఎందుకు ఊతం ఇస్తాయో చెప్పడానికి ఉన్న బలమైన కారణం– జమాతుల్ అన్సారీ ఉగ్రవాద ముఠా. జమాతుల్ అన్సార్ ఫిల్ హిందాల్ షార్కియా అని పిలిచే ఆ సంస్థ ఈశాన్య భారతంలో, తూర్పు భారతంలో కొంత పునాది ఉంది. దీనినే భారత ఉపఖండ అల్ కాయిదాగా కూడా పిలుస్తారు. జమాత్ అన్సారీకీ కుకీ చిన్ నేషనల్ ఫ్రంట్‌కు దగ్గర సంబంధాలు ఉన్నాయి. ఈ రెండు సంస్థలు కలసి చిట్టగాంగ్ కొండలలో తమ శ్రేణులకు సాయుధ శిక్షణ శిబిరాలు నిర్వహించాయి. ఇలాంటి శిబిరాలు ఇంకా నిర్వహించాలని కూడా ఆ రెండు సంస్థలు లిఖితపూర్వకంగా ఒప్పందం చేసుకున్నాయి. భారత్‌ను, ముఖ్యంగా ఈశాన్య భారత్‌ను అస్తవ్యస్తం చేయడమే ఆశయంగా ఆయుధాలు ఎత్తిన మణిపూర్ సంస్థలతో కూడా జమాతుల్ అన్సార్ చేతులు కలిపేందుకు సిద్ధపడుతున్నది. మైన్మార్ నుంచి వచ్చే మత్తు మందుల డబ్బు, ఉపఖండ అల్ కాయిదా, ఈ ప్రాంతంలో ఒక ప్రత్యేక దేశం ఏర్పడాలన్న అమెరికా ఒత్తిడి విషయంలో భారత్ అప్రమత్తంగా ఉండాలని విశ్లేషకులు బాహాటంగానే హెచ్చరిస్తున్నారు. జమాతుల్ అన్సారీ, కుకీ చిన్ నేషనల్ ఫ్రంట్ గతంలోనే బాంగ్లాదేశ్ భద్రతా బలగాలతో తలపడ్డాయి. ఆ ఘర్షణలలో 20 మంది కుకీచిన్ నేషనల్ ఫ్రంట్ ఉగ్రవాదులను బాంగ్లా బంధించింది.

కుకీచిన్ నేషనల్ ఫ్రంట్‌కు ఉన్న బలాన్ని బట్టి అది ఈశాన్య భారతంలో కల్లోలం సృష్టించగలిగే స్థాయిలోనే ఉన్నది. వీళ్ల దగ్గర ఆయుధాలు కూడా ఎక్కువే ఉన్నాయి. దాదాపు 6,000 అత్యాధునిక ఆయుధాలు దీని వద్ద ఉన్నాయని అంచనా.

బాంగ్లాలోని అరాచక తాత్కాలిక ప్రభుత్వం ఆ దేశ మూలాలను కూడా మార్చుకోవాలని అనుకుంటున్నది. ఇది ముస్లిం మతోన్మాదుల మొదటి లక్షణమే. ప్రస్తుతం మతోన్మాదుల ప్రాబల్యంతో నడుస్తున్న బాంగ్లా తాత్కాలిక ప్రభుత్వం బహుశా అది ఆశించినదే ముందుకు వచ్చింది. ఆడబోయిన తీర్థమే ఎదురైందంటే ఇదే కూడా. 'అమర్ సోనార్ బాంగ్లా' అనే జాతీయగీతాన్ని మార్చాలని ఒక విచిత్ర డిమాండ్ మొదలయింది. ఇది రవీంద్రనాథ్ టాగోర్ రాసిన సంగతి తెలిసినదే. అయితే ఇంకా భాషాభిమానం, మూలాల మీద అభిప్రాయం పూర్తిగా చావని కొందరు మాత్రం దీనిని వ్యతిరేకిస్తున్నారు. మాజీ సైనికాధికారి గులాం ఆజామ్ జాతీయగీతాన్ని మార్చాలన్న నినాదాన్ని తీసుకువచ్చాడు. నిజానికి ఇతడు జాతీయగీతం ప్రాసంగితను ప్రశ్నిస్తున్నాడు. అలాగే రాజ్యాంగం చట్టబద్ధతని కూడా ప్రశ్నించాడు.

అయితే ఉడిచి షిపిగోష్టి అనే సంస్థ జాతీయగీతం మార్పు ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ పెద్ద ప్రదర్శన నిర్వహించింది. జాతీయ పతాకాన్ని ఎగురవేసి అంతా ఈ అమర్ సోనార్ బాంగ్లా అంటూ జాతీయ గీతాలాపన చేశారు. ఢాకాలోని నేషనల్ ప్రెస్ క్లబ్ ఎదురుగానే ఈ కార్యక్రమం నిర్వహించారు. జాతీయగీతాన్ని మార్చాలన్న మాట 1971 ఉద్యమంలో ఓటమి శక్తులదేనని షఫిగోష్టి నాయకుడు బదయూర్ రహమాన్ ఆరోపించారు. ఇంత జరిగిన తరువాత ఇక తప్పదన్నట్టు తాత్కాలిక ప్రభుత్వంలో మత వ్యవహారాల శాఖ మంత్రి ఖాలిద్ హుసేన్ జాతీయగీతం మార్పు ఆలోచన లేదని ప్రకటించవలసి వచ్చింది.

1971లో బాంగ్లాదేశ్ ఆవిర్భవించిన తరువాత జనవరి 13,1972న టాగోర్ రచన అమర్ సోనార్ బాంగ్లా గీతాన్ని జాతీయగీతంగా ఆ దేశం స్వీకరించింది. బెంగాల్ విభజన సమయంలో టాగోర్ ఈ గీతం రాశారు. అందుకే మతోన్మాదులు దీనిని వలసపాలన అవశేషంగా చిత్రిస్తున్నారు. దీనిని బ్రిటిష్ కాలంలో, వలసపాలనకు వ్యతిరేకంగా రాసిన సంగతి వాళ్లు సౌకర్యంగా మరచిపోతున్నారు. నిజానికి ఇందులో బ్రిటిష్ వ్యతిరేకత, వలస పాలన అవశేషం అనే భావన కంటే, భారత వ్యతిరేకతే ఎక్కువ. నాడు బ్రిటిష్ వ్యతిరేక గీతంగా మారిన ఈ పాటను, 1971 విమోచనోద్యమంలో (పాకిస్తాన్ నుంచి) తూర్పు బెంగాల్ వాసులు తమకు ప్రేరణ గీతంగా ఉపయోగించుకున్నారు.

నిజానికి పాత రాజ్యాంగాన్ని, జాతీయగీతాన్ని మార్చాలన్న ప్రతిపాదన మతోన్మాద జమాతే ఇస్లామి ఆశయం. ఈ మాట పైకి అన్న గులామ్ ఆజామ్ కూడా ఆ పార్టీ సానుభూతిపరుడే. ఇతడి తండ్రి ఆమీర్ జమాతే ఇస్లామీ నాయకుడు. అమర్ సోనార్ బాంగ్లా గీతం స్థానంలో రాదగిన గీతాలు దేశంలో చాలా ఉన్నాయని జామాతే ఇస్లామి చెబుతోంది. పైగా టాగోర్ గీతాన్ని ఆనాడు భారత్ మన మీద రుద్దిందని ఒక వికృత వాదాన్ని కూడా జమాతే ఇస్లామీ ప్రారంభించింది.


మసీదులలో నమాజ్ జరిగే వేళలకి ఐదు నిమిషాల ముందే దుర్గాపూజ కార్యక్రమాలు, మంత్రాలు, మంగళవాయిద్యాలు అపేయాలని బాంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం అక్కడి హిందువులకు 'విన్నవించింది' అట. నమాజ్ వేళలలో సంగీతం, మ్యూజిక్ సిస్టమ్ నిలిపివేయాలని తాము కోరగా హిందువులు 'అంగీకరించారు' అని హోం వ్యవహారాల సలహాదారు లెఫ్టినెంట్ జనరల్ మహమ్మద్ జహంగీకర్ ఆలం చౌధురి సెప్టెంబర్ 10వ తేదీన చెప్పారు. బాంగ్లాదేశ్ హిందువులు పెద్ద ఎత్తున చేసుకునే పండుగకు ముందు ఏర్పాట్ల సమీక్ష పేరుతో చౌధురి ఈ ప్రకటన చేశాడు. దేశంలో ఈ ఏడాది 32,666 దుర్గా మంటపాలు ఏర్పాటు చేస్తామని, అందులో 157 ఒక్క ఢాకాలోనే ఉంటాయని కూడా తెలియచేశాడు. ఆంక్షలు హిందువులను నిరాశ పరిచినట్టు వార్తలు వస్తున్నాయి.

ఈ నేపథ్యంలో భారత ప్రధాని నరేంద్ర మోదీతో బాంగ్లా తాత్కాలిక ప్రభుత్వ అధిపతి యూనస్‌ల సమావేశం సాధ్యమేనా అన్న ప్రశ్నలు వెలువడుతున్నాయి. యూనస్ చెబుతున్నట్టు బాంగ్లా-భారత్ సంబంధాలు కనీస మర్యాదలతో ఉండాలంటే జమాతే ఇస్లామి వంటి సంస్థలను యూనస్ అదుపు చేయవలసి ఉంటుంది. పశ్చిమ బెంగాల్‌లో ఒక మహిళా డాక్టర్ హత్య, తూర్పు బెంగాల్‌లో (బాంగ్లా)లో ఒక మహిళా రాజకీయవేత్త పలాయనం తోను సంక్షోభాలు ఏర్పడడం వింతే.

– జాగృతి డెస్క్

# సేవా దృక్పథంతోనే

ఇటీవలి వర్షాలూ, వరదలూ తెలుగు రాష్ట్రాలను అతలాకుతలం చేశాయి. యథాప్రకారం సేవాభారతి బాధితులకు తనదైన తీరులో సేవలు అందించింది. అందరి మన్ననలు పొందింది. కులమో, మతమో ఆధారంగా కాకుండా మనిషికి సేవ చేస్తుందన్న ఖ్యాతి ఈ స్వచ్ఛంద సంస్థకు ఉంది. ఆర్‌ఎస్‌ఎస్ స్ఫూర్తితో, ఎదుటివారి కష్టాన్ని తమ కష్టంగా భావించి కార్యకర్తలు చేసిన సేవ మెచ్చదగినది. మొన్న ఖమ్మం, విజయవాడలలో సంస్థ అందించిన సేవలను గురించి సేవాభారతి ప్రాంత కార్యదర్శి (తెలంగాణ) సీవీ సుబ్రహ్మణ్యం జాగృతి యూట్యూబ్ ఛానెల్‌తో తమ అనుభవాలను పంచుకున్నారు. అవి పాఠకుల కోసం...



**'మానవసేవే మాధవసేవ' అన్న సూక్తిని త్రికరణశుద్ధిగా ఆచరించే కర్మయోగులు సేవాభారతి కార్యకర్తలు. ప్రకృతి ఆగ్రహించినా, మానవ తప్పిదమైనా ముందుగా చేరుకునేది సేవాభారతి. మొన్న వయనాడ్‌లో చూశాం... ఇపుడు తెలుగు రాష్ట్రాలలో చూస్తున్నాం. వీరి సేవల గురించి మీడియాలోనూ, సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. మీ కార్యక్రమాల గురించి చెప్పండి!**

ఆగస్ట్ 31, సెప్టెంబర్ 1వ తేదీన కురిసిన భారీ, అతి భారీవర్షాల వలన తెలుగు రాష్ట్రాల్లోని కొన్ని ప్రాంతాల్లో విపరీతమైన వరద నీరు వచ్చింది. వాగులు పొంగాయి. ఖమ్మం జిల్లాలో మున్నేరు, స్టేషన్‌ఘన్‌పూర్ దగ్గరున్న వాగు కావచ్చు, బయ్యారం కావచ్చు. ఇవన్నీ పొంగాయి. లోతట్టు ప్రాంతాలు, నగరాలు, పట్టణాలు కూడా జలమయమయ్యాయి. వరదలు వచ్చినపుడు నదీ పరీవాహక ప్రాంతాల్లో, ఎక్కడో గ్రామాలు, లంక గ్రామాలు మునుగుతాయని అనుకుంటాం. ఈసారి ఖమ్మం, విజయవాడలలో వాటి నడిబొడ్డున ఉన్న ప్రాంతాలు మునిగాయి. వరంగల్, ఖమ్మం జిల్లా సరిహద్దు నుంచి విపరీతమైన వరదనీరు రావటం కూడా నష్టం చేసింది. అనేక కుటుంబాలు, ఇళ్లు నీటిలో చిక్కుకుపోయాయి. కొన్నిచోట్ల మొదటి అంతస్తు దాకా నీరు చేరటం వలన చాలామంది ఇళ్లు కోల్పోయే పరిస్థితి వచ్చింది. సుమారు 10వేల కుటుంబాలకు నష్టం జరిగిందని మా అంచనా.

**వరద సమయంలోనూ, తగ్గిన తర్వాత కార్యక్రమాలు ఎలా కొనసాగాయి?**

వరదలో ప్రజల ప్రాణ రక్షణ ప్రధానం. కాబట్టి ఆ లక్ష్యంతోనే పనిచేస్తాం. బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తాం. ప్రభుత్వ సంస్థలు లేదా ఇతర ఏ సంస్థలైనా తరలించే పనిచేసినప్పటికీ, సురక్షిత ప్రాంతాలకి తరలించిన తరువాత వారికి ఆహారపదార్థాలు అందించడం, అవసరాలు తీర్చడం ముఖ్యం. అందుకోసమే వరద సహాయ శిబిరాలు. స్కూల్స్ కావచ్చు, ఫంక్షన్ హాల్స్ కావచ్చు. అక్కడికి బాధిత కుటుంబాల్ని తరలిస్తాం. తరువాత కూడా కొన్ని సమస్యలు ఉంటాయి. అనేక రకాల కుటుంబాలు దగ్గరగా ఉండటం, శుచిశుభ్రత విషయంలో సమస్యలు వస్తాయి. వృద్ధులు, పిల్లలు ఆరోగ్య సమస్యలతో ఉంటారు. వీటిని పరిష్కరించటం వ్యవస్థకు సవాల్ లాంటిది. మొదట ఆహారం, అత్యవసర ఔషధాలు ఇస్తాం. అక్కడ తయారు చేసిన ఆహారాన్ని అందిస్తాం. వరద తగ్గుముఖం పట్టినప్పుడు కూడా సమస్యలు వస్తాయి. అంతా బురదతో నిండి ఉంటుంది. ఆ బురద శుభ్రం చేయడానికి నీరు ఉండదు. ఖమ్మంలో వాటర్‌ట్యాంకర్ ద్వారా నీళ్లు అందించి ఇళ్లను శుభ్రం చేయాల్సి వచ్చింది. వరద వచ్చిన దగ్గరి నుంచి పూర్తిగా సాధారణ స్థితికి రావడానికి 15, 20 రోజులు పడుతుంది. ప్రస్తుతం ఖమ్మంలో వరద ఉధృతి తగ్గినప్పటికీ, సేవా కార్యక్రమాల నిర్వహణ క్లిష్టంగా ఉంది. ఖమ్మంలోనే చాలా కార్లు, ద్విచక్రవాహనాలు కొట్టుకొనిపోయాయి. చాలా పనిచేసే స్థితిలో లేవు. దానికి సంబంధించి కూడా సేవాకార్యం చేయాలని సేవాభారతి సంకల్పించింది. వరదతో సర్వస్వం కోల్పోతారు. కాబట్టి వాళ్ల అవసరాలు తీర్చడానికి సేవాభారతి చూస్తుంది.

**ముంపు ప్రభావాన్ని పల్లెలు, పట్టణాలు, నగరాల్లో కూడా చూసాం. సేవ వరకు మూడు ప్రాంతాలలో ఎట్లాంటి విధానాలను అనుసరిస్తారు?**

గ్రామీణ క్షేత్రంలో ఇళ్లతో పాటు పొలాలకు నష్టం ఉంటుంది. పట్టణ ప్రాంతాలలో ఇళ్లు, వాహనాలు, పత్రాలు సహా స్థిరాస్తులకు నష్టం ఉంటుంది. నగరాలలో, గ్రామాలలో నష్టం ఒకటే అయినా నష్ట తీవ్రత, అది జరిగే తీరు వేరుగా ఉంటుంది.

**విజయవాడ, ఖమ్మం ఏకకాలంలో మునిగాయి. ఇటువంటి పరిస్థితిలో సేవలను ఏ విధంగా సమన్వయం చేస్తారు.**

సేవాభారతి కార్యక్రమాల మీద ప్రతిరోజు సమీక్షా సమావేశం జరుగుతుంది. కార్యక్రమాలు ఏం జరిగాయి, సమస్యలు ఏమిటి, తరువాత రోజు చేయాల్సిన పని, అనుకున్న పని ఎంతవరకు అయింది వంటి అంశాల మీద సమీక్ష అది. క్షేత్రస్థాయి కార్యకర్తలకు పెద్దలు సూచనలిస్తారు. దాని ప్రకారం ఎప్పటికప్పుడు నివేదిక వస్తుంది. ఏది అవసరం? మనం ఏమి ఇవ్వగలుగుతున్నాం? అవసరమయినవి అందించగలుగుతున్నామా లేదా? సహాయ సామాగ్రి చాలా చోట్ల నుంచి వస్తుంది. వేరే రాష్ట్రాల్లో నుంచి వస్తోంది. ఈ సామాగ్రిని సమన్వయం చేయడం, వరదలు వచ్చినప్పుడు కావలసిన చోట్లకి పంపించడం ఒక సవాల్. కనుక, సమీక్ష చేస్తాం. దాన్నిబట్టి గ్రౌండ్‌లో ఉన్న కార్యకర్తలు సర్వే చేసి ఏవైతే అవసరం ఉంటాయో అవి ఇక్కడి నుంచి పంపిస్తారు.

**ప్రకృతి విపత్తులు ఎప్పుడూ ఆకస్మికమే. మరి సహాయానికి సన్నద్ధత ఏ విధంగా సాధ్యమవుతుంది.**

సేవాభారతి ఎన్నో ఏళ్ల నుంచి సేవా కార్యక్రమాలు చేస్తోంది. కనుక, సహజంగానే ప్రశిక్షణ ప్రత్యేకంగా ఇవ్వనప్పటికీ ఒకరి నుంచి ఇంకొకరికి స్ఫూర్తి కలుగుతుంటుంది. ఈ సంవత్సరం నుంచి సేవాభారతి ఆపద ప్రబంధన్ అనే ఒక విభాగాన్ని పెట్టింది. ఇలాంటి విపత్తులు వచ్చినప్పుడు మన సన్నద్ధత ఎలా ఉండాలి, అదేవిధంగా, ఏ పనిచేస్తే మేలు జరుగుతుందనే దానిపై కార్యకర్తలకు శిక్షణ ఇస్తారు. గత రెండు సంవత్సరాలుగా అఖిల భారత స్థాయిలో ఈ శిక్షణ ఇస్తున్నారు కూడా. మొన్న జులైలో మొదటిసారిగా హైదరాబాద్ నెక్లెస్ రోడ్‌లో వరద సహాయక సన్నద్ధతకు సంబంధించిన కార్యక్రమం

# ఇదంతా సాధ్యం!

నిర్వహించారు. అది ట్రైల్ రన్. ఆర్మీ, రాష్ట్ర స్టేట్ పోలీస్, ఫైర్ సర్వీసెస్, జిహెచ్ఎంసి, రకరకాల ప్రభుత్వ రంగ సంస్థలను కూడా పిలిచారు. అదే విధంగా ఆర్మీవారు మొదటిసారిగా సేవాభారతిని పిలిచారు. కారణం, సమన్వయం కావచ్చు, గ్రౌండ్‌లో కార్యకర్తలు ఉండడం కావచ్చు, నెట్‌వర్క్ కింది బస్తీలోకి వెళ్లడం కావచ్చు, నగరాలలో ఉన్నందువల్ల ప్రజలకు కనెక్ట్ కావాలి కాబట్టి సేవాభారతి అనే స్వచ్ఛంద సంస్థను పిలిస్తే బాగుంటుందనుకొని సేవాభారతిని కూడా అందులో కలిపారు. స్వయం సేవకులు, సేవాభారతి కార్యకర్తలకు స్వతహాగా సంవేదన ఉంటుంది. ఏదైనా కష్టమొస్తే తీర్చాలనిపిస్తుంది. కాబట్టి ప్రశిక్షణ సెకండరీ.

**కార్యకర్తల ఎంపికలో ప్రమాణాలేమిటి?**

సేవాభారతి కార్యకర్తలందరు స్వచ్ఛందంగా వస్తున్నవారే. సమాజంలో పాజిటివ్ ఎనర్జీ బిల్డప్ చేసేలా ఎవరైతే ఉంటారో వాళ్లందరినీ ఒకచోట చేర్చి వాళ్ల విషయ పరిజ్ఞానాన్ని సమన్వయం చేసి ఒక మంచి కార్యక్రమం నిర్వహిస్తుంటాం. మనది స్వచ్ఛంద సంస్థ కాబట్టి ఎవరైనా రావచ్చు, చేరవచ్చు. చాలామందికి సేవ చేయాలనుంటుంది. ఎలాగో తెలియదు. సేవాభారతి ఆ విధంగా ఉపయోగపడుతుంది.

**సేవాభారతి అన్ని వర్గాలకూ సేవలందిస్తుంది. హిందువులు మినహా, ఇతర వర్గాల నుంచి ఏ విధమైన స్పందన ఉంది.**

సేవ చేసేటప్పుడు మతమూ, కులమూ అనేది చూడలేము. అసలు వాటి ఆలోచనే లేదు. ఎవరికైతే కష్టమొచ్చిందో వాళ్ల కష్టం తీర్చడమే లక్ష్యం. కష్టంలో ఉన్నవాళ్ల కులమతాలు అడగడం మన సంస్కృతిలోనే లేదు. ఇక అవతలి వర్గాల స్పందన బాగుంటుంది. పైగా వారు, 'మాకు చాలా అపోహలు ఉండేవి, కానీ మీ సేవా కార్యక్రమాలు చూసిన తరువాత అవి నిజం కాదని తెలుస్తోంది. ఎందుకంటే అందరినీ సమానంగానే చూస్తారు. ఎవరినీ, ఏ వివరాలు అడగరు. చాలా సంతోషం' అన్న వ్యాఖ్యలు వచ్చిన సందర్భాలు చాలా ఉంటాయి.

**సేవాభారతి కార్యకర్తలు కూడా ఇబ్బందులు ఎదుర్కొన్న సందర్భాలు ఉన్నాయి. వాళ్ల ఇళ్లు కూడా మునిగిపోతుంటాయి, ప్రాణాలకు ముప్పు వస్తుంటుంది. అయినా దీక్షతో పని చేస్తుంటారు. దీనికి మూలం, ప్రేరణ ఏమిటి?**

సేవాభారతి కార్యకర్తలంతా ప్రధానంగా ఆర్ఎస్ఎస్‌తో స్ఫూర్తి పొందినవారే. సజ్జన శక్తిని మనం ఎలా జాగరణ చేయాలి, సజ్జన శక్తితో సామాజికంగా మార్పు ఎలా తీసుకురావాలి అన్న కోణం నుంచి సేవాభారతి పనిచేస్తుంది. ఇది నియమితంగా జరిగే క్రియ. సేవాభారతి కార్యక్రమాలు, ప్రకల్పాలు నియమితంగా ఉంటాయి. నిరంతరం జరిగే సేవా కార్యక్రమాలు ఎక్కువగా ఉంటాయి. ఎందుకంటే సేవాభారతి ప్రధాన లక్ష్యం సామాజిక మార్పు. సామాజిక మార్పు తీసుకురావాలంటే ఒకటి రెండు రోజులలో కాదు, నిరంతరం జరిగితేనే సమాజంలో మార్పు వస్తుంది. సేవాభారతి ఆ దిశలో పనిచేస్తోంది.



**సేవాభారతితోపాటు కార్పొరేట్ సంస్థలు, ఇతర సంస్థలు ముందుకు వస్తుంటాయి. సేవా భారతికి ఆ సంస్థలకి మధ్య ఎట్లాంటి వ్యత్యాసాన్ని చూడవచ్చు.**

వ్యత్యాసం అంటే నెట్‌వర్క్, క్షేత్రస్థాయిలో కార్యకర్తలు ఉన్న కారణంగా తక్కువ సమయంలో మనం బాధితులకు సహాయం అందించగలం. దాత ఇచ్చిన ధనం, వస్తువు సరైన వ్యక్తులకు చేరుతుందా లేదా అనేది సవాలు. మిగతా సంస్థలకు సేవాభారతికి ఉన్న తేడా నెట్‌వర్క్, నిబద్ధత కల కార్యకర్తలే. సేవాభారతి సేవ సరైన వ్యక్తులకు అందుతుందనేది అందుకే. దశాబ్దాల పనితీరు కారణంగా సమాజంలో ఏర్పడిన సదభిప్రాయమిది.

**బాధితులకు సహాయం, పునరావాసం ప్రభుత్వ బాధ్యత. ప్రభుత్వం దగ్గర ఆరోగ్యశాఖ, భద్రతదళాలు, వనరులుంటాయి. అయినా ప్రభుత్వాలు విమర్శలు ఎదుర్కొంటాయి. ఎందుకు?**

మొత్తం ప్రభుత్వం చేయాలనే అభిప్రాయానికి సమాజం కూడా రాకూడదు. కష్టంలో మిగతా సమాజమంతా సహకరించాలి. సేవాభారతి లక్ష్యం అదే. ప్రభుత్వం కొన్ని రాజకీయ పార్టీలతో ముడిపడి ఉంటుంది. కాబట్టి విమర్శలు వస్తుంటాయి. ప్రభుత్వం మీద విమర్శలు అంటే బాధిత వ్యక్తికి సహాయం చేరిందా లేదా, సరైన వ్యక్తిని గుర్తించారా లేదా అనేదే. మాదేమో స్వచ్ఛంద సేవ. వారిదేమో ప్రభుత్వ ఉద్యోగం. కనుక వ్యత్యాసం ఉంటుంది.

**సేవాభారతి కార్యకలాపాలలో పాల్గొనాలని వస్తురూపేణ కావచ్చు, ఆర్థికరూపేణగానీ తోడ్పాటు చేయాలనే వ్యక్తులు ఏ విధంగా సంప్రదించాలి.**

సేవాభారతికి Sevabharati.org అనే వెబ్‌సైట్ ఉంటుంది. వస్తురూపేణ ఇవ్వాలంటే అది కూడా ఆ వెబ్‌సైట్‌లో ఉంది. ధన రూపంలో సహాయం చేసేవారికి కూడా ఒక లింక్ ఉంది. రశీదులు ఇస్తారు. వస్తురూపంలో ఇవ్వాలనుకునే వారికి సేవాభారతి కార్యాలయంలో సంప్రదించినట్లయితే, వారిద్వారా వస్తువులను సేకరించి సరైన స్థలాలకి, ఖమ్మంలో కావచ్చు, విజయవాడలో కావచ్చు, వరంగల్‌లో కావచ్చు. అక్కడికి చేర్చే పనిని సేవా భారతి చేస్తోంది.

**ఇన్నేళ్ల సేవాభారతి కార్యకలాపాలలో మీరు మరిచిపోలేని అనుభూతులను మాతో పంచుకోగలరా?**

సేవాభారతి కార్యకర్తలు వాళ్ల ఇళ్లకు సొంతంగా నష్టమొచ్చినప్పటికీ ఇబ్బంది పడకుండా సేవకు ముందుకు వస్తున్నారు. ఖమ్మం జిల్లాలో కూడా ఇలాంటి ఘటనే జరిగింది. ఒక కార్యకర్త రెండో అంతస్తులో రెండు రోజులు ఉండి, ఆ తరువాత సేవాకార్యంలో పాల్గొన్నాడు. ఇది మానసిక సంసిద్ధతకు సంబంధించినది. అనారోగ్యంతో ఉన్నవారికి కొన్ని అత్యవసరం. మన కార్యకర్తలు ఆ మందులు బాధితులకిస్తారు. బాధితులకు సమయానికి మందులు ఇచ్చినప్పుడు చాలా ఆనందం అనిపిస్తుంది. వాళ్లు ఎంత కోటీశ్వరులు కావచ్చు, బీదవారు కావచ్చు. సర్వస్వం కోల్పోయిన తరువాత అందరూ సమానమే. వాళ్లు కష్టాల్లో ఉన్నప్పుడు ఆపన్నహస్తం అందించినప్పుడు అది చాలా ఆనందం అనిపిస్తుంది. ★

కథ

# కొత్త రెక్కలు

దేశరాజు

"ఏమే.. సార్ లేడా?" అని లోపల్నించి గట్టిగా అరిచింది ఇంటావిడ.

''ఉన్నారమ్మా.. బయట ఎవర్తోనో మాట్లాడతన్నారు" అంది ఆమె ఉండే గదివైపు అడుగులు వేస్తూ.

ఖరీదైన పటోలా సిల్క్ సారీ భుజాల మీదగా కప్పుకుని గది గుమ్మం దగ్గరకు వచ్చింది ఇంటావిడ.

పని మనిషిని చూసి, అటూ ఇటూ చూస్తూ "సరేలే.. నువ్వోసారి ఇటు రా" అని పిలిచింది.

గదిలోకి వెళ్లి అద్దం ముందు నిల్చుంటూ "బేబీ లేచిందా?" అని అడిగింది.

"ఇంకా లేదమ్మా" అంది పని మనిషి.

"సరేలే.. ఇలా వచ్చి, ఇది కాస్త పెట్టు" అంటూ చుట్టూ కప్పుకున్న చీరను ఎడమ చేతిపైకి తీసుకుంది.

అప్పుడు చూసింది, జాకెట్టు వెనుక వెలాడుతున్న రెండు కొసలనూ. గట్టిగాలాగి హుక్కు పెట్టింది పనామె.

దాంతో ఇంటావిడ దీర్ఘంగా నిట్టూర్చి "సరిగ్గా పెట్టావా?" అంటూ వెనక్కి తిరిగి అద్దంలో చూసుకుంటూ అడిగింది.

"పెట్టానమ్మా" అంది పనామె.

ఆ మెరిసిపోయే వీపూ, నిగారించే మడతలు చూస్తూ..'బగంతుడు ఈళ్లకే ఇట్లాంటి అందం ఎందుకిస్తాడో' అనుకుంది.

'అయినా, పైసలుంటే ఎట్లయినా బాగుంటారు' అనుకుంది మళ్లీ తనే, కిచెన్‌లోకి వెళ్తూ.

అన్ని అలంకరణలూ పూర్తి చేసుకుని బయటకు వచ్చిన ఇంటావిడ, హడావిడిగా వెళ్లిపోతూ "అంతగా అయితే, నాలుగు రోజులుండి.. మళ్లీ వచ్చెయ్యవే. సార్‌తో చెప్పి జీతం కూడా పెంచమంటా. జాగ్రత్తగా వెళ్లిరా" అంది.

"అలాగే, అమ్మా" అంటూ కారు దాకా వేగంగా వచ్చి.. డ్రైవర్ కంటే ముందే డోర్ పట్టుకుని కారులో ఎక్కుతున్న అమ్మగారికి సాయం చేసింది పనామె. కొంగు నడుము కిందకు వెళ్లిపోకుండా సుతారంగా పట్టుకుని అందించింది. ఆమె కూర్చున్నాక జుట్టు జాగ్రత్తగా పక్కకు తీసి, భుజాల మీదుగా సర్దింది. తరువాత మోకాళ్ల దగ్గర కుచ్చిళ్లు సర్ది, వాటిని పాదాల వరకూ సరిగా లాగుతూ.. ఆమె కాళ్లకు నమస్కరించుకుంది.

ఇంటావిడ అది గ్రహించింది. దాంతో "చాల్లే.." అంది కాస్త కంగారుగా.



హ్యాండ్ బ్యాగులోంచి మూడు వేలు బయటకు తీసిందావిడ. మళ్లీ ఏమనుకుందో, రెండు అయిదొందల నోట్లు లోపల పెట్టేసి.. రెండు వేలు పనామె చేతిలో పెట్టింది.

"ఉండనీ, అవసరానికుంటాయి" అంది.


"మొన్నే జీతం ఇచ్చినారుగామ్మా" అంటూనే ఆ నోట్లను జాకెట్లో పెట్టేసుకుంది పనామె.

కారు ముందుకు కదిలింది. వెళ్లిపోతున్న కారును చూస్తుంటే పనామె కళ్లల్లో అప్రయత్నంగా నీళ్లు తిరిగాయి.

ఆమె ఆలోచనలు వెనక్కు తిరిగాయి.

* * *

హైద్రాబాద్ మహా నగరంలోని విశాలమైన రోడ్డు మీద ఆటో వేగంగా దూసుకుపోతోంది. పొద్దుటి గాలి చల్లగా, హాయిగా తగులుతూ రాత్రి రైల్లో చేసిన ప్రయాణ బడలికను తీరుస్తోంది. ఒక పెద్దాయన, పెద్దావిడ, ఒకమ్మాయి, ఆ అమ్మాయి ఒళ్లో ఓ చంటిబిడ్డ ఆటోలో ఇరుక్కుని కూర్చున్నారు. వాళ్లు రోడ్లపై భవనాలను ఏ మాత్రం మొహమాటం లేకుండా



కళ్లింత చేసుకుని చూస్తున్నారు. కొన్ని మరీ ఎత్తుగా ఉండే సరికి ఆ అమ్మాయి ఆటోలోంచి తల బయటకు పెట్టి మరీ చూస్తూ, విస్తుపోతోంది. ఇంతలో వచ్చిన అద్దాల బిల్డింగ్‌లో వీళ్లు ఎక్కిన చిన్న ఆటో పే..ద్ద బస్సంత సాగి సర్రున మాయమై పోయేసరికి– ప్రపంచంలో ఏడు వింతలుంటాయని తెలియని వాళ్లు దాన్నే మొదటి వింతగా నోరెళ్లబెట్టుకుని చూశారు. సంభ్రమంగా ఒకరి ముఖాలు ఒకరు చూసుకున్నారు.

అంతటి మహానగరంలో తమ కూతురు ఉండబోతోందన్న ఊహ పెద్ద వాళ్లిద్దరినీ ఆనందంలో తేలియాడిస్తోంది. ఇంతకీ 'ఇంత పెద్దూరులో అల్లుడు ఏం పనిజేస్తున్నాడో' అనుకున్నాడు పెద్దాయన మనసులో. 'ఇంత ఘనంగా ఉన్న ఊరంట నా బిడ్డ ఎట్ట బతుకుతుందో' అనుకుంటూ ఏమైనా చంటిదానిదే అదృష్టం అనుకుని, కూతురు ఒళ్లో నిద్రపోతున్న పిల్లని ముద్దాడింది పెద్దావిడ. ఆ అమ్మాయి పైకి మురిసిపోతూనే, లోపల్లోపల భయపడుతోంది 'బతుకెట్టా ఉడబోతందా?' అని.

వీళ్ల మనోభావాలతో సంబంధంలేని ఆటో దూసుకుపోతూనే వుంది. కాసేపటికి పెద్ద పెద్ద ఎత్తయిన భవనాలు, రంగురంగుల అద్దాల మాల్స్, విశాలమైన ఆవరణలు మాయమైపోయి, చిన్నపాటి భవంతులు ప్రత్యక్షమయ్యాయి. వాటితోపాటే పాడుబడిన మేడలు, సగం కట్టి వదిలేసిన అపార్ట్‌మెంట్‌లు, అక్కడక్కడ చెత్త కుప్పలు కనిపించడంతో– తాము 'ఇందాకటి ఊరులోనే ఉన్నామా? లేక వేరే ఊరులోకి వెళ్లిపోతున్నామా?' అని ఆశ్చర్యపోయారు ఆటోలోని ముగ్గురూ.

ఇంతలో పెద్దాయన జేబులోని చిన్న ఫోను మోగింది.

"ఎక్కడున్నారు?" అని అడిగాడు అల్లుడు. మామ చెప్పలేకపోయాడు. ఫోను ఆటో ఆయనకు ఇమ్మన్నాడు. ఆటో ఆయన చెప్పిన మాటలు విని ఆశ్చర్యపోయి, "అక్కడికి ఎందుకు పోయారు?" అని అడిగాడు.

"ఏమో, నాకెట్ల తెలుస్తది. మీవోళ్లని అడుగు. ఇప్పుడు యాడకు తీస్కరావలో సక్కగ చెప్పు" అన్నాడు ఆటోవాడు.

అల్లుడు చెప్పాడు. మరికాసేపటికి ఆటో మామూలు మేడలు, పాత అపార్ట్‌మెంట్‌లు, కిరాణా షాపులు, టీకొట్లు ఉండే ప్రాంతంలోకి ప్రవేశించింది. అప్పుడు ఆటోలోని వారికి కాస్త ఊపిరి వచ్చింది.

'ఇదంతా మన ఊరి దగ్గర టౌన్ లెక్కే ఉంది' అనుకున్నారు.

ఇంతలో ఆటో ఓ టీకొట్టు దగ్గర ఆగింది. ఆటో డ్రైవర్ అక్కడి వాళ్లని అడ్రస్ అడిగాడు.

“ఇట్ల సక్కగ పోయి రైట్ తీస్కో. తరువాత లెఫ్ట్ తీసుకుని ముందకు పోతే..” అంటూ ఒకడు అడ్రస్ చెబుతుండగానే, మరొకడు కలుగజేసుకుని ఎక్కడకు పోవాలో తెలుసుకుని..

“అయ్యన్నీ కావుగానీ, ఒగ పనిజెయ్.. అటు చూడు ఆ గల్లీలెల్లి నీల్లొస్తున్నాయ్ గదా. అట్లా ఎంబడి పో. అంటే ఉల్టా అన్నట్టు. నీళ్లు ఎటు తిరుగుతుంటే అటే.. పో. నువ్వడిగిన ఇంటి దగ్గరుంటవ్” అని చెప్పాడు.

ఏదో భారీ వర్షం కురిసినట్టు ఆ సిమెంట్ రోడ్డు వెంట నీళ్లు ప్రవహిస్తూనే ఉన్నాయి. సందులు గొందులు తిరుగుతూ నీళ్ల వెంట పోయిన ఆటో, నీళ్లు ఎక్కడ్నించి వస్తున్నాయో కనిపెట్టలేక పోయిందిగానీ, అడ్రస్‌ను మాత్రం దొరికిచ్చుకుంది.

‘‘బావున్నావా బాబూ’’ అంటూ అల్లుడిని పరామర్శిస్తూ ఆటో దిగారు పెద్దవాళ్లిద్దరూ.

మొగుడ్ని చూసి సిగ్గుపడుతూ, మురిసిపోతూ, నవ్వుకుంటూ.. చంటిదాన్ని మొగుడికి అందించింది ఆమె.

* * *

అలా సుమారు పది, పన్నెండేళ్ల క్రితం ఆటో దిగిన ఆ అమ్మాయే, ఇప్పుడు ఆరితేరిన పనామె అయ్యింది.

చంటి బిడ్డను ఎత్తుకుని వచ్చినామె, తరువాత చంటాడ్ని కనింది. ఏనాడూ మొగుడును ఇది కావాలి, అది కావాలి అని అడగలేదు. నగరపు సొగసులకు చిక్కలేదు. పైసాపైసా కూడ బెట్టింది. ఆమె ఒక్క పొద్దు లేవలేకపోతే, ఆ ప్రాంతంలోని సుమారు అరడజనుకుపైగా ఇళ్లల్లో అల్లకల్లోలం చెలరేగే అంత పనిమంతురాలనిపించుకుంది. పాచి పనులు, గిన్నెలు

సిటీలో అన్నీ మోసాలని అందరూ అంటారుగానీ, చుట్టూ ఇంతమంది దయచూపుతుంటే మనకేటి లోటు’ అని మొగుడు పెళ్లాలిద్దరూ అనుకునేవారు. అలా ఇద్దరూ రెక్కలు ముక్కలు చేసుకుని బతుకు బండిని ఓపికున్నంతలోనే ఒడ్డుకు చేర్చాలని తాపత్రయపడుతున్నప్పుడే ఈ కుటుంబం పరిచయం అయ్యింది.



తోమడం, బట్టలుతకడం ..ఒక్కటేమిటి ఏం చెప్పినా చేసేది. చంటి పిల్లల ముడ్లు కడిగేది. డైపర్లు మార్చేది. ఆదివారాలు అమ్మగార్ల తలలకు హెన్నా పెట్టేది. అడక్కుండానే వంటింట్లో సామాన్లు సర్ది పెట్టి, అల్మారాలను సుబ్బరంగా తుడిచేది. దాంతో అందరూ ఆమె పట్ల ఆదరం చూపారు. పిల్లల స్కూలు ఫీజులకు జీతంలో పట్టుకోకుండానే డబ్బులు ఇచ్చేవారు. విరిగిపోయిన బొమ్మలు, సగం రాసి వదిలేసిన నోట్సులు, బిగుతైపోయిన బట్టలు పిల్లలకు దొరికేవి. తమకు మోజు తీరిపోయిన చీరలను పనామెకు ఇచ్చేసేవారు. పండుగలకీ, పబ్బాలకీ తక్కువ రకానివే అయినా కొత్త చీరలు పెట్టేవారు.

“సారువేమైనా ఉంటే ఇయ్యరామ్మా, మా ఆయన తొడుక్కుంటాడు” అని అడిగి మొగుడుకు కూడా లోటు లేకుండా చూసేది. ఆ మొగుడు మంచివాడు కాకపోయినా, చెడ్డవాడు కాదు. అంటే, ఆమెలా డబ్బులు కూడబెట్టడు, అలాగని పనిజేసి సంపాదించిందంతా తాగుడుకే తగలేయడు.

‘సిటీలో అన్నీ మోసాలని అందరూ అంటారుగానీ, చుట్టూ ఇంతమంది దయ చూపుతుంటే మనకేటి లోటు’ అని మొగుడు పెళ్లాలిద్దరూ అనుకునేవారు. అలా ఇద్దరూ రెక్కలు ముక్కలు చేసుకుని బతుకు బండిని ఓపికున్నంతలోనే ఒడ్డుకు చేర్చాలని తాపత్రయపడుతున్నప్పుడే ఈ కుటుంబం పరిచయం అయ్యింది.


ఆ కుటుంబానికి ఆ బస్తీ మొదట్లో ఇండిపెండెంట్ హౌస్ వుంది. అప్పడప్పుడే రియలెస్టేట్‌లో కలిసి వస్తూండటంతో–ప్రస్తుతం ఉంటున్న ఇంటి మీద ఇంకో ఫ్లోర్ లేపారు. ‘పిల్లలు పెద్దవాళ్లవుతున్నారు. చదువుకోవడానికి ఉంటాయ’ అని పైన రెండు రూమ్‌లు వేసాడు. ఆపైన ప్లాస్టిక్ రేకులతో షెడ్డులా కట్టి, పార్టీలకు వేదికగా చేసుకున్నాడు.

డబ్బు ఎప్పుడూ, వస్తూనే బద్ధకాన్ని వెంటేసుకుని వస్తుంది. అందుకే పిల్లలు ఎదిగొచ్చిన ఇంట్లో పని చేసుకోలేక ఇంటావిడ ఆపసోపాలు పడిపోయేది. ఓ పక్కన చిట్టీల వ్యాపారం పెరిగింది. మరోపక్క కిట్టీ పార్టీల కొత్త హడావిడి మొదలయ్యింది. అందుకే పనామెను తనకు మాత్రమే పనిచేసేలా పెట్టుకో వాలనుకుంది. అలాగే, వ్యాపార పనుల కోసం ఆయనకూ తిరుగుడు ఎక్కువయ్యింది. ఓ డ్రైవర్‌ని పెట్టుకుంటే బావుంటుందనుకున్నాడాయన.

అతడికి అదే బస్తీలో బాగా లోపలకు, వెస్ట్ ఫేసింగ్‌ది ఓ నాలుగు వందల గజాల స్థలం ఉంది. అక్కడ సిమెంట్ ఇటుకలతో, రేకులతో రెండేసి గదుల చొప్పున రెండు వాటాలు వేసాడు. ఒక దాంట్లో పనిమనిషి కుటుంబం, రెండో దాంట్లో డ్రైవర్ కుటుంబం ఉండాలి. ఆ రెండు కుటుంబాల్లోని ఆడామగా తమ ఇంటికే పనిజేయాలి. అందుకు మామూలుగానే జీతం ఇస్తారు. ఇంటికి అద్దె ఏమీ తీసుకోరు. ఈ షరతులకు ఒప్పుకుని డ్రైవర్ కుటుంబం వెంటనే వచ్చి చేరిపోయింది.

పనామె మాత్రం ఆలోచనలో పడిపోయింది. ‘నలుగురు నాలుగు జేతులేసేదీ, ఈమె ఒక్క చెయ్యేసేదీ సమానమైతదా? ఈమెను నమ్ముకొని అందర్నీ కాదంటే.. రేపు మల్ల ఏమైన తేడ వస్తే?’ అని తీవ్రంగా ఆలోచించింది.

కానీ, ఇంటి కిరాయి మిగులుతుంది, మొగుడికి కూడా మంచిగ పని దొరుకుతుందని ఒప్పేసుకుంది. ఆ రియలెస్టేట్లు, ఆళ్ల వ్యాపారాలు, ఆళ్ల పార్టీలు తెలిసిన మొగుడు వెంటనే ఎగిరి గంతేసి



ఒప్పేసుకున్నాడు.

రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరుగా సాగుతోంది. ఆ ఇంట్లో అన్నమాటూ వని ఉంటోంది. వచ్చేవాళ్లందరికీ టీలు, కాఫీలు, టిఫిన్లు చేయడం, అందివ్వడం, రాత్రిళ్లు పార్టీలు.. అందుకు అన్నీ వండటం, అమర్చడం, తరువాత కడగడం, తుడవడం–ఒక్కటేమిటి ఎన్నో పనులు. కాకపోతే, వెజ్ అయినా, నాన్ వెజ్ అయినా ఎప్పుడూ మిగులుతూనే ఉండేది. వాటితో పనామె ఇంట్లోని నలుగురి పొట్టలు నిండిపోయేవి. ఆ నిండుదనం శరీరపు నిగారింపులోనూ కనిపించడం మొదలయ్యింది. అది ఆ ఇంటి వాళ్ల కంటిచూపును దాటిపోలేదు. కంటగింపు కాకుండానూ పోలేదు. అందుకే క్రమేణా విసుగులూ, కోపాలూ ఎక్కువయ్యాయి. అయినా, 'ఎట్టేవాల్లు ఓ మాటనరేటి?' అనుకుంటూ పనోళ్లు పదేళ్లు నెట్టు కొచ్చేశారు.

కానీ, అతి త్వరలోనే వారికొక అగ్నిపరీక్ష ఎదురయ్యింది.

ఇంటర్ చదువుతున్న పనామె కొడుకు ఫస్టియర్‌లో 85శాతం మార్కులు సాధించడం ఆ కుటుంబంలో సంతోషాన్ని, యజమాని కుటుంబంలో కలకలాన్ని రగిలించింది.

"ఎందుకే వాడ్నలా కాల్చుకు తింటావు. ఎంత చదివి, ఎన్ని మార్కులు తెచ్చుకుంటే ఏం లాభం? ఏదో పని చేసుకోవలసిందేగా?" అని ఇంటావిడ ముఖం మీదే అనేసింది, అక్కసుగా.

ఆమె విసురు ఏ మాత్రం పట్టనట్టు "ఆడు, ఆడంతట ఆడే సదువుకుంటాడమ్మా. మేమేమీ అనమాడ్ని. సాఫ్టేరు చేయాలని కలటమ్మా. మొన్న సెప్తన్నాడు" అంది పనామె మురుసుకుంటూ.

''ఇంజినీరింగే?'' అంది, ఇంటావిడ ఆశ్చర్యపోతూ.

"అదే కావల్సునమ్మా, ఆడు ఇంకేదో పేరన్నాడు. అది చేస్తే మంచి కంపెనీలల్ల జాబొస్తదని, పైసలు కూడా మంచిగ ఇస్తారని అంటున్నాడు. ఏటవుద్దో సూడాల" అంది తన ధోరణిలో పనామె.

ఇంటామె విసవిసా వంటింటిలోంచి లోపలి బెడ్రూమ్‌లోకి వెళ్లిపోయింది.

పౌడర్లు పూసుకుని, బుస్సుమని బాడీ స్ప్రే కొట్టుకుంటున్న మొగుడిని చూడగానే "చూశారా, ఆ వెధవ ఏకంగా బీటెక్ చేస్తాడుట" అంది చిరచిర లాడుతూ.

ఆయనేమీ మాట్లాడకుండా 'ఎవరూ?' అన్నట్టు చూశాడు.

"ఇంకెవడు, వాడే. ఫ్రీగా ఇల్లు ఇచ్చి, కుటుంబం అంతటినీ నెత్తి మీద పెట్టుకుని మేపుతున్నారుగా?" అంటూ ఉద్రేకంతో ఊగిపోయిందావిడ.

ఆయనకు సుపుత్రుడు గుర్తుకు వచ్చాడు. "దబ్బు రుచి మరిగాడు. మంచి స్నేహాలే పడుతున్నాడు. తోవలోనే ఉన్నాడు. రేపు నేను పాలిటిక్స్ లోకెళ్తే, వాడూ వెనకాలే వస్తాడు కదా. చదువంటావా? మనకెందుకే? ఏదో నామ్ కే వాస్తే ఉంటే చాలదా? చదువుకునే వాళ్లకంటే వాడు ఎక్కువే సంపాదిస్తాడు" అన్నాడు.

"అదే, ఆ నామ్ కే వాస్తే అయినా ఉండాలి కదా? పనిదాని కొడుకు ముందు పోతుంటే, వీడు వెనుక నడవాలా?" అని నిలదీసిందావిడ.

''మాట్లాడ్తాలేవే'' అనేసి అతడు అప్పటికి బయటపడ్డాడు.

ఓ రోజు రాత్రి పార్టీ పూర్తయ్యాక, అంతా క్లీన్ చేస్తూ పనామె మొగుడు ఎదురు పడ్డాడు. కాసేపు వాడితో ఆ మాటా, ఈ మాటా మాట్లాడి "ఏమ్రా, ఏమంటున్నాడు నీ కొడుకు? ఆ పెద్దపెద్ద సదువులవీ నీతోని కావుగానీ.. చక్కగా డ్రైవింగ్ నేర్చుకోమను. మంచిగ ఉంటుంది. మనకాడే ఉంటడు. చేతిలో పనుంటే దాని విలువే వేరు. నీకు తెల్వదారా?" అన్నాడు.

"అట్లాగే, అయ్యా.. ఆడితో చెప్తా" అన్నాడు పనామె మొగుడు.

వాడేదో తేడాగా వాగుతాడు, నయానో, భయానో ఒప్పించాలని అనుకున్న ఆయనకు, వాడు అంత మామూలుగా ఒప్పేసుకోవడం అనంతృప్తి కలిగించింది. అయినా జరగబోయేది తమకు మేలే కాబట్టి నిశ్శబ్దంగా వెళ్లిపోయాడు.

అయ్యగారూ. అమ్మగారూ అన్న మాటలను పనామె, ఆమె మొగుడూ తర్కించుకున్నారు.

'దేవుళ్లాటోల్లు డ్రైవర్ పనిచ్చి పైసలిస్తామంటుంటే ఇంకా సదువెందుకే?" అన్నాడతను

"మన పిల్లోడు సక్కగ సదువుతుంటే నిప్పులు పోసుకునేటోళ్లు దేవుల్లెట్లా అగుతారూ?" అంది పనామె.

"ఏటి, సదివేసి అమెరికా ఎలిపోతాడనే? డాలర్లు ఒంపేస్తాడు, ఓయమ్మ కొంగుసాచీవే.." అన్నాడతను.

"డాలర్లే పంపుతాడో, రూపాయలే పంపుతాడో.. నానేటి ఆశపడ్నానా? అమ్రికా పోకపోతే.. అమీర్పేట్లోనే ఉంటాడు. ఇప్పుడు ఏటయిందంట? ఈడదాకా వస్తామని అనుకుంటిమా మనం, ఇప్పుడు రాలే" అని ఎదురు ప్రశ్నించిందామె.

''నా కొడుకు సదువుకుంటే గొప్పోడు కాకపోయేట్టయితే.. ఆలకెందుకంట అంత కడుపుమంట?" అని నిలదీసింది.

"నీకర్థంగాట్లే.. మనమెప్పుడూ ఆళ్ల సేతికిందనే ఉండాల. ఆళ్ల దయ, దరమం మీద ఆదారపడుకోని బతుక్కోవాల. పదేండ్ల పైసంది ఈ కుటుంబాన్ని సాకుతున్నాం. రేపు నా కొడుకు, ఆడి పెండ్లాం, పిల్లలు గూడా.. ఈళ్ల దయాదాక్షిన్యాలపైనే బతకాల్నా? ఎంత ఇసం నింపుకున్నారు ఈల్ల కడుపులల్ల. ఇన్నాళ్ల సంది తెల్వకనేపాయె" అంటూ చేతులు తిప్పుతూ తిట్టుకుంటూ దుమ్మెత్తి పోసింది. నోటితో కాండ్రిచి పూసింది.

'పాచిపని చేసుకునేదైనా పెండ్లాం.. పెండ్లమే' అని ఆమె తెలివికి తలొగ్గేశాడు మొగుడు.

* * *


''ఓ.. యాడజూస్నా.. అల్లంత ఎత్తున ఆకాశంలోకెళ్లి అపార్టుమెంట్లు కడతన్నారు. ఏ మూలకు పోయినా నాలుగిల్లు దొరకవా ఏటి, పనిజేసుకోనీకి?" అనేదే ఆమె ధైర్యం. ఆ ధైర్యంతోనే కుటుంబతో కలిసి నగరానికి మరోవైపు ప్రయాణం ప్రారంభించిందామె. ఆత్మశుద్ధిలేని అభివృద్ధిని చెమటతో ప్రక్షాళన చేయాలనుకుంటున్నారు వాళ్లు. తాము రెక్కలు ముక్కలు జేసుకున్నారు. పిల్లలైనా చాకిరీని తప్పించుకుని రెక్కలిప్పుకుని పైకి పైపైకి ఎగరాలన్నదే పనామె ఆశ. పనామె, ఆమె మొగుడు, కూతురు ఆటోలో ఇరుక్కుని కూర్చున్నారు. మరో ఆటో ట్రాలీలో సామాను వేసుకుని, స్నేహితుడి బైక్‌పై వెనుకే వస్తున్నాడు కొడుకు. ఒకప్పటి బెరుకు లేదు ఆమె ముఖంలో, పైగా కుటుంబం తోడుందన్న ధీమా తొణికిసలాడుతోంది.


'నీళ్లలో తడిసినవాళ్లు బట్టలు మార్చుకుంటే, చెమటలో తడిసినవాళ్లు చరిత్రను మారుస్తార'ని ఆ ఆటో వెనుక రాసి ఉన్నట్టు వాళ్లెవరికీ తెలియనే తెలియదు.

పౌడర్లు పూసుకుని, బుస్సుమని బాడీ స్ప్రే కొట్టుకుంటున్న మొగుడిని చూడగానే "చూశారా, ఆ వెధవ ఏకంగా బీటెక్ చేస్తాడుట" అంది చిరచిర లాడుతూ. ఆయనేమీ మాట్లాడకుండా 'ఎవరూ?' అన్నట్టు చూశాడు.



వచ్చేవారం కథ..
**మళ్లీ మైదానంలోకి**
సరస్వతి కరవది






# మదర్సాలు విద్యా హక్కును హరిస్తున్నాయి

కొన్ని మదర్సాలలో విద్య ఇస్లాం ఆధిక్యం గురించి బోధిస్తుంది. విద్యాహక్కు చట్టం నిర్దేశించిన తీరులో ప్రస్తుత ప్రమాణాలకు తగ్గట్టు ఆ పాఠశాలలో విద్య లేదు. ఇవి దేశ అత్యున్నత న్యాయస్థానానికి బాలల హక్కుల పరిరక్షణ జాతీయ కమిషన్ ఇచ్చిన నివేదికలోని అంశాలు. కొన్నికొన్ని మదర్సాల వారు ఇచ్చే పాఠ్య పుస్తకాలు ఇస్లాం ఆధిక్యం గురించి బోధిస్తాయని, ఉత్తరప్రదేశ్‌లోని దారుల్ ఉలూమ్ దేవ్‌బంద్ మదర్సాలో బోధనలు తాలిబన్‌ను తయారు చేస్తాయని కూడా కమిషన్ వెల్లడించింది.

ఉత్తరప్రదేశ్ మదర్సా విద్యా బోర్డు చట్టం 2004 రాజ్యాంగ విరుద్ధమంటూ అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో దాఖలైన వ్యాజ్యం నేపథ్యంలో బాలల హక్కుల రక్షణ కమిషన్ తన నివేదికను సమర్పించింది. భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 14 ప్రకారం అలాంటి విద్య సెక్యులర్ సూత్రాలకు విరుద్ధమనీ, ప్రాథమిక హక్కులకు భంగకరమనీ కూడా అలహాబాద్ హైకోర్టు ఇంతకు ముందు తీర్పు ఇచ్చింది. అయితే భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ హైకోర్టు తీర్పు మీద ఈ ఏప్రిల్ 5న స్టే విధించారు.

మదర్సాలు సమగ్ర విద్యను అందించడానికి ఏమాత్రం సరికానివని కమిషన్ సుప్రీంకోర్టుకు నివేదించింది. విద్యా హక్కు చట్టం నిర్దేశించిన మేరకు మదర్సాలు పాఠ్య ప్రణాళికల నిర్మాణంలో విఫలమైనాయని కూడా ఆరోపించింది. మదర్సాలు అందిస్తున్న విద్య అసంతృప్తికర నమూనా మాత్రమేననీ, పైగా రాజ్యాంగ ఉల్లంఘన కూడాననీ కమిషన్ తేల్చింది. నిజానికి విద్యా హక్కు చట్టం పరిధి నుంచి మదర్సాలను మినహాయించినప్పటికీ వీటిలో చదివే విద్యార్థులకు రాజ్యాంగం ప్రసాదించిన 21 ఎ ఆర్టికల్ మేరకు విద్యాహక్కు వర్తిస్తుందని కమిషన్ తెలియచేసింది. ఈ హక్కును ఏ న్యాయవ్యవస్థ నిరాకరించలేదని కూడా చెప్పింది.

సాధారణ విద్యకు ఏ విద్యార్థిని దూరం చేసినా చట్టం ముందు అంతా సమానం అన్న విధానానికి అది భంగకరమని వెల్లడించింది. కాబట్టి ఉత్తరప్రదేశ్ మదర్సా విద్యా చట్టం బాలల హక్కులను నిరోధించే పరికరమని వ్యాఖ్యానించింది. సాధారణ ప్రాథమిక విద్య, ఏకరూప వస్త్రధారణ, మధ్యాహ్న భోజన పథకం, శిక్షణ పొందిన ఉపాధ్యాయుల సమక్షంలో విద్య అనే హక్కులకు బాలలు దూరమవుతారని కూడా కమిషన్ తెలియచేసింది. వీటికి దూరం చేయడమంటే విద్యాహక్కుకు దూరం చేయడమేనని కూడా వివరించింది. కొన్ని ఎన్‌సీఈఆర్‌టీ పుస్తకాలను అక్కడ ప్రవేశపెట్టినంత మాత్రాలన సాధారణ విద్యను అందించినట్టు కాదని కూడా కమిషన్ సుప్రీంకోర్టుకు నివేదించింది.



# కర్ణాటకలో గణపతికీ తప్పని అరెస్టు

కర్ణాటకలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ ఏదో ఒక సాకుతో హిందువులను వేధింపులకు గురి చెయ్యడం సర్వసాధారణం అయిపోయింది. ఒక హిందువుల పండుగలు వచ్చాయంటే, వేయి ఆంక్షల మధ్య వాటిని జరుపుకోవలసిందే. అది శ్రీరామనవమి అయినా, వినాయక చవితి అయినా, దుర్గపూజ అయినా. నిజానికి, కాంగ్రెసేతర ప్రభుత్వాలన్నీ కూడా తమ మైనార్టీ ఓటు బ్యాంకు కోసం సెక్యులరిజం ముసుగులో ఈ దేశంలోని మెజారిటీ హిందువులను ద్వితీయ శ్రేణి పౌరులుగా చూస్తున్నాయి. అందుకు తాజాగా కర్ణాటకలో వినాయక చవితి సందర్భంగా జరిగిన ఉదంతమే తార్కాణం.

కర్ణాటక రాష్ట్రంలో హిందువులకే కాదు వారి దేవుళ్లకు కూడా భద్రత కరువైందన్నది సుస్పష్టంగా నాగమంగళ జిల్లాలో జరిగిన ఉదంతమే రుజువు చేస్తోంది. వినాయక చవితి సందర్భంగా వినాయకుడికి పూజలు నిర్వహించి, నిమజ్జనం కోసం ఊరేగింపుగా తీసుకువెడుతుండగా, సమీపంలో గల మసీదులో నుంచి అల్లరి మూకలు రాళ్లు రువ్వాయనే ఆరోపణలు వచ్చాయి. దీనితో ఉద్రిక్తతలు పెరిగి, ఆ గొడవలో దాదాపు ఆరు దుకాణాలు అగ్నికి ఆహుతి కావడంతో పట్టణంలో సెక్షన్ 144 విధించారు. నిజానికి, హిందువులు ఏ పండుగ చేసుకుంటూ ఊరేగింపు తీసినా దేశం నలుమూలలా ఇదే జరుగుతోందన్న విషయం మనకు తెలిసిందే.

సెప్టెంబర్ 12న జరిగిన ఉదంతంలో ఆ రోజు అర్ధరాత్రి వరకూ పలువురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేయడంతో, మరురోజు కాలేజీలకు, పాఠశాలలకు జిల్లా యంత్రాంగం శెలవును ప్రకటించింది. కాగా, మరురోజు పోలీసులు

# చంద్రచూడ్ ఇంట మోదీ గణేశ పూజ



గణేశ్ చతుర్థి సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ భారత ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ నివాసానికి (సెప్టెంబర్ 11) వెళ్లి, పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. దీనితో సహజంగానే వివాదాలు రేపే ప్రయత్నం జరిగింది. ఇలా జరిగితే ఇక ప్రధాన న్యాయమూర్తి నిష్పాక్షికత ఎలా ప్రదర్శించగలరు అని శివసేన (ఉద్దవ్ ఠాక్రే) నాయకుడు, ఎంపీ సంజయ్ రౌత్ గగ్గోలు మొదలుపెట్టారు. ఇందువల్ల మహారాష్ట్ర స్పీకర్‌కు సంబంధించి సుప్రీంకోర్టులో ఉన్న కేసు మీద నిష్పాక్షికమైన తీర్పు వస్తుందా అన్నదే రౌత్ అనుమానమట. నిజమే, ఇది పండుగే. కానీ ఈ పేరుతో ప్రధాని ఎందరి నివాసాలకు వెళ్లారు అని అంటున్నారు రౌత్. రాజ్యాంగ సంరక్షకుని హోదాలో ఉన్నవారు ఒక రాజకీయవేత్తను కలుసుకుంటే ప్రజలకు వేరే సంకేతాలు వెళతాయని సంజయ్ రౌత్ వ్యాఖ్యానించడంతోనే వివాదం మొదలయింది. రౌత్, ఉద్దవ్ ఠాక్రే వర్గం రాజ్యసభ ఎంపీ ప్రియాంక చతుర్వేది కొంచెం అతి చేశారనే చెప్పాలి. అయితే ప్రధాని మోదీ ప్రధాన న్యాయమూర్తి ఇంటికి చవితి సందర్భంగా వెళ్లారనీ, ఇది సంస్కృతిలో భాగమని బీజేపీ సమాధానం ఇచ్చింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎందరో ప్రముఖులను తన ఇంటికి పిలిచారని, అందులో ప్రధాని ఒకరని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఎమ్మెల్యేల మీద మహారాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ తీసుకున్న నిర్ణయం మీద ఉద్దవ్ ఠాక్రే వర్గం సుప్రీంకోర్టుకు వెళ్లిన సంగతి తెలిసిందే. ప్రధాన న్యాయమూర్తి ఇంటికి ప్రధాని వెళ్లిన నేపథ్యంలో ఈ కేసు తీర్పు మీద సంజయ్ రౌత్ అనుమానాలు వ్యక్తం చేయడం విశేషం. షిండే వర్గంలోని వారే అసలైన శివసేన సభ్యులని స్పీకర్ ప్రకటించారు. కాబట్టి ఈ కేసు విషయంలో ప్రధాన న్యాయమూర్తి దూరంగా ఉండాలని కూడా రౌత్ సూచించారు. చవితి హడావుడి ముగిశాక అయినా ప్రధాన న్యాయమూర్తి మహారాష్ట్ర కేసును పరిశీలించాలని ప్రియాంక ట్వీట్ చేశారు. ప్రముఖ న్యాయవాది, సమాజ్‌వాదీ పార్టీ రాజ్యసభ ఎంపీ కపిల్ సిబల్ కూడా ప్రధాని, ప్రధాన న్యాయమూర్తి ఇంటికి వెళ్లడం వల్ల అనుమానాలు వస్తాయని వ్యాఖ్యానించారు. అయితే గతంలో కాంగ్రెస్ హయాంలో ప్రధాని, ప్రధాన న్యాయమూర్తి, ఇఫ్తార్ విందులో కలుసుకున్న సంగతేమిటని బీజేపీ ప్రశ్నించింది. అంటే, ఇది హిందూ పండుగ సందర్భం కాబట్టి విపక్షాలు ఇలా గోల చేస్తున్నాయన్నదే బీజేపీ వాదన. ★

---

వినాయకుడిని తీసుకువెడుతున్న ఫోటోను సోషల్ మీడియాలో విస్తృతంగా తిరిగింది. మాండ్యా పోలీసులు వినాయకుడి విగ్రహాన్ని 'అరెస్టు' చేయడంతో అక్కడి హిందూ సమాజంలో ఆగ్రహం కట్టలు తెచ్చుకుంది. ఈ ఫోటో వైరల్ కావడంతో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి పాపం, ఆగ్రహం కట్టలు తెంచుకుంది.

నిజానికి సెప్టెంబర్ 12న జరిగిన ఊరేగింపు పై అల్లరి మూకలు రాళ్లతో దాడి చేయడమే కాదు, పలు ఇళ్లపై, దుకాణాలపై, వాహనాలపై దాడి చేసి విధ్వంసం చేశారు. దుకాణాల ధ్వంసంతో యజమానులు లక్షలు నష్టపోవడమే కాదు, పట్టణాన్నంతా పొగ చుట్టేసింది వార్తాపత్రికలు ప్రచురించాయి. వీరిలో అత్యధికంగా రూ. 1.5 కోట్ల మేరకు నష్టపోయింది బట్టల దుకాణదారే. అంతేకాదు, 13 చిన్నాపొన్నా దుకాణాలు కూడా ఈ అల్లర్లలో ధ్వంసం అయ్యాయి. విషయం తెలుసుకొని వచ్చిన పోలీసులు అల్లరిమూకలను చెదరగొట్టే ప్రయత్నం చేశారు.

పెద్ద సంఖ్యలో జనం గుమిగూడడంతో పోలీసులు పరిస్థితిని అదుపు చేసేందుకు లాఠీ ఛార్జి చేశారు. దీనితో, అసలైన నిందితులను అరెస్టు చేయాలంటూ ప్రజలు పోలీసు స్టేషన్ ఎదుట ధర్నాకు దిగారు.

**ఇంతకీ పోలీసులు ఎక్కడ గణపతి విగ్రహాన్ని అరెస్టు చేశారు?**

సోషల్ మీడియాలో వైరల్ అయిన గణపతి విగ్రహం అరెస్టు ఫోటో మీద అది ఎక్కడిదనే విషయంపై తర్జనభర్జనలు జరిగాయి. తొలుత అది మాండ్యాకు చెందిన ఫోటో అని భావించినా, హిందువుల ఆరాధ్య దైవం 'అరెస్టు' బెంగళూరులో జరిగిందని తేలింది. వార్తాపత్రికలలో వచ్చిన కథనాల ప్రకారం, మాండ్యాలో తమ వర్గంపై జరిగిన దాడులకు నిరసగా బెంగళూరులో హిందువులు నిరసన వ్యక్తం చేస్తున్న సందర్భంగా, గణేశుని విగ్రహాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అంతేకాదు, అనుమతి లేకుండా టౌన్ హాల్ ప్రాంతంలో ప్రదర్శనలు నిర్వహిస్తున్నారనే సాకుతో బెంగళూరు పోలీసులు 40మంది హిందువులను అరెస్టు చేశారు. ఈ నిరసన కార్యక్రమాన్ని బెంగళూరు మెట్రోపాలిటన్ గణేష్ ఉత్సవ్ కమిటీ నిర్వహించింది.

అరెస్టు అనంతరం, ఆ ప్రదేశంలో పోలీసులను మోహరించి, హిందూ నిరసనకారుల నుంచి గణేశుని విగ్రహాన్ని లాక్కొని నిందితులను తీసుకువెళ్లే వ్యానులో పోలీసులు పెట్టారు. ఈ నిరసన ప్రదర్శనలను కవర్ చేసేందుకు వచ్చిన మీడియా ఫోటోగ్రాఫర్లు బెంగళూరు పోలీసులు హిందువుల దేవుడిని అరెస్టు చేస్తున్న చిత్రాలను తమ కెమెరాల్లో బంధించారు. విషయం తెలుసుకునేందుకు ప్రయత్నించిన ఒక మీడియా ప్రతినిధితో మాట్లాడుతూ, 'అనుమతి లేకుండా టౌన్ హాల్ ఎదుట నిరసన ప్రదర్శన చేసేందుకు కొందరు వ్యక్తులు ప్రయత్నించారు. ముందస్తు జాగ్రత్త చర్యగా, దాదాపు 40మంది వ్యక్తులను అదుపులోకి తీసుకున్నాం,' అంటూ ఒక పోలీసు చెప్పడం విశేషం. శాంతి యుతంగా ప్రదర్శన నిర్వహిస్తున్నా, వారు హిందువులు అనేసరికి సెక్యులర్ పోలీసులకు ఆగ్రహం రావడంలో ఆశ్చర్యం లేదు.

ఈ ఘటనపై బెంగళూరు దక్షిణ, ఎంపీ తేజస్వీ సూర్య స్పందిస్తూ, కాంగ్రెస్ నాయకత్వంలోని కర్ణాటక ప్రభుత్వం హిందువుల మనోభావాలను గాయపరుస్తోందని మండిపడుతూ ఎక్స్‌పై పోస్ట్ చేశారు. 'పోలీసు వాహనంలో వినాయకుడి విగ్రహాన్ని చూడటం ఆందోళన కలిగించింది. కోట్లాదిమంది హిందువుల విశ్వాసాలను చిన్నబుచ్చుతూ, మా దేవుళ్లను అవమానించాలని కంకణం కట్టుకున్నట్టు కాంగ్రెస్ ప్రయత్నిస్తోంద'ని ఆగ్రహంతో ట్వీట్ చేశారు. ★



# అది పోర్ట్‌బ్లెయిర్ కాదు ‘శ్రీవిజయపురం’

వలసవాద మనస్తత్వం నుంచి దేశాన్ని బయట పడేసి, మన వారసత్వ గొప్పతనాన్ని తెలిపేందుకు ప్రధాని మోదీ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను అందరం స్వాగతించాలి. పాఠ్యపుస్తకాలలో మార్క్సిస్టు చరిత్రకారులు రాసిన, వక్రీకరించిన చరిత్రను సరి చేయడం నుంచి ప్రముఖ ప్రాంతాలకు, పట్టణాలకు వాటి అసలు పేర్లను పెట్టడం వరకూ ఎన్నో మార్పులు జరుగుతున్నాయి. తాజాగా, వలసవాద మనస్తత్వం నుంచి బయటపడాలన్న నిబద్ధతకు ఒక తార్కాణంగా అండమాన్ – నికోబార్ రాజధాని అయిన పోర్ట్ బ్లెయర్ పేరును ‘శ్రీవిజయపురం’గా మార్చినట్టు, ప్రధాని మోదీ సోషల్ మీడియా ‘ఎక్స్’పై పోస్ట్ చేశారు.

అండమాన్ నికోబార్ ద్వీపవాసుల సుసంపన్న చరిత్రను, సాహసోపేతమైన నాయకులను గౌరవించడం కోసమే శ్రీవిజయపురమనే పేరు పెట్టడం జరిగిందంటూ పేర్కొన్నారు. దేశాన్ని వలసవాద వాసనల నుంచి విముక్తం చేయాలన్న ప్రధాని మోదీ దార్శనికతలో భాగంగా చేపట్టిన చర్య ఇది అంటూ, ‘ఎక్స్’పై హోం మంత్రి అమిత్ షా కూడా పోస్ట్ చేశారు. కేంద్ర పాలిత ప్రాంత చారిత్రిక ప్రాముఖ్యతను పట్టి చూపుతూ, స్వాతంత్ర్య పోరాటంలో, చరిత్రలో అసమానమైన ప్రాముఖ్యత కలిగిన ప్రదేశమిదంటూ వ్యాఖ్యానించారు. ఇంతకు ముందున్న పేరుకు వలసవాద వారసత్వ వాసనలు ఉండగా, శ్రీ విజయపురం అనేది మన స్వాతంత్ర్య పోరాటంలో సాధించిన విజయానికి, ముఖ్యంగా అందులో ఈ ద్వీపాలు పోషించిన ప్రత్యేక పాత్రకు సంకేతమని ఆయన అభిప్రాయపడ్డారు. చోళ సామ్రాజ్య కాలంలో ఈ ద్వీపాలు నావికాదళ స్థావరంగా ఉన్నాయని, నేడు కూడా మన వ్యూహాత్మక, అభివృద్ధి ఆకాంక్షలకు కీలక స్థావరంగా అవతరించేందుకు సిద్ధంగా ఉన్నాయని ఆయన అన్నారు. ఇది మన ‘తిరంగా’ను తొలిసారి నేతాజా సుభాష్ చంద్రబోస్‌జీ ఎగురవేసిన ప్రదేశం కావడమే కాదు, స్వతంత్ర్య దేశం కోసం వీర్‌సావర్కర్‌జీ, ఇత స్వాతంత్ర్య సమరయోధులు పోరాటం చేసి ఖైదు అయిన సెల్యులార్ జైలు ఉన్న ప్రదేశం కూడా ఇదేనంటూ ఆయన వివరించారు. ఈ చర్యకు నలు మూలల నుంచీ హర్షం వ్యక్తం అవుతుండడం గమనార్హం. ★



# బాంగ్లా హిందువుల మాటేమిటి అన్నందుకు...

అమెరికా పర్యటనలో ఉన్న రాహుల్ గాంధీ బాంగ్లాదేశ్‌లో షేక్ హసీనా ప్రభుత్వం కూలిన తర్వాత హిందువుల హననం గురించి మాట్లాడతారా అంటూ శామ్‌పిత్రోడాను ప్రశ్నించే యత్నం చేసిన ఇండియా టుడే మీడియా నెట్‌వర్క్ జర్నలిస్టుపై కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు దాడి చేయడం హిందువుల పట్ల ఆ పార్టీ వైఖరిని ప్రశ్నార్థకం చేస్తోంది. ఈ ఘటన టెక్సాస్‌లోని డల్లాస్‌లో జరిగింది. పలు బహిరంగ, రాజకీయ కార్యక్రమాల్లో రాహుల్ గాంధీ వచ్చి పాల్గొనవలసి ఉన్న సమయంలో జరిగింది. రాహుల్ అక్కడకు రాకముందు ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ (ఐఓసీ) చైర్మన్ శామ్ పిత్రోడాతో ప్రత్యేక ఇంటర్వ్యూ నిర్వహిస్తున్న సందర్భంగా విలేకరి శర్మ అడిగిన ప్రశ్న అక్కడి కాంగ్రెస్ కార్యకర్తలను ఆగ్రహంలో ముంచెత్తింది. అమెరికాలో రాజకీయ నాయకులను కలుసుకున్నప్పుడు బాంగ్లాదేశ్‌లో హిందువుల హననం గురించి రాహుల్ గాంధీ చర్చిస్తారా అని ప్రశ్నించే వరకూ ఇంటర్వ్యూ సజావుగానే సాగింది. విలేకరి అడిగిన ప్రశ్నకు పిత్రోడా సమాధానం చెప్పేలోపలే, రాహుల్‌కు సన్నిహితులైన ఇరవై ముప్ఫైమంది కార్యకర్తలు అది వివాదాస్పదమైన ప్రశ్న అంటూ అతడిపై విరుచుకు పడ్డారు. అంతేకాదు, ఆ విలేకరి ఫోన్ లాక్కొని, అతడు చేసిన ఇంటర్వ్యూ వీడియో రికార్డింగ్‌ను తొలగించే ప్రయత్నం చేశారు. ఆ తర్వాత కూడా ఇంటర్వ్యూ కొనసాగకుండా నానా అల్లరీ చేశారు. ఈ ఘటన తననే కాదు శామ్ పిత్రోడాను కూడా నిశ్చేష్టతకు లోను చేసిందంటూ తర్వాత ఆ విలేకరి పేర్కొనడం గమనార్హం. వారిని నిలవరించే యత్నం శామ్ చేసినప్పటికీ, వారు ముందే నిర్ణయించుకున్నట్టుగా తన ఫోన్ లాక్కొని, వీడియోను డిలీట్ చేసే యత్నం చేశారంటూ ఆ విలేకరి చెప్పుకొచ్చాడు. దానితో ఆగకుండా ఆ గదిలోనే ఉన్న పదిహేనుమంది కార్యకర్తలు ఆ వీడియో నుంచి ఆ ప్రశ్నను డిలీట్ చేయాల్సిందే నంటూ వత్తిడి చేశారని అతడు వివరించాడు. బాంగ్లాదేశ్‌లోని హిందువులపై ఇటీవలి కాలంలో జరిగిన దాడులపై రాహుల్ గాంధీ, అతడి పార్టీ మౌనంగా ఉండటంపై విమర్శలు తీవ్రమవుతున్న నేపథ్యంలో విలేకరిపై దాడి జరగడం గమనార్హం. తన అంతర్జాతీయ కార్యక్రమాల సందర్భంగా రాహుల్ ఈ అంశాన్ని, ముఖ్యంగా షేక్ హసీనా ప్రభుత్వం కూలిన అనంతరం జరిగిన భారీ హింస గురించి ప్రస్తావించకపోవడాన్ని అనేకమంది ఎత్తి చూపారు. ఏమైనా, అది కాంగ్రెస్ పార్టీ... హిందువుల బాధలు దానికి ఏనాడు పట్టాయి? ★





భారత హాకీ కెప్టెన్ హర్మన్ ప్రీత్ సింగ్ ఓ అసాధారణ రికార్డు నెలకొల్పాడు. 2024-ఆసియా చాంపియన్స్ ట్రోఫీ లీగ్ మ్యాచ్‌లో తన ద్విశతక గోలు సాధించడం ద్వారా చరిత్ర సృష్టించాడు. పెనాల్టీ కార్నర్లను గోల్సుగా మలచడంలో భారత బాహుబలిగా నిలిచాడు.

# భారత హాకీ 'బాహుబలి'!

ఒలింపిక్స్ హాకీ అనగానే భారత్ పేరే ముందుగా గుర్తుకు వస్తుంది. 12 దశాబ్దాల ఆధునిక ఒలింపిక్స్ చరిత్రలో అత్యధికంగా ఎనిమిది బంగారు పతకాలు సాధించిన ఏకైకజట్టు భారత్ మాత్రమే.

1928 ఆమ్‌స్టర్‌డామ్ ఒలింపిక్స్ నుంచి 2024 పారిస్ ఒలింపిక్స్ వరకూ మేజర్ ధ్యాన్‌చంద్, సుర్జిత్ సింగ్, పర్గత్ సింగ్, ఎమ్ పి గణేశ్, అశోక్ కుమార్, మెర్విన్ ఫెర్నాండేజ్, తోయిబా సింగ్, ధన్ రాజ్ పిళ్లై, ముకేశ్ కుమార్, భరత్ చెత్రీ, శ్రీజేశ్ , మన్ దీప్ సింగ్ లాంటి ఎందరో గొప్పగొప్ప ఆటగాళ్లను అందించిన ఘనత భారత్‌కు ఉంది. అయితే పెనాల్టీ కార్నర్లను గోల్స్‌గా మలచడంలో రికార్డుల మోత మోగిస్తున్న మొనగాడు హర్మన్ ప్రీత్ సింగ్.

**పంజాబ్ డైనమైట్....**

కళాత్మక క్రీడగా పేరు పొందిన హాకీలో సాంకేతికత అనూహ్యంగా పెరిగి పోవడంతో సంప్రదాయ ఫీల్డ్ గోల్స్ సాధించడం కనా కష్టమై పోతోంది. ప్రస్తుత ఆధునిక హాకీ దూకుడుగా కాకుండా ఆత్మరక్షణ వ్యూహాలతో సాగి పోతోంది. ఫీల్డ్ గోల్స్ స్థానంలో పెనాల్టీ కార్నర్ గోల్స్ కీలకంగా మారాయి.

ప్రత్యర్థి రక్షణ వలయంలోకి చొచ్చుకు పోవడం, ప్రత్యర్థి డిఫెండర్లు చేసిన తప్పిదాల ద్వారా పెనాల్టీ కార్నర్లు లేదా పెనాల్టీ స్ట్రోక్‌లు సాధించడం ఇప్పుడు సాధారణ విషయంగా మారిపోయింది. లభించిన పెనాల్టీ కార్నర్లను గోల్సుగా మలచడానికి పెనాల్టీ కార్నర్ స్పెషలిస్టులు, డ్రాగ్ ఫ్లిక్కర్లు అవసరమయ్యారు. ప్రతిజట్టులోనూ ఇప్పుడు ఒకరు లేదా ఇద్దరు పెనాల్టీ కార్నర్ మొనగాళ్లు ఉండటం తప్పనిసరయ్యింది.

పెనాల్టీ కార్నర్లను గోల్సుగా మలచగలిగే నైపుణ్యం, సామర్థ్యం కలిగిన ఆటగాడు ఒక్కడున్నా ఆ జట్టు అత్యంత విజయవంతమైన జట్టుగా నిలువ గలుగుతుంది. ప్రస్తుత భారత కెప్టెన్ హర్మన్ ప్రీత్ సింగ్ ప్రతిభ కారణంగానే ప్రపంచ మేటిజట్లలో ఒకటిగా భారత్ నిలుస్తూ రాగలుగుతోంది.

**ఒలింపిక్స్ లో వరుసగా రెండు కాంస్యాలు....**

గత ఐదేళ్ల కాలంలో భారత్ 2020, 2024 ఒలింపిక్స్ లో కాంస్య పతకాలు సాధించడం వెనుక గోల్ కీపర్ శ్రీజేశ్‌తో పాటు పంజాబీ డైనమైట్, పెనాల్టీ కార్నర్ స్పెషలిస్ట్ హర్మన్ ప్రీత్ సింగ్ ప్రతిభ సైతం దాగిఉన్నాయి.

గత ఆరేళ్ల కాలంలో భారత్ సాధించిన మొత్తం గోల్సులో సింహభాగం హర్మన్ ప్రీత్ సింగ్ పెనాల్టీ కార్నర్‌ల ద్వారా సాధించినవే అంటే అతిశయోక్తి కాదు. పెనాల్టీ కార్నర్లను మెరుపు వేగంతో గోల్సుగా మలచడంలో హర్మన్ ప్రీత్‌కు హర్మన్ ప్రీత్ మాత్రమే సాటి. శక్తిమంతమైన షాట్లతో పాటు డ్రాగ్ ఫ్లిక్ టెక్నిక్ తో గోల్సు సాధించడం హర్మన్ ప్రీత్ కు మంచినీళ్ల ప్రాయంగా మారింది.

ఇటీవలే ముగిసిన పారిస్ ఒలింపిక్స్ లో భారత్ ఆడిన ప్రతి మ్యాచ్‌లోనూ సగటున ఓ గోలు చొప్పున సాధించడం ద్వారా హర్మన్ అత్యధిక గోల్స్ సాధించిన మొనగాడుగా నిలిచాడు.

ప్రపంచ హాకీ దిగ్గజ జట్టు ఆస్ట్రేలియాపై గత నాలుగు దశాబ్దాల కాలంలో భారత్ తొలివిజయం సాధించడంలోను, కాంస్య పతకం పోరులో స్పెయిన్‌ను 2-1గోల్స్‌తో అధిగమించడంలోనూ హర్మన్ ప్రధానపాత్ర పోషించాడు. 2024 ఒలింపిక్స్ లోనే అత్యధికంగా 10 గోల్స్ సాధించడం ద్వారా టాప్ స్కోరర్ రికార్డు నెలకొల్పాడు.

**2024-ఆసియా చాంపియన్స్ ట్రోఫీలో...**

చైనా వేదికగా జరుగుతున్న 2024 ఆసియా చాంపియన్స్ ట్రోఫీ టోర్నీ లీగ్ లో భాగంగా దక్షిణ కొరియాతో జరిగిన పోరులో రెండు గోల్సు సాధించడం ద్వారా హర్మన్ ప్రీత్ సింగ్ 200 గోల్స్ అరుదైన రికార్డును సాధించగలిగాడు.

భారత హాకీ చరిత్రలో అత్యంత విజయ వంతమైన పెనాల్టీకార్నర్ స్పెషలిస్ట్ గా, 200 గోల్స్ సాధించిన ఒకే ఒక్కడుగా హర్మన్ ప్రీత్ చరిత్ర సృష్టించాడు. ఇప్పటికే భారత్‌కు ఆసియాక్రీడల బంగారు పతకం, ఆసియా చాంపియన్స్ ట్రోఫీ, 2020 టోక్యో ఒలింపిక్స్ , 2024 పారిస్ ఒలింపిక్స్ కాంస్య పతకాలు అందించిన హర్మన్ వచ్చే ఆసియా క్రీడలు, కామన్వెల్త్ గేమ్స్, 2028 ఒలింపిక్స్‌లో బంగారు పతకాలు అందించాలని కోరుకొందాం. హర్మన్ ప్రీత్ సింగ్ లేని భారత హాకీని ప్రస్తుతం ఊహించడం అసాధ్యం.

ప్రపంచ అత్యుత్తమ పెనాల్టీకార్నర్ స్పెషలిస్ట్ ఆటగాళ్లకే తలమానికంగా నిలిచే హర్మన్ ప్రీత్ సింగ్ ను భారత హాకీకి దేవుడిచ్చిన వరం అనడం ఏమాత్రం అతిశయోక్తి కాదు. ★



**కృష్ణారావు చొప్పరపు**
సీనియర్ జర్నలిస్ట్, 84668 64969

# నెల్లూరులో పోస్ట్‌మన్‌లకు సన్మానం



**నెల్లూరు :** నెల్లూరులోని చిన్న బజార్ రాణాప్రతాప్ సెంటర్‌లో సెప్టెంబర్ 10న ఆర్.ఎస్.ఎస్. ప్రచార విభాగం ఆధ్వర్యంలో పోస్ట్‌మెన్‌లకు సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యవక్తగా పాల్గొన్న జయభారత్ హాస్పిటల్ జనరల్ మేనేజర్ గురుప్రసాద్ ప్రసంగిస్తూ వినాయక చవితిని పురస్కరించుకొని పోస్ట్‌మ్యాన్ సేవలను గుర్తించి వారికి సన్మానంచేయడం అభినందనీయమన్నారు. ప్రాంత ప్రచారప్రముఖ్ బయ్యా వాసు మాట్లాడుతూ వినాయక నవరాత్రోత్సవాల సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం శుభ పరిణామం అన్నారు. పోస్టల్ డిపార్ట్‌మెంట్ జిల్లా సూపరింటెండెంట్ కాకర్ల శ్రీనివాస్, అసిస్టెంట్ సూపరింటెండెంట్ శనగవరపు ప్రసాద్, పోస్ట్‌మాస్టర్ అనిల్‌బాబు, అసిస్టెంట్ పోస్ట్‌మాస్టర్ నావులూరి నాగేశ్వరరావు, జిల్లా ప్రచారప్రముఖ్ సురేష్, నగర ప్రచారప్రముఖ్ ఉదయ్, సేవాప్రముఖ్ చింతల మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# తిమ్మాపూర్‌లో జాగృతి పాఠకుల సమావేశం



**కరినగర్ :** సెప్టెంబర్ 10న కరినగర్ జిల్లా కొత్తపల్లి గ్రామం సాయిరాం గార్డెన్‌లో జరిగిన జాగృతి పాఠకుల సమావేశంలో ముఖ్యవక్తగా పాల్గొన్న ఆర్.ఎస్.ఎస్. తెలంగాణ రాష్ట్ర ప్రచారప్రముఖ్ రాజగోపాల్ ప్రసంగిస్తూ ప్రతి గ్రామానికి జాగృతి వారపత్రిక తప్పకుండా వెళ్లాలని, అలాగే ప్రతి ఒక్కరు తప్పకుండా చదవాలని తెలంగాణ రాజగోపాల్ కోరారు. జాగృతిలో ఇంటిల్లిపాదీ చదివే విధంగా వార్తా కథనాలు వస్తున్నాయని, ముఖ్యంగా జాతీయ, అంతర్జాతీయ పరిణామాలకు సంబంధించిన వాస్తవాలు, వ్యాఖ్యలు జాగృతి వారపత్రికలో క్రమం తప్పకుండా వెలువడతాయి కాబట్టి ప్రతి ఒక్కరు తప్పకుండా చదవాలని రాజగోపాల్ సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార ప్రముఖ్ గీకురు శ్రీనివాస్, సేవా ప్రముఖ్ తదితరులు పాల్గొన్నారు. 16 గ్రామాల నుండి 25 మంది జాగృతి పాఠకులు హాజరయ్యారు.




**హనుమకొండ:** సెప్టెంబర్ 11న వడ్డేపల్లి జిఎం ఆర్ బృందావన్ అపార్ట్మెంట్‌లో ఇతిహాససంకలనసమితి ఆధ్వర్యంలో పౌరాణిక, చారిత్రక మహిళ, పురుష సంచలన్ కార్యక్రమం జరిగింది. 17 మంది అపార్ట్‌మెంట్ వాసులు పౌరాణిక, చారిత్రక పాత్రల వేషధారణలతో పాల్గొని ప్రజలలో స్ఫూర్తిని నింపారు.



**భాగ్యనగర్ :** సెప్టెంబర్ 11న భాగ్యనగర్ మంగళ్‌హాట్, గుఫానగర్‌లో సేవాభారతి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. వంద మంది పాల్గొన్న ఈ శిబిరంలో 34మంది రక్తదానం చేశారు.

**ఒక్క వినాయక చవితి మాత్రమే కాదు, అసలు హిందువుల పండుగలు వేటిని కూడా కర్ణాటక ప్రభుత్వం సహించలేకపోతున్నది. దక్షిణ కన్నడ మంగళూరు ప్రాంతంలోని మాండ్యాలో గణపతి నిమజ్జనం సందర్భంగా ప్రారంభమైన మత ఉద్రిక్తతలు ఇప్పుడు తీవ్రమవుతున్నాయి. ఈ నేపథ్యంలో మాండ్యా జిల్లా పోలీసులు ఆర్ఎస్ఎస్ కార్యాలయాలపై దాడి చేయడంతో బీజేపీ నాయకులు తీవ్రంగా ఖండించడమే కాక, ఈ ఘటనలపై ఎన్ఐఎ చేత దర్యాప్తు చేయించాలని డిమాండ్ చేస్తున్నారు.**

# ‘కర్ణాటక ప్రభుత్వానివి హిట్లర్ రాజకీయాలు’



కర్ణాటక ప్రభుత్వం పోలీసుల సాయంతో ప్రత్యర్థులను లక్ష్యంగా చేసుకుని, అస్థిరతను సృష్టించే ప్రయత్నం చేస్తోందని ఆరోపిస్తున్నారు. కాంగ్రెస్ రాజకీయాలను ‘హిట్లర్ రాజకీయాల’తో పోలుస్తూ, అసలు అల్లరి చేస్తున్న వర్గాన్ని వదిలి హిందువులపై పడుతున్నా రంటూ విమర్శించారు.

**ఆర్ఎస్ఎస్ కార్యాలయంపై దాడి**

ఒక వర్గాన్ని బుజ్జగించేందుకు హిందువులనైనా, వారి దేవుళ్లనైనా గడ్డిపోచలా తీసేస్తున్న ప్రభుత్వ తీరుతో కర్ణాటకలోని బీజేపీ నాయకులు మాత్రమే కాదు, సాధారణ హిందువులు కూడా మండిపడు తున్నారు. సంఘ కార్యాలయంపై సెప్టెంబర్ 15వ తేదీన జరిగిన దాడి బీజేపీ సభ్యులను తీవ్ర ఆగ్రహానికి గురిచేసింది. పోలీసులు ఆర్ఎస్ఎస్ కార్యాలయం లోకి ప్రవేశించడమే కాక వీహెచ్‌పీ, బజరంగ్ దళ్ నాయకులను అరెస్టు చేయడాన్ని బీజేపీ నాయకులు ఖండిస్తున్నారు.

గణపతి నిమజ్జనం సమయంలో జరిగిన హింసాత్మక దాడులను నిరసిస్తూ వీహెచ్‌పీ, బజరంగ్ దళ్ కార్యకర్తలు ప్రదర్శన నిర్వహించడమే వారు చేసిన ఏకైక నేరంలా కనిపిస్తోంది. బూట్లు కూడా విప్పకుండా పోలీసులు కార్యాలయంలోకి ప్రవేశించడం పట్ల కార్యకర్తలకు ఆగ్రహాన్ని తెప్పించింది. ఈ ఘటన అనంతరం బీజేపీ కార్యకర్తలు పాండవపురా పోలీసు స్టేషన్ బయట ధర్నా జరిపి, సంఘ కార్యాలయంపై దాడిలో జోక్యం ఉన్న ఆ ప్రాంత డీఎస్పీని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

**వీహెచ్‌పీ హెచ్చరిక**

హిందూ పండుగలపై ఇస్లామిస్టులు పదే పదే చేస్తున్న దాడులకు విసిగిపోయిన విశ్వహిందూ పరిషత్ ఈసారి హిందూ ఊరేగింపులపై దాడులు చేస్తే సహించేది లేదని హెచ్చరించింది. ఒకవేళ హిందూ ఉత్సవాలు, ఊరేగింపులపై దాడులు కొనసాగితే, తాము ముస్లిం ఊరేగింపుల సమయంలో ధర్నా చేస్తామంటూ వీహెచ్‌పీ నాయకుడు ఒకరు స్పష్టం చేశారు. కాగా, ఇస్లామిస్టులకు వ్యతిరేకంగా హిందూ సంస్థల కార్యకర్తలు ప్రదర్శన చేయవద్దని హెచ్చరిస్తూ ఒక రెచ్చగొట్టే మీడియా పోస్టు వైరల్ కావడంతో మళ్లీ ఉద్రిక్తతలు ప్రారంభమయ్యాయి. అంతేకాదు, ఈ పోస్టు నగరంలోని బీసీ రోడ్డు ప్రాంతంలోకి దమ్ముంటే హిందూ సంస్థలను ప్రవేశించి చూడమంటూ సవాలు విసిరింది.

వివాదాస్పద పోస్టుకు వ్యతిరేకంగా సెప్టెంబర్ 16న దక్షిణ కర్ణాటకలోని బీసీ రోడ్డులో పెద్ద సంఖ్యలో వీహెచ్‌పీ బజ్రంగ్ దళ్‌కు చెందిన హిందూ కార్యకర్తలు ప్రదర్శన నిర్వహించేందుకు గుమిగూడ డంతో ఉద్రిక్తతలు పెరిగాయి. ముఖ్యంగా, బంత్వాల్ అనే ప్రాంత మున్సిల్ కౌన్సిల్ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ షరీఫ్ అనే వ్యక్తి వీహెచ్‌పీ నాయకులను సవాలు చేస్తూ మాట్లాడిన ఒక వాయిస్ మెసేజ్ కూడా వైరల్ కావడంతో మరింత వేడి రాజుకుంది.

ఈ వివాదం అంతా కూడా నిరసన ప్రదర్శన చేస్తున్న హిందూ సంస్థల నాయకులకు వ్యతిరేకంగా, హిందూ పండుగలకు వ్యతిరేకంగా షరీఫ్ చేసిన రెచ్చగొట్టే వ్యాఖ్యల వల్ల తిరిగి ఉద్రిక్తతలు చెలరేగాయి. మీడియా మాత్రం ఈ ఉద్రిక్తతలకు కారణాన్ని వీహెచ్‌పీ నాయకుడు శరణ్‌కు ఆపాదించే ప్రయత్నం చేయడం విచిత్రం. షరీఫ్ చేసిన వ్యాఖ్యలను వదిలిపెట్టి, కేవలం శరణ్ మాటలకు ప్రచారం కల్పించడం అంటే, తప్పు ఎవరిదో కూడా మాధ్యమాలకు అర్థం కాలేదని భావించాలి. కర్ణాటక పోలీసులు కూడా వీహెచ్‌పీ, బజరంగ్ దళ్ నాయకులపైనే ఎఫ్ఐఆర్‌ను నమోదు చేశారు.

**రాపిడ్ యాక్షన్ ఫోర్స్ (ఆర్ఎఎఫ్) మోహరింపు**

ఉద్రిక్తతల నడుమ దక్షిణ కర్ణాటకలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్‌ను మోహరించారు. బీసీ రోడ్డు మీదకు వస్తే అంతు చూస్తానంటూ షరీఫ్ చేసిన హెచ్చరికలను లెక్క చేయకుండా వీహెచ్‌పీ, బజరంగ్ దళ కార్యకర్తలు ఆ మార్గంలో ఉన్న శ్రీ రక్తేశ్వరి ఆలయం వద్ద గుమిగూడారు. వీరంతా చేసిన జైశ్రీరామ్ నినాదాలు మిన్నుముట్టాయి. కాగా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన షరీఫ్‌ను అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు ★

# బాలజాగృతి

తెలుసుకుందాం

## శ్రీ మహాలక్ష్మీ అమ్మవారి ఆలయం కొల్హాపూర్



భారతదేశంలోని 108 శక్తి పీఠాల్లో ఇదీ ఒకటి. మహారాష్ట్రకు చెందిన కొల్హాపూర్‌లో ఈ ఆలయం కొలువుదీరింది. ఈ అమ్మవారిని అంబాబాయి అని కూడా కొలుస్తారు. 7వ శతాబ్దంలో ఈ దేవాలయాన్ని చాళుక్య వంశ రాజైన కరన్దేవ్ దీని నిర్మాణాన్ని చేపట్టారు. ఆసక్తికర విషయం ఏమిటంటే, సూర్యకిరణాలు ప్రతిరోజూ దేవతా విగ్రహానికి తాకే విధంగా ఈ ఆలయాన్ని నిర్మించారు. రాతి పీఠం మీద నాలుగు చేతులతోనూ, వజ్రాలతో తయారైన కిరీటంతోనూ మహాలక్ష్మీ దేవి కొలువై ఉన్నారు. ప్రతి సంవత్సరం లక్షల మంది భక్తులు ఈ చారిత్రక దేవాలయాన్ని సందర్శించి అమ్మవారి దీవెనలను అందుకుంటారు.

## కథ | పిచ్చుక సలహా.. ఉడుత సాయం



లక్ష్మీపురం అనే ఊరి మధ్యలో ఉన్న మామిడి చెట్టుపై ఒక పిచ్చుక, ఉడుత నివాసం ఉండేవి.

వాటి మధ్య మంచి స్నేహం ఉండేది. ఒకరోజు ఉడుత మామిడి కాయలు తింటూ ఉండగా.. చెట్టు కొమ్మల మధ్య ఉన్న గూడులోంచి పక్షి పిల్లల అరుపులు వినిపించాయి.

వాటి దగ్గరకు వెళ్లి చూడగా వాటి తల్లిలేదు. బహుశా ఆహారం కోసం వెళ్లిన వాటి తల్లి కోసం ఎదురుచూస్తున్నాయి అనుకుంది.

ఎంత సేపటికీ పిల్లల అరుపులు ఆగకపోవడంతో మరోసారి వెళ్లి చూసింది. అయినప్పటికీ తల్లి రాలేదు.

ఈ విషయాన్ని తన స్నేహితుడు అయిన పిచ్చుకకు చెప్పింది. అప్పుడు పిచ్చుక "ఇప్పుడు మనం ఏమి చేయగలం అని ప్రశ్నించింది?"

"వాటి తల్లి ఏదైనా ప్రమాదానికి గురై ఉండవచ్చు, ఒకవేళ సాయంత్రం వరకు రాకపోతే వాటి బాధ్యత నేను తీసుకుంటాను. వాటికి ఆహారం అందించి పెద్దచేస్తాను" అని చెప్పింది ఉడుత.

అప్పుడు పిచ్చుక ఇలా అంది "నీది మంచి

## పద్యము

పసుల వన్నె వేరు పాలెల్ల ఒక్కటి
పుష్పజాతి వేరు పూజ ఒకటి
దర్శనంబులారు దైవంబు ఒక్కటె
విశ్వదాభిరామ! వినుర వేమ!

భావం : మనుష్యులంతా ఒక్కటే. పశువులు వేరువేరు రంగులలో ఉన్నప్పటికీ అవి ఇచ్చే పాలు మాత్రం తెల్లగానే ఉంటాయి. అలాగే మనుషులు వివిధ వర్ణాల వారైనా మనసులు ఒకటిగా మసలుకోవాలంటాడు వేమన. పూవులు వేరువేరు రంగులతో ఉన్నా పూజకు వినియోగపడటంలో అవన్నీ ఒక్కటే గదా! అని అర్థం.

## శ్లోకము

క్రోధో వైవస్వతో రాజా
ఆశా వైతరణీ నదీ
విద్యా కామదుఘా ధేను
స్సంతుష్టో నన్దనం వనమ్

భావం : కోపం యమధర్మరాజు వలె బాధిస్తుంది. ఆశ వైతరణీ నదిలా దాటేందుకు వీలులేనిది. విద్య కామధేనువులా కోరికను ఇస్తుంది. సంతోషం నందనవనంలా ఆహ్లాదం కలిగిస్తుంది.

## జతపరచండి

ఇక్కడున్న పదాలకు పక్కనున్న పదాల్లో ఏవి సరిపోతాయో కనుక్కోండి.

| | |
|---|---|
| విమర్శ | సన్నం |
| శీఘ్రం | ప్రశంస |
| వెలుగు | ఆలస్యం |
| లావు | ద్వేషం |
| ప్రేమ | చీకటి |

సమాధానాలు : విమర్శ–ప్రశంస; శీఘ్రం–ఆలస్యం; వెలుగు–చీకటి; లావు–సన్నం; ప్రేమ–ద్వేషం.

## భారత స్వాతంత్ర్య సమరయోధులు

### సత్యవతి దేవి



సత్యవతి దేవి.. ఢిల్లీకి చెందిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధురాలు. 1905 ఫిబ్రవరి 28న జన్మించారు. 1930 నాటి శాసనోల్లంఘన ఉద్యమంలో చురుకుగా పాల్గొనడంతో పాటు ఆ ఉద్యమ సమయంలో ఢిల్లీలో కాంగ్రెస్ మహిళా విభాగానికి నాయకత్వం వహించారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో భాగంగా ఢిల్లీలో ఉప్పు చట్టాన్ని ఉల్లంఘించి ప్రజలకు ఉప్పు ప్యాకెట్లను తయారుచేసి పంపిణీ చేశారు. దాంతో సత్యవతిని పోలీసులు అరెస్టు చేసి, 1932లో రెండేళ్ల జైలు శిక్ష విధించారు. 2010 అక్టోబరు 26న మరణించారు.



ఆలోచనే కానీ.. ఆ పక్షిపిల్లలకు ఆహారం సేకరించుకోవడం, ఎగరడం అన్నీ వాటి తల్లి నుంచే నేర్చుకోవాలి. అది నీవు చేయలేవు. అందువల్ల వాటి తల్లి ఏదైనా ప్రమాదంలో ఉందేమో వెళ్లి చూడు" అని సలహా ఇచ్చింది.

ఉడుత వెతుకుతూ ఉండగా ఒక చెట్టుకింద పడిపోయి ఉన్న తల్లి పక్షిని గమనించింది.

ఏమైందని ప్రశ్నించగా ఒక వేటగాడి బాణం గురితప్పి తగలడం వల్ల తాను పడిపోయానని తల్లి పక్షి చెప్పింది.

వెంటనే ఆ తల్లి పక్షికి సపర్యలు చేసి.. పిల్లల వద్దకు చేర్చింది.

తనను బ్రతికించి పిల్లల వద్దకు చేర్చిన ఉడుతకు తల్లిపక్షి కృతజ్ఞతలు చెప్పుకుంది. ★

## జనరల్ నాలెడ్జ్

1. ప్రపంచ జనాభా దినోత్సవాన్ని ఎప్పుడు జరుపుకుంటారు?
2. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రస్తుత వైద్యశాఖ మంత్రి ఎవరు?
3. లిక్కర్ పాలసీ కేసులో ఇటీవల జైలు నుంచి విడుదలైన సీఎం ఎవరు?

సమాధానాలు :1. జూలై 11; 2. సత్యకుమార్ యాదవ్; 3. ఢిల్లీ సీఎం కేజ్రీవాల్.

## మెదడుకు మేత

ఈకలు లేని కోడి ఇల్లెక్కింది.. ఏమిటది?

జవాబు : సొరకాయ

## మంచిమాట

కింద పడ్డానని ఆగిపోకు.. తిరిగి ప్రయత్నం చేస్తే విజయం నీదే!

– అబ్దుల్ కలాం



# వారఫలాలు

23-29 సెప్టెంబర్ 2024




సింహంభట్ల సుబ్బారావు

6300674054


**మేషం : అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం**

కొన్ని వ్యవహారాలలో పొరపాట్లు దొర్లి నిరాశకు లోనవుతారు. ఆరోగ్యంపై శ్రద్ధ చూపండి. రాబడి విషయంలో కొంత ఇబ్బంది ఎదురవుతుంది. రుణదాతలు ఒత్తిడులు పెంచుతారు. దేవాలయాలు సందర్శిస్తారు. వ్యాపారాలు కొంత గందరగోళంగా మారవచ్చు. ఉద్యోగస్తులకు శ్రమ తప్ప ఫలితం ఉండదు. రాజకీయవేత్తలు, కళాకారులు, పరిశోధకులకు కృషి ఫలించదు. 25,26తేదీల్లో శుభవార్తలు. ఆకస్మిక ధనప్రాప్తి. కుజగ్రహ స్తోత్రాలు పఠించండి.

**వృషభం : కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు**

కొన్ని ఆస్తి వివాదాలు పరిష్కారమై కొంత లబ్ది చేకూరుతుంది. ఆత్మీయులనుంచి ఆహ్వానాలు అందుతాయి. నిరుద్యోగులు ఒక ప్రకటనతో ఊరట చెందుతారు. వ్యాపారస్తులకు పెట్టుబడులు మరింత అందుతాయి. ఉద్యోగులకు ఆశాజనకంగా ఉంటుంది. పారిశ్రామిక, కళాకారులు, పరిశోధకులకు ఒక ఆహ్వానం సంతోషంకలిగిస్తుంది. 28,29 తేదీల్లో శారీరక రుగ్మతలు. అనుకోని ప్రయాణాలు. ఆంజనేయ దండకం పఠించండి.

**మిథునం : మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు**

దీర్ఘకాలిక సమస్యలు కొన్ని పరిష్కరించుకుంటారు. ఆప్తుల నుంచి వచ్చిన సందేశం ఉత్సాహాన్నిస్తుంది. వాహనసౌఖ్యం. నిరుద్యోగులకు ఊహించని ఉద్యోగాలు దక్కుతాయి. వ్యాపారస్తులకు పెట్టుబడులు మరింత అంది ఆశ్చర్యపరుస్తాయి. ఉద్యోగులకు కొత్త హోదాలు రావచ్చు. పారిశ్రామికవేత్తలు, కళాకారులు, పరిశోధకులు అనుకున్న విజయాలు సాధిస్తారు. 23,24 తేదీల్లో వృథా ఖర్చులు. శారీరక రుగ్మతలు. గణేశాష్టకం పఠించండి.

**కర్కాటకం: పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష**

కొన్ని వివాదాలు చాకచక్యంగా పరిష్కరించుకుంటారు. వివాహ, ఉద్యోగ ప్రయత్నాలలో కొంత పురోగతి కనిపిస్తుంది. నూతన ఒప్పందాలు చేసుకుంటారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. వ్యాపారస్తుల యత్నాలు సఫలం. లాభాలు అందుతాయి. ఉద్యోగులకు విధుల్లో ప్రతిబంధకాలు తొలగుతాయి. 27,28 తేదీల్లో ప్రయాణాలలో ఆటంకాలు. శారీరక రుగ్మతలు. దక్షిణామూర్తి స్తోత్రాలు పఠించండి.

**సింహం : మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం**

అనుకున్న కార్యక్రమాలు సకాలంలో పూర్తి చేస్తారు. పలుకుబడి కలిగిన వ్యక్తులతో పరిచయాలు. వివాహ యత్నాలు సానుకూలం. వ్యాపారస్తులకు తగినంతగా లాభాలు. ఉద్యోగులు కొన్ని బాధ్యతల నుంచి విముక్తి. పారిశ్రామిక, రాజకీయవేత్తలు, కళాకారులకు కాస్త ఊరట లభిస్తుంది. క్రీడాకారులకు అవకాశాలు దక్కవచ్చు. 26,27 తేదీల్లో దుబారా వ్యయం. అనారోగ్యం. ఆదిత్య హృదయం పఠించండి.

**కన్య : ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు**

కొత్త వ్యక్తులు పరిచయమై మీకు ఇతోధికంగా సహకరిస్తారు. అనుకున్న రాబడి దక్కి ఉత్సాహంతో ముందడుగు. వాహనాలు, స్థలాలు కొనుగోలు. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. వ్యాపారస్తులకు లాభాలు గతం కంటే మెరుగు పడతాయి. పారిశ్రామికవేత్తలు, కళాకారులు, రచయితలకు ఈతిబాధలు తొలగుతాయి. 23,24 తేదీల్లో వృథా ఖర్చులు. అనారోగ్యం. కుటుంబంలో ఒత్తిడులు. దుర్గాస్తుతి మంచిది.

**తుల : చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు**

చెప్పుకోతగ్గ రీతిలో డబ్బు అందుతుంది. కొన్ని సమస్యలు తీరే సమయం. ధార్మిక కార్యక్రమాలను నిర్వహిస్తారు. ఇంటి నిర్మాణాల్లో ప్రతిబంధకాలు తొలగుతాయి. వ్యాపారాలు నిర్వహించే వారికి మంచి అవకాశాలు, లాభాలు మరింత. ఉద్యోగస్తులకు ఒడిదుడుకుల నుంచి విముక్తి. 24,25 తేదీల్లో శారీరక రుగ్మతలు, మానసిక అశాంతి. శివాలయ దర్శనం చేయండి.

**వృశ్చికం : విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ**

గతానుభవాలను గుర్తుకు తెచ్చుకుని నిర్ణయాలలో ఆత్మ పరిశీలన చేసుకుంటారు. చిరకాల ప్రత్యర్థులు వ్యాపారాలలో ప్రగతి కనిపిస్తుంది. ఉద్యోగస్తుల కృషి ఫలిస్తుంది. కళాకారులకు ఈవారం కొంత అనుకూలత ఉంటుంది. క్రీడాకారులు, చిత్రకారులకు సంతోషకర సమాచారం అందుతుంది. 25,26 తేదీల్లో ఖర్చులు పెరుగుతాయి. ఆకస్మిక ప్రయాణాలు. విష్ణుసహస్రనామ పారాయణ చేయండి

**ధనుస్సు : మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం**

అనుకున్న మేరకు డబ్బు అందుతుంది. కొన్ని లక్ష్యాలను సాధించడంలో ముందడుగు వేస్తారు. సమాజ సేవాకార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటారు. ఇంటి నిర్మాణయత్నాలు ముమ్మరం చేస్తారు. రాజకీయవేత్తలు, కళాకారుల ప్రయత్నాలు క్రమేపీ ఫలిస్తాయి. శుభకార్యాల రీత్యా ఖర్చులు రచయితలు, పరిశోధకులకు ఆదరణ పెరుగుతుంది. 28,29 తేదీల్లో శారీరక రుగ్మతలు. శివాష్టకం పఠించండి.

**మకరం : ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు**

దీర్ఘకాలిక సమస్యలు కొన్ని తీరే సమయం. ఆప్తులు, శ్రేయోభిలాషుల సలహాల మేరకు నిర్ణయాలు తీసుకుంటారు. ఇంటి నిర్మాణాలు ముమ్మరం. సమాజంలో గౌరవమర్యాదలు. వస్తులాభాలు. ఉద్యోగస్తులకు విధుల్లో మరింత ప్రోత్సాహ కరం. కళాకారులు, రచయితలు, క్రీడాకారులకు సంతోషకరంగా గడుస్తుంది. 23,24 తేదీల్లో దూర ప్రయాణాలు. అనారోగ్యం. ధనవ్యయం. దేవీస్తుతి మంచిది.

**కుంభం : ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు**

ఆత్మవిశ్వాసం, పట్టుదలతో కొన్ని కార్యక్రమాలు పూర్తి. ఇంటి నిర్మాణయత్నాలు కాస్త వేగవంతం. ఆరోగ్యపరంగా స్వల్ప చికాకులు ఎదురవుతాయి. భూములు, వాహనాలు కొనుగోలులో ఆటంకాలు తొలగుతాయి. ఉద్యోగస్తులకు విధుల్లో మార్పులు. క్రీడాకారులు, రచయితలకు ప్రోత్సాహకరంగా ఉంటుంది. 25,26 తేదీల్లో ధననష్టం. కుటుంబంలో చికాకులు. దుర్గామాతకు కుంకుమార్చన చేయండి.

**మీనం : పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి**

ఎంతటి సమస్య ఎదురైనా అధిగమిస్తారు. ప్రఖ్యాతిగాంచిన వ్యక్తులతో పరిచయాలు. అనుకున్న ఆదాయం సమకూరుతుంది. ఆరోగ్యం గతం కంటే మెరుగుపడుతుంది. వ్యాపారస్తులకు కొత్త ఆశలు. ఉద్యోగులకు ఉన్నత పోస్టులు దక్కవచ్చు. కళాకారులు, వైద్యులకు మరింతగా కలిసివచ్చే కాలం. రచయితలకు మంచి గుర్తింపు లభిస్తుంది. 27,28 తేదీల్లో ధనవ్యయం. కుటుంబంలో చికాకులు. శివస్తోత్రాలు పఠించండి.

# పదరసం-482

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | | 2 | | 3 | ■ | 4 | | | 5 |
| | ■ | | ■ | 6 | | | ■ | ■ | |
| 7 | 8 | | ■ | | ■ | | ■ | 9 | |
| ■ | | ■ | 10 | | | | | ■ | |
| 11 | | 12 | ■ | | ■ | | ■ | ■ | |
| | ■ | 13 | 14 | ■ | 15 | ■ | 16 | | |
| 17 | | ■ | | ■ | 18 | | | ■ | ■ |
| | ■ | ■ | 19 | 20 | | ■ | 21 | | 22 |
| 23 | 24 | | ■ | | ■ | 25 | | ■ | |
| ■ | | ■ | 26 | | | ■ | 27 | | |

## ఆధారాలు

**అడ్డం**

1) నిద్రలేపడం, జ్ఞానప్రబోధం (5)
4) విషయాన్ని పూర్తిగా తెలుసుకోవడం (4)
6) నటించడం సరిగాలేదు (3)
7) చాలా ఎక్కువ (3)
9) బీటలువారిన (2)
10) ఖాళీ కడుపు (5)
11) పూజలో ఉంచి అలంకరించే చెంబులాంటి పాత్ర (3)
13) ఈ యుగం (2)
16) గ్రామాలలో లెక్క రాసేవాడు (3)
17) బ్రహ్మ, చేయవలసినపని (2)
18) మహాకవి పోతన ఇంటిపేరు (3)
19) ఏమీలేనివాడు, వ్యాపారంలో పూర్తిగా ఆరిపోయినవాడు (3)
21) వసారా (3)
23) అటునుంచి ప్రారంభం (3)
25) దురద (2)
26) ఆకు, పూవు, కాయలకుండే కాడ (3)
27) మంత్రగాళ్లువాడే కాటుక తిరగబడింది (3)

**నిలువు**

1) గొప్ప తెలివిగలవాడు (3)
2) మండే కట్టె (3)
3) మళ్లీ మళ్లీ పఠించడం (5)
4) పని/చదువు మధ్యలో ఇచ్చే విరామం (5)
5) నిరాధారమైన వ్యర్థపు విషయాన్ని ఇలా అంటారు (6)
8) పైకొచ్చిన పెద్ద అల (3)
11) చెల్లాచెదురు, పటాపంచలు (5)
12) సందేహం (2)
14) చెవిలోని మురికి చెదరింది (3)
15) వృద్ధురాలైన రామభక్తురాలు (3)
16) చేతులు కలపడం (5)
20) ఆదిశంకరుల జన్మస్థలం (3)
22) తలక్రిందులైన కొట్టు (3)
24) బాగాఎక్కువ సాంద్రత (2)

## పదరసం - 481 సమాధానాలు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| ప్ర[1] | తీ[2] | కా | రం[3] | ■ | పా[4] | రి | జా[5] | తం | ■ |
| ■ | రి | ■ | హ[6] | మీ | ■ | ■ | న | ■ | చె[7] |
| అ[8] | క | మ | రి | ■ | వ[9] | ■ | ప[10] | రా | కు |
| బ్బు | ■ | ■ | ప[11] | ర్యా | య | ప | దం | ■ | ము |
| రం[12] | జ | కం[13] | ■ | ■ | నా | ■ | ■ | లో[14] | కి |
| ■ | ■ | కు[15] | లా | లు[16] | డు | ■ | కా[17] | ■ | రా |
| ట్టు[18] | ■ | భ | ■ | బే | ■ | ఆ[19] | క | తా | యి |
| బొ[20] | బ్బ | ట్టు | ■ | తా[21] | పం[22] | ■ | తా | ■ | ■ |
| ళి | ■ | ■ | తూ[23] | ■ | జా[24] | వ | ళీ | ■ | ట్టి[25] |
| తా[26] | త్కా | లి | కం | ■ | బు | ■ | యం[27] | పా | ఉ |

# నాన్ స్టాప్ ఫన్ రైడ్




**ప్రముఖ సంగీత దర్శకుడు కీరవాణి తనయుడు శ్రీసింహా కోడూరి హీరోగా పరిచయం అయిన సినిమా 'మత్తు వదలరా' 2019 డిసెంబర్ 25న విడుదలైంది. సత్య, నరేశ్ అగస్త్య, వెన్నెల కిశోర్ కీలక పాత్రలు పోషించిన ఆ మూవీతోనే రితేష్ రాణా దర్శకుడిగా పరిచయం అయ్యాడు. మళ్లీ ఇప్పుడు దానికి సీక్వెల్‌గా రూపుదిద్దుకుంది 'మత్తు వదలరా -2'. ఈ రెండు సినిమాలకు మధ్య శ్రీసింహా నాలుగు చిత్రాలలో నటించినా అవేవి విజయాన్ని సాధించలేదు. ఈ సినిమాతో సక్సెస్‌ను అందుకున్నాడు శ్రీసింహా.**

ఐదేళ్ల క్రితం నాటి 'మత్తు వదలరా' తెలుగు ప్రేక్షకులకు పూర్తి స్థాయిలో సరికొత్త అనుభూతిని కలిగించింది. ఆ రకంగా చూస్తే...ఈ సీక్వెల్‌లో ఊహకందని మలుపులేవీ లేవు. చెప్పుకోదగ్గ కొత్తదనమూ లేదు. కానీ నటీనటుల పెర్ఫార్మెన్స్, కామెడీ టైమింగ్, టేకింగ్ సినిమాను పాస్ చేశాయి. ఈ మధ్య కాలంలో ఈ స్థాయిలో ప్రేక్షకులకు ఎంగేజ్ చేసిన మూవీ మరొకటి లేకపో వడంతో, 'మత్తు వదలరా -2'కు మంచి ఆదరణే లభిస్తోంది.

కథ విషయానికి వస్తే... మొదటి భాగంలో డెలివరీ బాయ్స్‌గా ఉన్న బాబు మోహన్ (శ్రీసింహా), యేసుదాసు (సత్య) ఇప్పుడు కాస్తంత ఎదిగి హీ టీమ్‌లో స్పెషల్ ఏజెంట్స్‌గా వర్క్ చేస్తుంటారు. మహిళల కోసం ఏర్పాటు చేసిన షీ టీమ్ లాంటిది కాదు హీ టీమ్. ఇది హై ఎమర్జెన్సీ టీమ్. పోలీసులు పరిష్కరించలేని పనులను హీ టీమ్ చేపడుతుంది. అందులో కిడ్నాప్ కేసులు ప్రధానంగా ఉంటాయి. అయితే... తమ చేతికి వచ్చిన కిడ్నాప్ కేసుల్ని పరిష్కరిస్తూనే కిడ్నాపర్ డిమాండ్ చేసే డబ్బును రికవరీ చేసే క్రమంలో మధ్యలో తమ అవసరాలకు కొంత నొక్కేస్తుంటారు బాబు, యేసు.

అదే సంస్థలో ఉన్న మైఖేల్ మదన కామరాజు (సునీల్)కు వీళ్ల మీద అనుమానం కలుగుతుంది. కానీ అలాంటిదేమీ లేదని, వాళ్లిద్దరూ మంచి వాళ్లని సన్నిధి (ఫరియా అబ్దుల్లా) వెనకేసుకు వస్తుంటుంది. ఇలా చిల్లర కమీషన్లు కాకుండా భారీ మొత్తాన్ని సొంతం చేసుకోవాలని దామినీ అనే ఆమె కూతురు కిడ్నాప్ కేసును హీ టీమ్ తో సంబంధం లేకుండా తామిద్దరే పరిష్కరించాలని భావిస్తారు. ఆ కిడ్నాప్ కేసును ఛేదించే క్రమంలో సమాజంలో బాగా పలుకుబడి ఉన్న ఆకాశ్ ఉరఫ్ తేజస్వీ తోట (అజయ్) హత్యకు గురవుతాడు. చేయని హత్యకు బాబు, యేసు బాధ్యత వహించాల్సి వస్తుంది. తమని తెలివిగా కొందరు ట్రాప్ చేశారనే విషయం వారికి అర్థమౌ తుంది. ఆకాశ్‌ను హత్య చేసింది ఎవరు? దామిని కూతురు కిడ్నాప్ డ్రామాకు కారణం ఏమిటీ? ఈ మొత్తం వ్యవహారంలో హీ టీమ్ హెడ్ దీప (రోహిణి) పాత్ర ఏమిటి? ఆమెకు సాయం చేసిన సక్సేనా (రాజా చెంబోలు)కు ఏం జరిగింది? అనేదే మిగతా కథ.

మొదటి భాగాన్ని చూడకపోయినా రెండో భాగం అర్థమయ్యేలా దర్శకుడు రితేష్ రాణా ఈ కథను రాసుకున్నాడు. అందులో పాత్రధారులు కొందరిని ఇందులో కొనసాగిస్తూనే, వారి ప్రొఫెషన్స్ మార్చాడు. ఓ కొత్త సినిమా చూస్తున్న అనుభూతి కలిగేలా తెరకెక్కించాడు. మరీ ముఖ్యంగా థియేటర్‌లో కూర్చున్న ఆడియెన్స్‌ను ఎంటర్‌టైన్ చేయడానికి బాగా కష్టపడ్డాడు.

ఆర్టిస్టుల నుండి చక్కని పెర్ఫార్మెన్స్‌ను రాబట్టుకుని, పంచ్ డైలాగ్స్‌తో మూవీ చకచకా సాగిపోయేలా చేశాడు. నిజానికి ఇలాంటి కామెడీ మూవీస్‌లో లాజిక్స్ జోలికి పోకూడదు. ఆ లోతుల్లోకి వెళితే మూవీని ఎంజాయ్ చేయలేం. కమల్ హాసన్ నటించిన చాలా తమిళ చిత్రాలు... సంభాషణలు, సందర్భోచితమైన హాస్య సన్నివేశాలతో విజయాన్ని అందుకుంటూ ఉంటాయి. ఇదీ ఆ కోవకు చెందే సినిమానే. బలమైన కథ లేకపోయినా... ఎంగేజింగ్ మేకింగ్ కారణంగా ఎక్కడ బోర్ కొట్టదు.


నటీనటుల విషయానికి వస్తే అగ్రతాంబూలం సత్యకు ఇవ్వాలి. ఇప్పటికే ఎన్నో సినిమాలతో, వైవిధ్యమైన పాత్రలతో తానేమిటో నిరూపించు కున్నాడు. అంతేకాదు... ఈ మధ్య అగ్రతారలు చిరంజీవి, నాగార్జున నటించిన ప్రచార చిత్రాల్లోనూ సత్య నటించాడు. ఈ సినిమాలో యేసు దాసుగా అద్భుతమైన కామెడీ టైమింగ్, బాడీ లాంగ్వేజ్‌తో అతనే హీరో అనిపించుకున్నాడు. సత్య పక్కన తేలిపోకుండా శ్రీసింహా బాగానే జాగ్రత్త పడ్డాడు. ఫరియా అబ్దుల్లాది హీరోయిన్ పాత్ర అనడానికి లేదు. ఆమె కూడా ఇందులో ఓ కీలక పాత్రధారి అంతే. ఇతర ప్రధాన పాత్రలను రోహిణి, సునీల్, శ్రీనివాసరెడ్డి, వెన్నెల కిశోర్, అజయ్, రాజా చెంబోలు, గుండు సుదర్శన్, జీవన్, ఝాన్సీ తదితరులు పోషించారు.

ఫరియా ఇందులో ఓ పాటను రాసి, పాడి, కొరియోగ్రఫీ చేయడం విశేషం. మొదటి భాగానికి సంగీతాన్ని అందించిన కీరవాణి పెద్ద కుమారుడు కాలభైరవ దీనికీ సంగీతం సమకూర్చాడు. ఆర్.ఆర్. బాగుంది. సురేశ్ సారంగం సినిమాటోగ్రఫీ సీన్ మూడ్‌ను ఎలివేట్ చేసేలా ఉంది. కార్తీక శ్రీనివాస్ ఎడిటింగ్ షార్ప్‌గా ఉండటంతో సినిమా నిడివి కూడా తక్కువే అనిపిస్తుంది. దర్శకుడు రితేష్ రాణా పడిన కష్టం ప్రతి సన్నివేశంలో కనిపిస్తుంది. 'మత్తు వదలరా' తర్వాత అతను డైరెక్ట్ చేసిన 'హ్యాపీ బర్త్ డే' సినిమా దారుణ పరాజయం పొందడంతో ఈ సినిమాకు మరింత శ్రద్ధగా పని చేసినట్టు అర్థమౌతోంది.


డబ్బుల కోసం యువతను డ్రగ్స్‌కు బానిసలుగా చేసి, వారితో ఎలాంటి నీచమైన పనులు చేయిస్తు న్నారు? వాటి పర్యవసానం ఎంత దారుణంగా ఉంటోంది? అనే అంశాలతో ఈ సినిమా రూపుదిద్దు కుంది. కానీ కీలకమైన ఈ పాయింట్‌ను దర్శకుడు రితేష్ రాణా పైపైనే డీల్ చేశారు. కామెడీకి ఇచ్చిన ప్రాధాన్యం, ప్రధానాంశానికి ఇవ్వలేదు. దాంతో ఇదో రొటీన్ ఎంటర్ టైనింగ్ మూవీగా మారిపోయింది. మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో చిరంజీవి (చెర్రీ), హేమలత ఈ సినిమాను నిర్మించారు. భారీ అంచనాలు పెట్టుకోకుండా సరదాగా'మత్తు వదలరా -2' ను చూడొచ్చు.

**అరుణ, సీనియర్ ఫిల్మ్ జర్నలిస్ట్**


# జాతీయ భావాలను మేల్కొల్పే ఉత్తమ సాహిత్యం
# మీరు తప్పక చదివి, పదిమందిచే చదివించదగిన పుస్తకాలు





వెల : ₹.90/-



వెల : ₹.390/-





వెల : ₹.220/-





వెల : ₹.360/-




వెల : ₹.200/-




వెల : ₹.360/-





వెల : ₹.300/-




వెల : ₹.200/-





వెల : ₹.90/-





వెల : ₹.100/-





వెల : ₹.250/-





వెల : ₹.799/-




వెల :₹.495/-




వెల : ₹.549/-




వెల : ₹.399/-

**పై పుస్తకములకు మరియు క్రొత్త, పాత నవయుగ భారతి ప్రచురణలకై సంప్రదించండి**

ఫోన్ ద్వారా మీకు కావలసిన పుస్తకాలు తెలియజేయండి! రిజిష్టరు పోస్టులో అందుకోండి!!

సాహిత్య నికేతన్ : 3-4-852, కేశవనిలయం, బర్కత్‌పురా, హైదరాబాద్ -27.

040-27563236, 9290127329, 8179163138

సాహిత్య నికేతన్ : ఏలూరు రోడ్, గవర్నరు పేట, విజయవాడ - 2, దూరవాణి : 8333812687

From: JAGRITI Telugu Weekly
Jagriti Bhavan, H.No.3-4-228/4/1, Lingampally,
Kachiguda, Hyderabad-500027; email: jagritiweekly@gmail.com

Publishing on Every Thursday; Posting on Every Friday & Saturday
Postal Regn. No. HSE/1052/2024-2026; RNI Regd. No. 3270/57.
Volume : 76 Issue : 46


DSC
DHRUV SCHOOL OF CIVILS

DHRUV SCHOOL OF CIVIL SERVICES STUDIES
A unit of Dhruv Foundation for Education & Research
Affiliated to Central Sanskrit University, New Delhi

B A (Hons.) (Civil Services Studies)

Contains 5 Core Subjects: 1. SANSKRIT 2. HISTORY 3. POLITY 4. ECONOMICS 5. GEOGRAPHY

- 4 Years BA (Hons.) Program
- Student Centric Pedagogy
- Extensive Mock Interviews
- 3000+ hours of Teaching
- Regular Test Series
- Daily Current Affairs
- Detailed Coverage of CSAT
- Fee Waiver and Scholarship
- 100% Smart Class Rooms
- One-on-One Mentorship
- Elaborative Doubt Clearance
- Earning while Learning
- Library with 10,000+ Books
- Focus on Ethics & Values
- Covers Syllabus of UPSC Exam (Prelims, Mains & Interview)
- 600+ hours of Essay Writing Program & Personalised Feedback
- Practice of Previous Years' Questions & Trends Analysis

"Spoorthy" Chatra Shakti Bhawan, Street No. 9
Lane No.1, Tarnaka, Secunderabad - 500 017

9100009767 www.dearedu.org